అష్టావక్ర గీత

భారతీబోధా మందిరం
మంతెనవారిపాలెం, గుంటూరు జిల్లా

అష్టావక్ర గీత, లేక అష్టావక్ర సంహిత.

అష్టావక్ర మహర్షి, జనకుడు — వారి చరిత్ర ఏదైనా, ఇది అత్యంత విలువైన ఆత్మజ్ఞాన-శాస్త్రాలలో ఒకటి. ఇందులో గొప్ప తత్వజ్ఞానము, దాన్ని సాధించే పద్ధతులు, దానివలన పొందవలసిన ప్రయోజనము, ఆ ప్రయోజనాన్ని పొందినవారి స్థితి చెప్పబడ్డాయి. సరళంగా, సూటిగా, ఆచరణకు తగినట్లుగా, హృదయానికి హత్తుకునే లాగా చెప్పబడ్డాయి.

భగవద్గీత అందరికీ తెలిసిన గ్రంథం. దానికి ఎన్ని వ్యాఖ్యానాలు ఉన్నాయో (ఇప్పటికీ కొత్తకొత్తవి వస్తూనేఉన్నాయి) ఎవరూ చెప్పలేరు. ఎందుకంటే, దానికి ఎన్ని రకాలుగానైనా అర్థాలు చెప్పవచ్చు. ఎవరి నమ్మకాలకు, అనుభవాలకు తగినట్లుగా వారు చెప్పారు. ఇక అష్టావక్రగీత విశేషమేమంటే దానికి వ్యాఖ్యానాలు లేకపోవటమే. ఇతర గ్రంథాలు చాలావాటికి ఉన్నట్లు - ప్రాచీనవ్యాఖ్యానం దీనికి ఒక్కటి కూడా లేదు. ఆధునికంగా కొందరు మహాత్ముల పుస్తకాలు దీనిపై వచ్చినప్పటికీ అవన్నీ వివరణలు మాత్రమే. స్వతంత్ర వ్యాఖ్యానాలు అనటానికి వీలు లేదు. కారణమేమంటే, దీన్ని (భగవద్గీత లాగా) రకరకాలుగా వ్యాఖ్యానించటం కుదరదు. చెప్పవలసినదానిని అనుమానాలకు, అపార్థాలకు తావు లేకుండా సూటిగా చెప్పిన గ్రంథం ఇది. ప్రశ్న, చర్చ, ఋజువు, నిరూపణ — వంటివి లేకుండా సూటిగా చెపుతుంది.

శ్రీరామకృష్ణ పరమహంస, రమణమహర్షి వంటి మహాత్ములు దీన్ని గొప్పచేసి ప్రోత్సహించారు. 'అందరూ చదవ రాదు; ఇది సన్యాసులకు మాత్రమే' - అనే పెద్దలు కూడా ఉన్నారు. అది నిజమే. ప్రపంచంపైన బాగా విరక్తి కలిగి *మోక్షాన్ని మాత్రమే* కోరేవారికి — బాహ్యంగా కాకపోయినా, అంతరంగంలో సన్యాసులకు సమమైనవారికి — ఉపయోగించే వెలలేని శాస్త్రం. ***మోక్షాన్ని — మోక్షాన్ని మాత్రమే*** — చెపుతుంది. తగిన అర్హతకలవారికి "ఇప్పుడే మోక్షం" అని చెపుతుంది.

ఆత్మజ్ఞానం కోరేవారు *మొట్టమొదటగా చదవతగిన గ్రంథం కాదు*. ఇతర గ్రంథాలు, గురువులు, పూర్వపక్ష-సిద్ధాంత చర్చలు మొదలైనవాటి ద్వారా "ఇక నాకు ఆత్మజ్ఞానశాస్త్రంలో ఏ సందేహమూ లేదు" — అనే స్థాయికి వచ్చేవరకు నేర్చుకొని, తర్వాత

దీనికి వస్తే మంచి ప్రయోజనం ఉంటుంది. అంటే, శ్రవణం అని చెప్పబడిన సాధన పూర్తి అయిన పిదప 'మననం', 'నిదిధ్యాసన' అనే సాధనలకోసం దీన్ని ఉపయోగించుకోవాలి. ఒక మధుర పదార్థాన్ని ఎలా తయారు చేయాలి – అని తెలిసికొని, తయారు చేసికొని, అప్పుడు నోట్లో వేసికొని చప్పరిస్తూ సుఖించినట్లుగా, జ్ఞానమార్గంలోని సందేహాలన్నీ తీరిన తర్వాత దీన్ని *వింటూ వింటూ, లేదా చదువుతూ చదువుతూ లేదా మనసులో అనుకొంటూ అనుకొంటూ మైమరచి పోవాలి.* ఒకవేళ ఎవరైనా దీన్నే మొదటగా — ఇతర గ్రంథాల శ్రవణం, అధ్యయనం లేకుండా — చదవాలనుకొంటే, సమర్థుడైన గురుసన్నిధిలోనే చేయాలి. లేకపోతే అపార్థం, తద్వారా అనర్థం కలగవచ్చు.

ఈ గ్రంథమంతా ఔపోసన పట్టటం కానీ, పారాయణ చేయటం కానీ అవసరం లేదు, ఇందులోని ఏ ఒక్క శ్లోకమైనా చాలు – ముముక్షువులను తరింపచేయటానికి. తనకు బాగా నచ్చినవి ఓ పదో, పదిఐదో చాలు — పారాయణకు కాదు – మననం, ధ్యానం చేస్తూ లాభం పొందటానికి.

తెలుగులోను, ఇతర భారతీయ భాషలలోనూ, ఆంగ్లంలోను దీనికి అనువాదాలు ఉన్నాయి. తేలికపాటి సంస్కృతంలో ఉన్న ఈ గ్రంథానికి — ఆ భాష రానివారికోసమై తేలికైన తెలుగులోకి తెచ్చిన ప్రయత్నమే ఈ పుస్తకం. పైన చెప్పినట్లు, అష్టావక్రుల బోధయే సరళంగాను, సూటిగాను, ఉంటుంది. కనుక వ్యాఖానము, వివరణల అవసరం ఉండకూడదు. కొంత కష్టం అనిపించిన కొద్ది చోట్ల – బ్రాకెట్లలో కొద్దిపాటి వివరణ ఇవ్వబడింది.

ఇందుకుకాను శ్రీరామకృష్ణ మఠం — పూజ్య నిత్యస్వరూపానంద స్వామి – వారి ఆంగ్ల టీకా, తాత్పర్యాలు ఉన్న గ్రంథం ఉపయోగించింది. వారికి కృతజ్ఞతలు. అయితే, అది తెలుగులో లేకపోవటమే ఈ అనువాద–ప్రచురణకు పురికొల్పింది.

పైన చెప్పినట్లు ఇది అందరికీ కాదు. ఈ మార్గంలో కొద్దో గొప్పో అవగాహన, సాధన ఉన్న ముముక్షుమహాశయులకు సమర్పింపబడుతున్నది.

ఏప్రిల్ 2017

అష్టావక్ర గీత

అధ్యాయము 1

జనక ఉవాచ

1.1 *కథం జ్ఞానమవాప్నోతి కథం ముక్తిర్భవిష్యతి*
వైరాగ్యం చ కథం ప్రాప్తం ఏతద్బ్రూహి మమ ప్రభో

ప్రభో (కశ్చిత్) జ్ఞానం కథం అవాప్నోతి, ముక్తిః కథం భవిష్యతి, వైరాగ్యం చ కథం ప్రాప్తం, ఏతత్ మమ బ్రూహి

హే ప్రభో! జ్ఞానమును ఎట్లు పొందవచ్చును? ముక్తి ఎట్లు కలుగును? వైరాగ్యము ఎట్లు లభించును? ఈ విషయమును నాకు చెప్పుము.

అష్టావక్ర ఉవాచ

1.2 *ముక్తిమిచ్ఛసి చేత్తాత విషయాన్ విషవత్ త్యజ*
క్షమార్జవదయాతోష సత్యం పీయూషవత్ భజ

తాత, ముక్తిం ఇచ్ఛసి చేత్ విషయాన్ విషవత్ త్యజ, క్షమా ఆర్జవ దయా తోష సత్యం పీయూషవత్ భజ

నాయనా! ముక్తిని కోరుదువేని విషయములను – విషమువలె విడనాడుము. ఓర్పు, నిష్కపట ప్రవర్తన, దయ, సంతోషము, సత్యము అనువానిని – అమృతమువలె సేవింపుము.

1.3 *న పృథ్వీ న జలం నాగ్నిః న వాయుర్ద్యౌర్న వా భవాన్*
ఏషాం సాక్షిణమాత్మానం చిద్రూపం విద్ధి ముక్తయే

భవాన్ పృథ్వీ న, జలం న, అగ్నిః న, వాయుః న, వా ద్యౌః న, ఏషాం సాక్షిణం చిద్రూపం ఆత్మానం ముక్తయే విద్ధి

నీవు భూమివి కావు, జలము కావు, అగ్నివి కావు, వాయువు కావు, ఆకాశము కావు. (పంచభూతములతో తయారయిన దేహ–మనసులు కావు). వీనికి సాక్షి అయిన చిత్–రూపమైన (తెలివియైన) ఆత్మను — ముక్తికొరకు తెలిసికొనుము.

1.4 *యది దేహం పృథక్–కృత్య చితి విశ్రామ్య తిష్ఠసి*
అధునైవ సుఖీ శాన్తో బంధముక్తో భవిష్యసి

దేహం పృథక్–కృత్య చితి విశ్రామ్య తిష్ఠసి యది అధునా ఏవ సుఖీ శాంతః బంధముక్తః భవిష్యసి

దేహమును వేరుచేసికొని చైతన్యమునందు విశ్రమించి–ఉందువేని – ఇప్పుడే సుఖివి, శాంతుడవు, బంధములు పోయినవాడవు కాగలవు.

1.5 *న త్వం విప్రాదికో వర్ణో నాశ్రమీ నాక్షగోచరః*
అసంగోఽసి నిరాకారో విశ్వసాక్షీ సుఖీ భవ

త్వం విప్రాదికః వర్ణః న, ఆశ్రమీ న, అక్షగోచరః న, అసంగః నిరాకారః విశ్వ–సాక్షీ అసి, సుఖీ భవ

నీవు బ్రాహ్మణ మొదలైన కులములు, ఆశ్రమములు కలవాడవు కావు. ఇంద్రియములకు తెలియబడువాడవు కావు. సంగము (ఇతర పదార్థములతో కలయిక) లేనివాడవు. ఆకారము లేనివాడవు. విశ్వసాక్షివి. సుఖముగా ఉండుము.

1.6 *ధర్మాధర్మౌ సుఖం దుఃఖం మానసాని న తే విభో*
న కర్తాసి న భోక్తాసి ముక్త ఏవాసి సర్వదా

విభో! ధర్మ–అధర్మౌ సుఖం దుఃఖం మానసాని, న తే, (త్వం) కర్తా న అసి, భోక్తా న అసి, సర్వదా ముక్త ఏవ అసి

హే విభో! ధర్మాధర్మములు, సుఖదుఃఖములు మనసుకు సంబంధించినవి. నీవి కావు. (నీవు) కర్తవును కావు, భోక్తవును కావు. ఎల్లప్పుడును ముక్తుడవే.

1.7 *ఏకో ద్రష్టాఽసి సర్వస్య ముక్తప్రాయోఽసి సర్వదా*
అయమేవ హి తే బంధో ద్రష్టారం పశ్యసీతరం

సర్వస్య ఏకః ద్రష్టా అసి. సర్వదా ముక్తప్రాయః అసి. ద్రష్టారం ఇతరం పశ్యసి. అయం ఏవ హి తే బంధః

సమస్తమునకు ఒకే ద్రష్టగా (చూచువాడుగా) ఉన్నావు. ఎల్లప్పుడు ముక్తుడవుగానే ఉన్నావు. ద్రష్టను ఇతరముగా (కేవల–ద్రష్ట కానట్లు, దృశ్యముతో కలిసినట్లు) చూచుచున్నావు. అదియే నీకు బంధము.

1.8 *అహం కర్తేత్యహంమానమహాకృష్ణాహిదంశితః*
నాహం కర్తేతి విశ్వాసామృతం పీత్వా సుఖీ భవ

అహం కర్తా ఇతి అహంమాన మహా–కృష్ణ–అహి–దంశితః, అహం కర్తా న ఇతి విశ్వాస–అమృతం పీత్వా సుఖీ భవ

'నేను కర్తను' అను అహంకారము – అను పెద్ద–నల్ల–పాముచేత కరువబడితివి. 'నేను కర్తను కాను' అను విశ్వాసము – అను అమృతమును త్రాగి సుఖముగా ఉండుము.

1.9 *ఏకో విశుద్ధబోధోఽహం ఇతి నిశ్చయవహ్నినా*
ప్రజ్వాల్యాజ్ఞానగహనం వీతశోకః సుఖీ భవ

అహం ఏకః విశుద్ధ–బోధః ఇతి నిశ్చయ–వహ్నినా అజ్ఞాన–గహనం ప్రజ్వాల్య వీత–శోకః సుఖీ భవ

'నేను ఒక్కటైన విశుద్ధమైన తెలివి స్వరూపమును' అను నిశ్చయము – అను అగ్నిచే అజ్ఞానము అను అడవిని తగులబెట్టి సుఖముగా ఉండుము.

1.10 *యత్ర విశ్వమిదం భాతి కల్పితం రజ్జుసర్పవత్*
ఆనందపరమానందః స బోధస్త్వం సుఖం చర

ఇదం విశ్వం రజ్జు–సర్పవత్ యత్ర కల్పితం భాతి సః ఆనంద–పరమానందః బోధః త్వం, సుఖం చర

ఈ విశ్వము – త్రాటియందు పామువలె – దేనియందు కల్పింపబడి తోచుచున్నదో – అట్టి ఆనంద–పరమానందమైన చైతన్యము నీవు. సుఖముగా సాగిపొమ్ము.

1.11 *ముక్తాభిమానీ ముక్తో హి బద్ధో బద్ధాభిమాన్యపి*
కింవదంతీహ సత్యేయం యా మతిః సా గతిర్భవేత్

ముక్తాభిమానీ ముక్తః హి, అపి బద్ధాభిమానీ బద్ధః, 'యా మతిః సా గతిః భవేత్'ఇయం కిం–వదంతీ ఇహ సత్యా

అభిమానమునుండి ముక్తుడైనవాడు ముక్తుడే. అట్లే, అభిమానముచేత బద్ధుడైనవాడు బద్ధుడే. 'మతి ఎట్లో గతి అట్లు' — అను నానుడి ఇక్కడ నిజమే.

1.12 *ఆత్మా సాక్షీ విభుః పూర్ణ ఏకో ముక్తశ్చిదక్రియః*
అసంగో నిఃస్పృహః శాంతో భ్రమాత్సంసారవానివ

ఆత్మా సాక్షీ విభుః పూర్ణః ఏకః ముక్తః చిత్ అక్రియః అసంగః నిఃస్పృహః శాంతః భ్రమాత్ సంసారవాన్ ఇవ

ఆత్మ – సాక్షి, అంతటా నిండినది, పూర్తి అయినది (కొరత లేనిది), ఒక్కటైనది, ముక్తము (బంధము లేనిది), చైతన్యము, పనులతో సంబంధము లేనిది, (దేనితోను) పొత్తు లేనిది, ఆసక్తి లేనిది, శాంతము. (అట్లుంటే), భ్రమవలన సంసారము–కలదానివలె (ఉన్నది).

1.13 *కూటస్థం బోధమద్వైతం ఆత్మానం పరిభావయ*
ఆభాసోఽహం భ్రమం ముక్త్వా భావం బాహ్యమథాంతరం

అహం ఆభాసః (ఇతి) భ్రమం, బాహ్యం అథ అంతరం భావం (చ) ముక్త్వా కూటస్థం బోధం అద్వైతం ఆత్మానం పరిభావయ

నేను ఆభాసుడను (ప్రకృతితో కలిసిన తెలివిని) అను భ్రమను, బయట–వెలుపల తోచు భావములను – విడిచి, కూటస్థము (మార్పు లేనిది), ఎరుక, రెండవది–లేనిది – అయిన ఆత్మను మనసున నిలుపుము.

1.14 *దేహాభిమానపాశేన చిరం బద్ధోఽసి పుత్రక*
బోధోఽహం జ్ఞానఖడ్గేన తన్నికృత్య సుఖీ భవ

పుత్రక, దేహాభిమాన-పాశేన చిరం బద్ధః అసి, అహం బోధః (ఇతి) జ్ఞాన-ఖడ్గేన తత్ నికృత్య సుఖీ భవ

బిడ్డా! దేహాభిమానము - అను త్రాటిచేత పెద్ద-కాలమునుండి కట్టివేయబడితివి. తెలివిని నేను - అను జ్ఞానఖడ్గముచేత దానిని కోసివేసి సుఖముగా ఉండుము.

1.15 *నిస్సంగో నిష్క్రియోఽసి త్వం స్వప్రకాశో నిరంజనః*
అయమేవ హి తే బంధః సమాధిమనుతిష్ఠసి

త్వం నిస్సంగః నిష్క్రియః స్వప్రకాశః నిరంజనః అసి, (తథాపి) సమాధిం అనుతిష్ఠసి, అయం ఏవ హి తే బంధః

నీవు సంగము (దేనితోను పొత్తు) లేనివాడవు, చేతలు లేనివాడవు, సహజమైన ఎరుక కలవాడవు, మచ్చ లేనివాడవు (మలినములు లేవు). (అయినను), సమాధిని (మనస్సును ఆపుటను) అభ్యసించుచున్నావు. అదియే నీకు బంధము.

1.16 *త్వయా వ్యాప్తమిదం విశ్వం త్వయి ప్రోతం యథార్థతః*
శుద్ధబుద్ధస్వరూపస్త్వం మా గమః క్షుద్రచిత్తతాం

ఇదం విశ్వం యథార్థతః త్వయా వ్యాప్తం, త్వయి ప్రోతం, త్వం శుద్ధ-బుద్ధ-స్వరూపః, క్షుద్రచిత్తతాం మా గమః

నిజముగా, ఈ విశ్వము అంతయు నీచే వ్యాపింపబడిఉన్నది, నీయందే నేయబడి (నిర్మింపబడి) ఉన్నది. నీవు శుద్ధమైన తెలివి స్వరూపము. అల్పమైన చిత్తముతో ఉండకుము.

1.17 *నిరపేక్షో నిర్వికారో నిర్భరః శీతలాశయః*
అగాధబుద్ధిరక్షుబ్ధో భవ చిన్మాత్రవాసనః

(త్వం) నిరపేక్షః నిర్వికారః నిర్భరః శీతలాశయః అగాధ-బుద్ధిః అక్షుబ్ధః చిత్-మాత్ర-వాసనః భవ

నీవు అపేక్ష లేనివాడవు (ఇతరముపై ఆధారపడవు). మార్పులు లేనివాడవు. పూర్తిగా నిండినవాడవు (కొరత లేనివాడవు). చల్లని హృదయము కలవాడవు. లోతు తెలియని తెలివివి. కలత లేనివాడవు. చిత్-మాత్ర-వాసనతో ఉండుము.

1.18 *సాకారమనృతం విద్ధి నిరాకారం తు నిశ్చలమ్*
ఏతత్తత్త్వోపదేశేన న పునర్భవసంభవః

సాకారం అనృతం, నిరాకారం తు నిశ్చలమ్ (ఇతి) విద్ధి, ఏతత్ తత్త్వ-ఉపదేశేన పునః భవ-సంభవః న

ఆకారముకలది అబద్ధమనియు, ఆకారములేనిదైతే నిశ్చలమనియు ఎరుగుము. ఇట్టి తత్వ-ఉపదేశముచేత (సత్యమును గ్రహించుటచేత) మరు-జన్మ ఉండదు.

1.19 *యథైవాదర్శమధ్యస్థే రూపేఽన్తః పరితస్తు సః*

తథైవాఽస్మిన్ శరీరేఽన్తః పరితః పరమేశ్వరః

యథా ఏవ ఆదర్శ-మధ్యస్థే రూపే అంతః పరితః తు సః, తథైవ, పరమేశ్వరః అస్మిన్ శరీరే అంతః పరితః (అస్తి)

అద్దమునందున్న ప్రతిబింబముల లోపల, వెలుపల – అదియే (అద్దమే) ఉండునట్లు, ఈ శరీరమునందున్నూ లోపల, వెలుపల పరమేశ్వరుడే ఉన్నాడు.

1.20 *ఏకం సర్వగతం వ్యోమ బహిరంతర్యథా ఘటే*
నిత్యం నిరంతరం బ్రహ్మ సర్వభూతగణే తథా

యథా ఘటే బహిః అంతః ఏకం సర్వగతం వ్యోమ (అస్తి), తథా సర్వభూతగణే బహిః అంతః బ్రహ్మ నిత్యం నిరంతరం (అస్తి)

కుండ బయట, లోపల – ఒక్కటిగా, అంతటా – ఆకాశము ఉండునట్లు, బ్రహ్మము సర్వభూతములయందును నిత్యము, నిరంతరము ఉండును.

అధ్యాయము 2

జనక ఉవాచ

2.1 *అహో నిరంజనః శాంతో బోధోఽహం ప్రకృతేః పరః*
ఏతావంతమహం కాలం మోహేనైవ విడంబితః

అహో! అహం నిరంజనః శాంతః ప్రకృతేః-పరః బోధః, ఏతావన్తం కాలం అహం మోహేన ఏవ విడంబితః

ఆహా! నేను నిరంజనము, శాంతము, ప్రకృతికంటె వేరైన తెలివి స్వరూపము. ఇంత కాలమువరకు మాయవలననే మోసగింపబడితిని.

2.2 *యథా ప్రకాశయామ్యేకో దేహమేనం తథా జగత్*
అతో మమ జగత్సర్వమథవా న చ కించన

యథా (అహం) ఏకః ఏనం దేహం తథా సర్వం జగత్ ప్రకాశయామి, అతః మమ జగత్-సర్వం, అథవా కించన చ న

ఒక్కడనై (నేను) ఈ దేహమును, అట్లే సమస్త జగత్తును – ప్రకాశింపచేయుచున్నాను. అందుచేత జగత్తంతయు నాదే! లేదా, ఏదియును (నాది) కాదు!

2.3 *సశరీరమహో విశ్వం పరిత్యజ్య మయాధునా*
కుతశ్చిత్ కౌశలాదేవ పరమాత్మా విలోక్యతే

అహో అధునా మయా స-శరీరం విశ్వం పరిత్యజ్య, కుతశ్చిత్ కౌశలాత్ ఏవ పరమాత్మా విలోక్యతే

ఆహా! ఇప్పుడు నాచే శరీరముతో సహా జగత్తంతయు విడువబడి – ఎట్లో వచ్చిన నేర్పరితనమువలన పరమాత్మ చూడబడుచున్నది.

2.4 *యథా న తోయతో భిన్నాః తరంగాః ఫేనబుద్బుదాః*
ఆత్మనో న తథా భిన్నం విశ్వమాత్మవినిర్గతమ్

యథా తరంగాః ఫేన–బుద్బుదాః తోయతః భిన్నాః న, తథా ఆత్మ–వినిర్గతమ్ విశ్వం ఆత్మనః భిన్నం న

అలలు, నురుగు, బుడగలు నీటికంటె వేరు కానట్లు – ఆత్మనుండి వచ్చిన విశ్వము ఆత్మకంటె వేరు కాదు.

2.5 *తంతుమాత్రో భవేదేవ పటో యద్వద్విచారితః*
ఆత్మతన్మాత్రమేవేదం తద్వద్విశ్వం విచారితమ్

యద్వత్ విచారితః పటః తంతుమాత్రః ఏవ భవేత్, తద్వత్ విచారితం ఇదం విశ్వం ఆత్మ–తన్మాత్రం ఏవ (భవతి)

విచారించినచో వస్త్రము దారములు మాత్రమే అయినట్లు, విచారించినచో ఈ విశ్వము ఆత్మమాత్రమే.

2.6 *యథైవేక్షురసే క్లృప్తా తేన వ్యాప్తైవ శర్కరా*
తథా విశ్వం మయి క్లృప్తం మయా వ్యాప్తం నిరంతరమ్

యథా ఏవ ఇక్షు–రసే క్లృప్తా తేన ఏవ శర్కరా వ్యాప్తా తథా విశ్వం నిరంతరమ్ మయి క్లృప్తం మయా వ్యాప్తం

చెరకురసమునుండి వచ్చు చక్కెరయందు అదియే (రసము) వ్యాపించి ఉన్నది. అట్లే, విశ్వము ఎల్లపుడు నాయందే నిర్మింపబడి, నాచేతనే వ్యాపింపబడిఉన్నది.

2.7 *ఆత్మాజ్ఞానాజ్జగద్భాతి ఆత్మజ్ఞానాన్న భాసతే*
రజ్జ్వజ్ఞానాదహిర్భాతి తజ్జ్ఞానాద్భాసతే న హి

ఆత్మ–అజ్ఞానాత్ జగత్ భాతి, ఆత్మజ్ఞానాత్ న భాసతే, (యథా) రజ్జు–అజ్ఞానాత్ అహిః భాతి తత్–జ్ఞానాత్ భాసతే న హి

ఆత్మను తెలియకపోవుటవలన జగత్తు తోచుచున్నది. ఆత్మజ్ఞానము కలిగినచో తోచదు. ఎట్లనగా, త్రాడు తెలియకపోవుటవలన పాము తోచుచున్నది; తెలిసికొన్నచో తోచదు.

2.8 *ప్రకాశో మే నిజం రూపం నాతిరిక్తోఽస్మ్యహం తతః*
యదా ప్రకాశతే విశ్వం తదాహం భాస ఏవ హి

ప్రకాశః మే నిజం రూపం అహం న అతిరిక్తః అస్మి తతః యదా విశ్వం ప్రకాశతే తదా అహం భాస ఏవ హి

ప్రకాశించుటయే (తెలివియే) నా నిజమైన రూపము. దానికంటె (తెలివికంటె) నేను వేరు కాదు. విశ్వము తోచునపుడు (వాస్తవముగా) నేనే ప్రకాశించుచున్నాను.

2.9 *అహో వికల్పితం విశ్వం అజ్ఞానాన్మయి భాసతే*
రూప్యం శుక్తౌ ఫణీ రజ్జౌ వారి సూర్యకరే యథా
అహో విశ్వం మయి అజ్ఞానాత్ వికల్పితం భాసతే, శుక్తౌ రూప్యం రజ్జౌ ఫణీ సూర్య–కరే వారి యథా

ఆహా! విశ్వము నాయందు – అజ్ఞానమువలన కల్పింపబడి – తోచుచున్నది. ఎట్లనగా, ఆలుచిప్పయందు వెండి, త్రాటియందు పాము, సూర్యకిరణములయందు నీరు (ఎండమావి) వలె.

2.10 *మత్తో వినిర్గతం విశ్వం మయ్యేవ లయమేష్యతి*
మృది కుంభో జలే వీచిః కనకే కటకం యథా
యథా మృది కుంభః జలే వీచిః కనకే కటకం మత్తః విశ్వం వినిర్గతం మయి ఏవ లయం ఏష్యతి,

నానుండియే విశ్వము బయలువెడలి నాయందే తిరిగి కలిసిపోవుచున్నది. ఎట్లనగా, మట్టియందు కుండ, నీటియందు అల, బంగారమందు కడియమువలె

2.11 *అహో అహం నమో మహ్యం వినాశో యస్య నాస్తి మే*
బ్రహ్మాదిస్తంబపర్యంతం జగన్నాశేఽపి తిష్ఠతః
అహో అహం, యస్య మే వినాశః నాస్తి, బ్రహ్మాదిః–తంబ–పర్యంతం జగన్నాశే అపి తిష్ఠతః, (తస్మై) మహ్యం నమః

ఆహా నేను! ఏ నేనుకు వినాశము లేదో, ఏది బ్రహ్మదేవుని మొదలు గడ్డిపోచ వరకు కల జగత్తంతయు నశించినను — నిలిచిఉండునో, అట్టి నాకు నమస్కారము.

2.12 *అహో అహం నమో మహ్యం ఏకోఽహం దేహవానపి*
క్వచిన్న గంతా నాగంతా వ్యాప్య విశ్వమవస్థితః
అహో అహం, అహం దేహవాన్ అపి ఏకః, క్వచిత్ గంతా న ఆగంతా న, విశ్వం వ్యాప్య అవస్థితః, మహ్యం నమః

ఆహా నేను! నేను దేహముతో ఉన్నను (అంతటా) ఒక్కటిగానే ఉన్నాను, ఒకచోటికి పోవుటకాని, వచ్చుటకాని లేక – విశ్వమంతయు వ్యాపించి ఉన్నాను. నాకు నమస్కారము.

2.13 *అహో అహం నమో మహ్యం దక్షో నాస్తీహ మత్సమః*
అసంస్పృశ్య శరీరేణ యేన విశ్వం చిరం ధృతమ్

అహో అహం, యేన శరీరేణ అసంస్పృశ్య విశ్వం చిరం ధృతమ్ (తస్య) మత్ సమః దక్షః ఇహ నాస్తి, మహ్యం నమః

ఆహా నేను! శరీరమును అంటుకొనకయే విశ్వమునంతయు చిరకాలమునుండి నిలబెట్టుచున్న 'నేను'కు సాటియైన సమర్థుడు లేడు. నాకు నమస్కారము.

2.14 *అహో అహం నమో మహ్యం యస్య మే నాస్తి కించన*
అథవా యస్య మే సర్వం యద్వాఙ్మనసగోచరం

అహో అహం, యస్య మే కించన నాస్తి, అథవా యస్య మే యత్ వాఙ్మనసగోచరం సర్వం, (తస్మై) మహ్యం నమ:

ఆహా నేను! నాది అనునది ఏ కొంచెమున్నూ లేదు. లేదా, వాక్కు, మనసులచే తెలియబడునదంతయు నాదే. అట్టి నాకు నమస్కారము.

2.15 *జ్ఞానం జ్ఞేయం తథా జ్ఞాతా త్రితయం నాస్తి వాస్తవం*
అజ్ఞానాద్భాతి యత్రేదం సోఽహమస్మి నిరంజనః

జ్ఞానం జ్ఞేయం తథా జ్ఞాతా త్రితయం వాస్తవం నాస్తి, యత్ర ఇదం అజ్ఞానాత్ భాతి సః అహం నిరంజనః అస్మి

జ్ఞానము, జ్ఞేయము, జ్ఞాత – అను మూడును వాస్తవముగా లేవు. ఎక్కడ ఇదంతయు అజ్ఞానమువలన తోచుచున్నదో – అట్టి నేను మరక లేకుండా (నిర్మలముగా) ఉన్నాను.

2.16 *ద్వైతమూలమహో దుఃఖం నాన్యత్తస్యాఽస్తి భేషజమ్*
దృశ్యమేతన్మృషా సర్వం ఏకోఽహం చిద్రసోఽమలః

అహో దుఃఖం ద్వైతమూలం, ఏతత్ సర్వం దృశ్యం మృషా, అహం ఏకః అమలః చిత్–రసః (ఇతి వినా) అన్యత్ తస్య భేషజమ్ న అస్తి

ఆహా! దుఃఖమునకు మూలము – రెండవది ఉండుటయే. "ఈ సమస్త దృశ్యము అబద్ధమే. నేను ఒక్కటైన నిర్మలమైన తెలివి, ఆనందము" — (అను దృష్టి కాక) దానికి (దుఃఖమునకు) మరొక మందు లేదు.

2.17 *బోధమాత్రోఽహమజ్ఞానాత్ ఉపాధిః కల్పితో మయా*
ఏవం విమృశతో నిత్యం నిర్వికల్పే స్థితిర్మమ

అహం బోధ–మాత్రః, అజ్ఞానాత్ మయా ఉపాధిః కల్పితః – ఏవం విమృశతః మమ నిత్యం నిర్వికల్పే స్థితిః

నేను 'తెలివి' మాత్రమే. అజ్ఞానమువలన నాచే ఉపాధి (జీవత్వము) కల్పింపబడినది — ఈ విధముగా విచారణచేయు నాకు ఎల్లపుడూ నిశ్చలస్థితియే ఉంటున్నది.

2.18 *అహో మయి స్థితం విశ్వం వస్తుతో న మయి స్థితమ్*

న మే బంధోఽస్తి మోక్షో వా భ్రాంతిః శాంతా నిరాశ్రయా

అహో, విశ్వం మయి స్థితం, వస్తుతః మయి న స్థితమ్, మే బంధః మోక్షః వా న అస్తి, భ్రాంతిః నిరాశ్రయా శాంతా

ఆహా! విశ్వము నాయందే ఉన్నది. కాని, వాస్తవముగా నాయందు లేదు, నాకు బంధము లేదు. మోక్షమును లేదు. (నా) ఆశ్రయము పోవుటచే భ్రాంతి శాంతించినది.

2.19 *సశరీరమిదం విశ్వం న కించిదితి నిశ్చితం*
శుద్ధచిన్మాత్ర ఆత్మా చ తత్కస్మిన్ కల్పనాధునా

స-శరీరం ఇదం విశ్వం న కించిత్ ఇతి నిశ్చితం, ఆత్మా చ శుద్ధ-చిత్-మాత్రః, తత్ అధునా కస్మిన్ కల్పనా

శరీరముతో సహా ఈ విశ్వము — కొంచెమును లేనిదనియు, ఆత్మ – శుద్ధచైతన్యమే అనియు – నిశ్చయమైనది. ఇక, ఇప్పుడు దేనియందు (ఏమి) కల్పన? (ఆలోచనలు జరుగును?)

2.20 *శరీరం స్వర్గనరకౌ బంధమోక్షౌ భయం తథా*
కల్పనామాత్రమేవైతత్ కిం మే కార్యం చిదాత్మనః

శరీరం స్వర్గ-నరకౌ బంధ-మోక్షౌ తథా భయం కల్పనామాత్రం ఏవ, ఏతత్ చిదాత్మనః మే కార్యం కిం

శరీరము, స్వర్గనరకములు, బంధమోక్షములు, భయమున్ను — ఊహలు మాత్రమే. వీనితో – 'తెలివియే-స్వరూపముగా-కల' నాకు పని ఏమి?

2.21 *అహో జనసమూహేఽపి న ద్వైతం పశ్యతో మమ*
అరణ్యమివ సంవృత్తం క్వ రతిం కరవాణ్యహమ్

అహో జనసమూహే అపి ద్వైతం న పశ్యతః మమ అరణ్యం ఇవ సంవృత్తం, అహం క్వ రతిం కరవాణి

ఆహా! జనుల మధ్యన కూడ ద్వైతమును చూడనట్టి నాకు – అడవిలోవలె (ఒంటరితనము) ఉన్నది. నేను ఎక్కడ ప్రీతిని ఉంచెదను?

2.22 *నాహం దేహో న మే దేహో జీవో నాహమహం హి చిత్*
అయమేవ హి మే బంధ ఆసీద్యా జీవితే స్పృహా

దేహః అహం న, దేహః మే న, అహం జీవః న, అహం చిత్ హి, యా జీవితే స్పృహా ఆసీత్ అయం ఏవ హి మే బంధః

దేహము నేను కాదు. దేహము నాదిన్నీ కాదు. నేను జీవుడను కాను. నేను తెలివినే. బ్రతుకుటయందు (ఇంతకు ముందు) ఉండిన ఆసక్తియే బంధమయ్యెను.

2.23 *అహో భువనకల్లోలైర్విచిత్రైర్ద్రాక్ సముత్థితం*
మయ్యనంతమహాంభోధౌ చిత్తవాతే సముద్యతే

అహో మయి–అనంత–మహా–అంభోధౌ చిత్త–వాతే సముద్యతే విచిత్రైః భువన–కల్లోలైః ద్రాక్ సముత్థితం

ఆహా! 'నేను' అను అంతులేని మహాసముద్రమునందు – చిత్తము అను గాలి వీచుచుండగా, జగత్తులు అను విచిత్ర తరంగములు త్వరతో పుట్టుచున్నవి.

2.24 *మయ్యనంతమహాంభోధౌ చిత్తవాతే ప్రశామ్యతి*
అభాగ్యాజ్జీవవణిజో జగత్పోతో వినశ్వరః

మయి–అనంత–మహా–అంభోధౌ చిత్త–వాతే ప్రశామ్యతి (సతి) జీవ–వణిజః అభాగ్యాత్ జగత్–పోతః వినశ్వరః

'నేను' అను అంతులేని మహాసముద్రమునందు చిత్తము అను గాలి ఆగినప్పుడు, జీవుడు అను వర్తకుని దురదృష్టమువలన – జగత్తు అను పడవ గిట్టుచున్నది.

2.25 *మయ్యనంతమహాంభోధౌ ఆశ్చర్యం జీవవీచయః*
ఉద్యంతి ఘ్నంతి ఖేలంతి ప్రవిశంతి స్వభావతః

ఆశ్చర్యం, మయి–అనంత–మహా–అంభోధౌ జీవవీచయః స్వభావతః ఉద్యంతి ఘ్నంతి ఖేలంతి ప్రవిశంతి

ఆశ్చర్యము! 'నేను' అను అంతులేని మహాసముద్రమునందు – జీవులు అను అలలు స్వభావమువలన లేచుచున్నవి, కొట్టుకొనుచున్నవి, ఆడుకొనుచున్నవి, ఆగిపోవుచున్నవి.

అధ్యాయము 3

అష్టావక్ర ఉవాచ

3.1 *అవినాశినమాత్మానం ఏకం విజ్ఞాయ తత్త్వతః*
తవాత్మజ్ఞస్య ధీరస్య కథమర్థార్జనే రతిః

అవినాశినం ఏకం ఆత్మానం తత్త్వతః విజ్ఞాయ, ఆత్మజ్ఞస్య ధీరస్య తవ అర్థ–ఆర్జనే రతిః కథం (భవేత్)

నాశము లేనిది, ఒక్కటైనది అయిన ఆత్మను యథార్థముగా తెలిసికొనిన ఆత్మజ్ఞానివి, దిట్టవు – అయిన నీకు సంపదలను ప్రోగుచేయుటయందు ఆసక్తి ఎట్లు?

3.2 *ఆత్మాజ్ఞానాదహో ప్రీతిః విషయభ్రమగోచరే*
శుక్తేరజ్ఞానతో లోభో యథా రజతవిభ్రమే

అహో యథా శుక్తేః అజ్ఞానతః రజత–విభ్రమే లోభః (తథా) ఆత్మ–అజ్ఞానాత్ విషయ–భ్రమ–గోచరే ప్రీతిః (భవతి)

ఆహా! ఆలుచిప్ప అను జ్ఞానము లేకపోవుటచే 'వెండి-భ్రమ'వలన ఆశ పుట్టునట్లు, ఆత్మను తెలియకపోవుటవలన విషయముల-భ్రమ కలిగి (వానియందు) ప్రీతి పుట్టుచున్నది.

3.3 *విశ్వం స్ఫురతి యత్రేదం తరంగా ఇవ సాగరే*
సోఽహమస్మీతి విజ్ఞాయ కిం దీన ఇవ ధావసి

సాగరే తరంగా ఇవ ఇదం విశ్వం యత్ర స్ఫురతి సః అహం అస్మి ఇతి విజ్ఞాయ దీన ఇవ కిం ధావసి

సముద్రమునందు తరంగములవలె ఈ విశ్వము ఎక్కడ తోచుచున్నదో – అది నేనై ఉన్నాను – అని తెలిసియు, దీనుని (నిస్సహాయుని) వలె పరుగిడుచున్నావేమి?

3.4 శ్రుత్వాఽపి శుద్ధచైతన్యం ఆత్మానమతిసుందరం
ఉపస్థేఽత్యంతసంసక్తో మాలిన్యమధిగచ్ఛతి

శుద్ధ-చైతన్యం అతి-సుందరమ్ ఆత్మానం శ్రుత్వా అపి ఉపస్థే అత్యంత-సంసక్తః మాలిన్యం అధిగచ్ఛతి

శుద్ధ-చైతన్యమైన, కడు అందమైన ఆత్మను వినియు (తెలిసికొనియు), జననేంద్రియమునందు (విషయసుఖమందు) చాలా ఇష్టముతో ఉండువాడు మలినము పొందుచున్నాడు (సహజస్థితిని మరచుచున్నాడు).

3.5 *సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని*
మునేర్జానత ఆశ్చర్యం మమత్వమనువర్తతే

సర్వ-భూతేషు చ ఆత్మానం సర్వభూతాని చ ఆత్మని జానతః మునేః మమత్వం అనువర్తతే (ఇతి) ఆశ్చర్యం

సర్వభూతములయందు ఆత్మను, ఆత్మయందు సర్వభూతములను – చూచుచున్న శాంతశీలుని – 'నాది' అను భావము వెంబడించుట ఆశ్చర్యము!

3.6 *ఆస్థితః పరమాద్వైతం మోక్షార్థేఽపి వ్యవస్థితః*
ఆశ్చర్యం కామవశగో వికలః కేలిశిక్షయా

పరమ-అద్వైతం ఆస్థితః, మోక్షార్థే అపి వ్యవస్థితః, కామవశగః కేలి-శిక్షయా వికలః ఆశ్చర్యం

గొప్ప అద్వైతమునందు ఉండియు, మోక్షమును గట్టిగా కోరుచుండియు – కోరికలకు లోబడి కామక్రీడలచే కలతచెందుట ఆశ్చర్యము!

3.7 *ఉద్భూతం జ్ఞానదుర్మిత్రం అవధార్యాతిదుర్బలః*
ఆశ్చర్యం కామమాకాంక్షేత్ కాలమంతమనుశ్రితః

జ్ఞానదుర్మిత్రం ఉద్భూతం అవధార్య అంతం-కాలం అనుశ్రితః అతి-దుర్బలః (మానవః) కామం ఆకాంక్షేత్ (ఇతి) ఆశ్చర్యం

జ్ఞానమునకు చెడు మిత్రుడు (కామము) పుట్టుట గ్రహించినను, పోగాలము సమీపించినను, కడు బలహీనుడై (దానిని జయించలేక) మానవుడు కామమునే (విషయములనే) కోరుచుండుట ఆశ్చర్యము!

3.8 *ఇహాముత్ర విరక్తస్య నిత్యానిత్యవివేకినః*
ఆశ్చర్యం మోక్షకామస్య మోక్షాదేవ బిభీషికా

ఇహ-అముత్ర-విరక్తస్య నిత్య-అనిత్య-వివేకినః మోక్ష-కామస్య మోక్షాత్ ఏవ బిభీషికా (ఇతి) ఆశ్చర్యం

ఇహ-పర లోకములయందు విరక్తుడై, నిత్యము-అనిత్యములను విడతీసి-చూడకలిగి, మోక్షమును కోరుచున్నవానికి - మోక్షమువలననే (అన్నియు పోవునని) భయము కలుగుట ఆశ్చర్యము!

3.9 *ధీరస్తు భోజ్యమానోఽపి పీడ్యమానోఽపి సర్వదా*
ఆత్మానం కేవలం పశ్యన్ న తుష్యతి న కుప్యతి

ధీరః భోజ్యమానః అపి పీడ్యమానః అపి తు సర్వదా ఆత్మానం కేవలం పశ్యన్ న తుష్యతి న కుప్యతి

(విషయ) భోగములలో ఓలలాడించబడినను, లేక (కష్టములచే) పీడింపబడినను - ధీరుడు ఎల్లప్పుడు ఆత్మను మాత్రమే చూచుచు - సంతోషించడు, కోపించడు.

3.10 *చేష్టమానం శరీరం స్వం పశ్యత్యన్యశరీరవత్*
సంస్తవే చాపి నిందాయాం కథం క్షుభ్యేన్మహాశయః

మహాశయః చేష్టమానం స్వం శరీరం అన్య-శరీర-వత్ పశ్యతి, (సః) సంస్తవే చ అపి నిందాయాం కథం క్షుభ్యేత్

గొప్ప హృదయము కలవాడు (ఆత్మజ్ఞాని) పనుల-చేయుచున్న తన శరీరమును - ఇతరుని శరీరమువలె చూచును. అట్టివాడు పొగడ్తలకును, తెగడ్తలకును ఎట్లు చలించును?

3.11 *మాయామాత్రమిదం విశ్వం పశ్యన్ విగతకౌతుకః*
అపి సన్నిహితే మృత్యౌ కథం త్రస్యతి ధీరధీః

మాయా-మాత్రం ఇదం విశ్వం విగత-కౌతుకః పశ్యన్ ధీరధీః మృత్యౌ సన్నిహితే అపి కథం త్రస్యతి

మాయామాత్రమైన ఈ విశ్వమును కుతూహలము లేకుండా చూచుచున్న గట్టి-బుద్ధి (జ్ఞానము)-కలవాడు - మృత్యువే సమీపించినను ఎట్లు భయపడును?

3.12 *నిఃస్పృహం మానసం యస్య నైరాశ్యేఽపి మహాత్మనః*
తస్యాత్మజ్ఞానతృప్తస్య తులనా కేన జాయతే

యస్య ఆత్మజ్ఞాన-తృప్తస్య మహాత్మనః మానసం నైరాశ్యే అపి నిఃస్పృహం, తస్య కేన తులనా జాయతే

ఆత్మజ్ఞానముచే-తృప్తుడైన ఏ మహాత్ముని మనసు — ఆశలులేని స్థితి (మోక్షము) యందును ఆసక్తిలేకుండా ఉండునో - అట్టివానికి దేనితో పోలిక కుదురును?

3.13 *స్వభావాదేవ జానానో దృశ్యమేతన్న కించన*
ఇదం గ్రాహ్యమిదం త్యాజ్యం స కిం పశ్యతి ధీరధీః

ఏతత్ దృశ్యం స్వభావాత్ ఏవ న కించన (ఇతి) జానానః సః ధీర-ధీః ఇదం గ్రాహ్యం ఇదం త్యాజ్యం (ఇతి) కిం పశ్యతి

ఈ దృశ్యము స్వభావముగనే కొంచెమున్నూ లేనిదే - అని తెలియుచున్న గట్టి-బుద్ధి (జ్ఞానము) కలవాడు 'ఇది గ్రహించతగినది-ఇది విడువతగినది' అని దేనిని చూచును?

3.14 *అంతస్త్యక్తకషాయస్య నిర్ద్వంద్వస్య నిరాశిషః*
యదృచ్ఛయాగతో భోగో న దుఃఖాయ న తుష్టయే

అంతః-త్యక్త-కషాయస్య నిర్ద్వంద్వస్య నిరాశిషః యదృచ్ఛయా ఆగతః భోగః దుఃఖాయ న తుష్టయే న (సమర్థః)

లోన దోషములను వీడి, ద్వంద్వములు (సుఖ-దుఃఖ మొదలైన జంటలు), ఆశలు లేకుండువానికి - తనంతట వచ్చిన భోగము - దుఃఖమును కాని, సుఖమును కాని కలిగించలేదు.

అధ్యాయము 4

జనక ఉవాచ

4.1 *హంతాత్మజ్ఞానస్య ధీరస్య ఖేలతో భోగలీలయా*
న హి సంసారవాహీకైః మూఢైస్సహ సమానతా

హంత, ఆత్మ-జ్ఞానస్య ధీరస్య భోగలీలయా ఖేలతః సంసార-వాహీకైః-మూఢైః సహ సమానతా న హి

అయ్యో! ఆత్మజ్ఞానమునందు స్థిరుడై, (ప్రారబ్ధ) అనుభవములతో వినోదముగా ఆడుకొనుచున్నవానికి — సంసారమును-మోయుచున్న మూఢులతో పోలిక లేదు.

4.2 *యత్పదం ప్రేప్సవో దీనాః శక్రాద్యాః సర్వదేవతాః*
అహో తత్ర స్థితో యోగీ న హర్షముపగచ్ఛతి

అహో యత్ పదం ప్రేప్సవః (అప్రాప్య) శక్ర–ఆద్యాః సర్వదేవతాః దీనాః (సంతి) తత్ర స్థితః యోగీ హర్షం (విషయేషు) న ఉపగచ్ఛతి

ఆహా! ఏ స్థితిని కోరుచు (అది దొరకక) ఇంద్రాది సర్వదేవతలును దీనులై ఉన్నారో, అక్కడ (ఆత్మస్థితియందు) నిలిచిఉన్న యోగి (విషయములందు) సంతోషమును పొందడు.

4.3 *తజ్జ్ఞస్య పుణ్యపాపాభ్యాం స్పర్శో హ్యంతర్న జాయతే*
న హ్యాకాశస్య ధూమేన దృశ్యమానాపి సంగతిః

తత్–జ్ఞస్య అంతః పుణ్య–పాపాభ్యాం స్పర్శః న జాయతే హి, ఆకాశస్య ధూమేన సంగతిః దృశ్యమానా–అపి న హి

దానిని (ఆత్మను) ఎరిగినవానికి లోన పుణ్యపాపముల మరక అంటదు. ఎట్లనగా, ఆకాశమునకు పొగతో కలయిక కనబడుచున్నను ఉండదు.

4.4 *ఆత్మైవేదం జగత్సర్వం జ్ఞాతం యేన మహాత్మనా*
యదృచ్ఛయా వర్తమానం తం నిషేద్ధుం క్షమేత కః

యేన మహాత్మనా ఇదం జగత్ సర్వం ఆత్మా–ఏవ (ఇతి) జ్ఞాతం, యదృచ్ఛయా వర్తమానం తం నిషేద్ధుం కః క్షమేత

ఏ మహాత్మునిచే ఈ జగత్తు సర్వము ఆత్మయే అని తెలియబడినదో, (ఎప్పటికేది) తోచినట్లు వ్యవహరించు అతనిని ఆపుటకు ఎవరు (లోకులు, శాస్త్రములు) సమర్థులు?

4.5 ఆబ్రహ్మస్తమ్బపర్యంతే భూతగ్రామే చతుర్విధే
విజ్ఞస్యైవ హి సామర్థ్యం ఇచ్ఛానిచ్ఛావివర్జనే

ఆ–బ్రహ్మ–స్తమ్బ–పర్యంతే చతుర్విధే భూత–గ్రామే విజ్ఞస్య ఏవ హి ఇచ్ఛా–అనిచ్ఛా–వివర్జనే సామర్థ్యం (భవతి)

బ్రహ్మదేవుని మొదలు గడ్డిపోచ వరకు (ఉండు) నాలుగు విధములైన జీవులయందును జ్ఞానికి మాత్రమే ఇష్ట–అయిష్టములను వదలుకొను శక్తి ఉండును..

4.6 ఆత్మానమద్వయం కశ్చిత్ జానాతి జగదీశ్వరం
యద్వేత్తి తత్స కురుతే న భయం తస్య కుత్రచిత్

అద్వయం ఆత్మానం జగదీశ్వరం కశ్చిత్ జానాతి, స యత్ వేత్తి తత్ కురుతే, తస్య కుత్రచిత్ న భయం

రెండవదిలేని ఆత్మస్వరూపమైన జగదీశ్వరుని ఒకానొకడు ఎరుగుచున్నాడు. ఎరిగినట్లుగా ప్రవర్తించుచున్నాడు. అతనికి ఎచటినుండియు భయము ఉండదు.

అధ్యాయము 5

అష్టావక్ర ఉవాచ

5.1 *న తే సంగోఽస్తి కేనాపి కిం శుద్ధస్త్యక్తుమిచ్ఛసి*
సంఘాతవిలయం కుర్వన్ ఏవమేవ లయం వ్రజ

తే కేన–అపి సంగః న అస్తి, శుద్ధః (త్వం) కిం త్యక్తుమ్ ఇచ్ఛసి, సంఘాత–విలయం కుర్వన్ ఏవం ఏవ లయం వ్రజ

నీకు దేనితోను సంగము లేదు. శుద్ధుడవు (అయిన నీవు) దేనిని వదలకోరుదువు? (ఆ జ్ఞానముతో) (దేహము, మనసు, వాసనల) కూటమిని నశింపచేయుచు, ఆ విధముగనే (అట్లు తెలిసి), లయమును పొందుము (మనసును ఆపివేయుము).

5.2 *ఉదేతి భవతో విశ్వం వారిధేరివ బుద్బుదః*
ఇతి జ్ఞాత్వైకమాత్మానం ఏవమేవ లయం వ్రజ

వారిధేః బుద్బుదః ఇవ భవతః విశ్వం ఉదేతి ఇతి ఏకం ఆత్మానం జ్ఞాత్వా ఏవం ఏవ లయం వ్రజ

సముద్రమునుండి బుడగలవలె నీనుండియే విశ్వము ఉదయించుచున్నది. ఈ విధముగా — ఒక్కటిగాఉండు ఆత్మను తెలిసి, ఆ విధముగనే లయమును పొందుము (మనసును ఆపివేయుము).

5.3 *ప్రత్యక్షమప్యవస్తుత్వాత్ విశ్వం నాస్త్యమలే త్వయి*
రజ్జుసర్ప ఇవ వ్యక్తం ఏవమేవ లయం వ్రజ

విశ్వం ప్రత్యక్షం అపి అవస్తుత్వాత్ న అస్తి, అమలే త్వయి రజ్జు–సర్ప ఇవ వ్యక్తం, ఏవం ఏవ లయం వ్రజ

విశ్వము ఇంద్రియములకు ఎదురుగా అగుపించుచున్నను, (యథార్థమైన) వస్తువు కానందువలన – లేనిదే. నిర్మలమైన నీయందు – (విశ్వము) త్రాడునందు పామువలె తోచుచున్నది. ఆ విధముగనే (అట్లు తెలిసి), లయమును పొందుము (మనసును ఆపివేయుము).

5.4 *సమదుఃఖసుఖః పూర్ణ ఆశానైరాశ్యయోః సమః*
సమజీవితమృత్యుస్సన్ ఏవమేవ లయం వ్రజ

సమ–దుఃఖ–సుఖః పూర్ణః ఆశా–నైరాశ్యయోః–సమః సమ–జీవిత–మృత్యుః–సన్ ఏవం ఏవ లయం వ్రజ

దుఃఖ–సుఖములయందు సముడవై, కొరత లేనివాడవై, ఆశ–నిరాశలయందు సముడవై, బ్రతుకు–చావులయందు సముడవై – ఆ విధముగనే (అట్లు తెలిసి), లయమును పొందుము (మనసును ఆపివేయుము).

అధ్యాయము 6

జనక ఉవాచ

6.1 *ఆకాశవదనంతోఽహం ఘటవత్ ప్రాకృతం జగత్*
ఇతి జ్ఞానం తథైతస్య న త్యాగో న గ్రహో లయః

అహం ఆకాశవత్ అనంతః, జగత్ ఘటవత్ ప్రాకృతం. ఇతి జ్ఞానం, తథా ఏతస్య త్యాగః న గ్రహః న లయః (న)

నేను ఆకాశమువలె అనంతము. జగత్తు కుండవలె ప్రకృతికి సంబంధించినది — అని జ్ఞానము. కనుక, దానిని (జగత్తును) వదలుట లేదు, పూనుట లేదు, మనసును ఆపుటయు లేదు.

6.2 *మహోదధిరివాహం స ప్రపంచో వీచిసన్నిభః*
ఇతి జ్ఞానం తథైతస్య న త్యాగో న గ్రహో లయః

అహం మహా-ఉదధిః ఇవ, సః ప్రపంచః వీచి-సన్నిభః, ఇతి జ్ఞానం, తథా ఏతస్య త్యాగః న గ్రహః న లయః (న)

నేను మహాసముద్రమువలెను, ప్రపంచము అలవలెను ఉన్నవి – అని జ్ఞానము. కనుక, దానిని (జగత్తును) వదలుట లేదు, పూనుట లేదు, మనసును ఆపుటయు లేదు.

6.3 *అహం స శుక్తిసంకాశో రూప్యవద్విశ్వకల్పనా*
ఇతి జ్ఞానం తథైతస్య న త్యాగో న గ్రహో లయః

అహం స శుక్తి-సంకాశః, రూప్యవత్ విశ్వ-కల్పనా, ఇతి జ్ఞానం, తథా ఏతస్య త్యాగః న గ్రహః న లయః (న)

నేను ఆలుచిప్పవలెను, విశ్వము అనునది కల్పింపబడి-తోచిన వెండివలెను ఉన్నవి – అని జ్ఞానము. కనుక, దానిని (జగత్తును) వదలుట లేదు, పూనుట లేదు, మనసును ఆపుటయు లేదు.

6.4 *అహం వా సర్వభూతేషు సర్వభూతాన్యథో మయి*
ఇతి జ్ఞానం తథైతస్య న త్యాగో న గ్రహో లయః

సర్వ-భూతేషు అహం వా (అస్మి) సర్వ-భూతాని అథో మయి (సంతి) ఇతి జ్ఞానం, తథా ఏతస్య త్యాగః న గ్రహః న లయః (న)

సర్వభూతములయందు నేను, నాయందు సర్వభూతములు ఉన్నవి – అని జ్ఞానము. కనుక, దానిని (జగత్తును) వదలుట లేదు, పూనుట లేదు, మనసును ఆపుటయు లేదు.

అధ్యాయము 7

జనక ఉవాచ

7.1 *మయ్యనంతమహాంభోధౌ విశ్వపోత ఇతస్తతః*
భ్రమతి స్వాంతవాతేన న మమాస్త్యసహిష్ణుతా

అనంత–మహా–అంభోధౌ మయి విశ్వ–పోతః ఇతః–తతః స్వాంత–వాతేన భ్రమతి (తేన) మమ అసహిష్ణుతా న అస్తి

'నేను' అను అనంత–మహా–సముద్రమునందు, విశ్వము అను పడవ – అంతఃకరణము అను గాలి చేత – ఇటు–అటు ఊగుచున్నది. (అందుచేత) నాకేమియు అసహనము (చికాకు) లేదు.

7.2 *మయ్యనంతమహాంభోధౌ జగద్వీచిః స్వభావతః*
ఉదేతు వాస్తమాయాతు న మే వృద్ధిర్న చ క్షతిః

అనంత–మహా–అంభోధౌ మయి జగత్ వీచిః స్వభావతః ఉదేతు వా అస్తమాయాతు, మే వృద్ధిః న క్షతిః చ న

'నేను' అను అంతులేని–మహా–సముద్రమునందు, జగత్తు అను అల స్వభావముగా లేచుకాక! పడిపోవుకాక! నాకు పెరుగుట లేదు, తరుగుట లేదు.

7.3 *మయ్యనంతమహాంభోధౌవిశ్వం నామ వికల్పనా*
అతిశాంతో నిరాకార ఏతదేవాహమాస్థితః

అనంత–మహా–అంభోధౌ మయి విశ్వం నామ వికల్పనా, అతి–శాంతః నిరాకారః అహం ఏతత్ ఏవ ఆస్థితః

'నేను' అను అంతులేని–మహా–సముద్రమునందు – విశ్వము అనునది ఒక ఊహాయే. అతిశాంతము, నిరాకారము అయిన నేను – అట్లే (ఆ భావమునందు) స్థిరముగా ఉన్నాను.

7.4 *నాత్మా భావేషు నో భావః తత్రానంతే నిరంజనే*
ఇత్యసక్తోఽస్పృహః శాంతః ఏతదేవాహమాస్థితః

ఆత్మా భావేషు న, అనంతే నిరంజనే తత్ర భావః న, ఇతి అహం అసక్తః అస్పృహః శాంతః ఏతత్ ఏవ ఆస్థితః

ఆత్మ భావముల (బాహ్య వస్తువులు, మనసులో అనుభవములు) యందు లేదు. అనంతమైన, నిర్మలమైన ఆ స్వరూపమునందు వస్తువులు లేవు — అని (తెలిసి) నేను ఆసక్తి, కోరికలు వదలి, శాంతుడనై అట్లే (ఆ భావమునందు) స్థిరముగా ఉన్నాను.

7.5 *అహో చిన్మాత్రమేవాహం ఇంద్రజాలోపమం జగత్*

అతో మమ కథం కుత్ర హేయోపాదేయకల్పనా

అహో, అహం చిత్ మాత్రం ఏవ, జగత్ ఇంద్రజాల ఉపమం, అతః మమ హేయ–ఉపాదేయ–కల్పనా కథం కుత్ర (భవతి)

ఆహా! నేను చైతన్యము మాత్రమేను. జగత్తు గారడీ వంటిది. ఇక, నాకు విడువలసినది–పూనతగినది అను భావము ఎట్లు, ఎక్కడ కలుగును?

అధ్యాయము 8

అష్టావక్ర ఉవాచ

8.1 *తదా బంధో యదా చిత్తం కించిత్ వాంఛతి శోచతి*
కించిన్ముంచతి గృహ్ణాతి కించిత్ హృష్యతి కుప్యతి

యదా చిత్తం కించిత్ వాంఛతి శోచతి, కించిత్ ముంచతి గృహ్ణాతి, కించిత్ హృష్యతి కుప్యతి తదా బంధః

చిత్తము ఎప్పుడు కొంచెమైనను కోరునో, దుఃఖించునో, కొంచెమైనను విడుచునో, పట్టుకొనునో, కొంచెమైనను సంతోషించునో, కోపించునో — అప్పుడు బంధము.

8.2 *తదా ముక్తిర్యదా చిత్తం న వాంఛతి న శోచతి*
న ముంచతి న గృహ్ణాతి న హృష్యతి న కుప్యతి

యదా చిత్తం న వాంఛతి న శోచతి, న ముంచతి న గృహ్ణాతి, న హృష్యతి న కుప్యతి తదా ముక్తిః

చిత్తము ఎప్పుడు కొంచెమైనను కోరదో, దుఃఖించదో, కొంచెమైనను విడువదో, పట్టుకొనదో, కొంచెమైనను సంతోషించదో, కోపించదో — అప్పుడు మోక్షము.

8.3 *తదా బంధో యదా చిత్తం సక్తం కాస్వపి దృష్టిషు*
తదా మోక్షో యదా చిత్తం అసక్తం సర్వదృష్టిషు

యదా చిత్తం కాసు–అపి దృష్టిషు సక్తం తదా బంధః, యదా చిత్తం సర్వదృష్టిషు అసక్తం తదా మోక్షః

చిత్తము ఎప్పుడు దృశ్యవిషయములందు తగులుకొనునో – అప్పుడు బంధము. చిత్తము ఎప్పుడు సమస్త దృశ్యవిషయములను పట్టించుకొనక ఉండునో – అప్పుడు మోక్షము.

8.4 *యదా నాహం తదా మోక్షో యదాహం బంధనం తదా*
మత్వేతి హేలయా కించిత్ మా గృహాణ విముంచ మా

యదా న–అహం తదా మోక్షః యదా అహం తదా బంధనం, ఇతి మత్వా హేలయా కించిత్ మా గృహాణ మా విముంచ.

అహంకారము లేనిచో – అప్పుడు మోక్షము. అహంకారము ఉన్నచో — అప్పుడు బంధము. ఇది నిశ్చయించి — విలాసముగా – దేనినీ పట్టుకొనక, వదలక ఉండుము.

అధ్యాయము 9

అష్టావక్ర ఉవాచ

9.1 *కృతాకృతే చ ద్వంద్వాని కదా శాంతాని కస్య వా*
ఏవం జ్ఞాత్వేహ నిర్వేదాత్ భవ త్యాగపరోఽవ్రతీ

కృత–అకృతే చ ద్వంద్వాని కదా కస్య వా శాంతాని, ఏవం జ్ఞాత్వా ఇహ నిర్వేదాత్ త్యాగపరః అవ్రతీ భవ.

చేసినది–చేయనిది, అట్లే ఇతర జంటలు (సుఖ–దుఃఖములు మొదలగు ద్వంద్వములు) – ఎప్పుడైనను, ఎవనికైనను ఆగినవా? ఇది తెలిసి (అన్నిటి ఎడ) విరక్తుడవై, 'వదలుకొనుట'ను అభ్యసించుచు, దేనియందును పట్టుదల లేకుండా ఉండుము.

9.2 *కస్యాపి తాత ధన్యస్య లోకచేష్టావలోకనాత్*
జీవితేచ్ఛా బుభుక్షా చ బుభుత్సోపశమం గతాః

తాత కస్య–అపి ధన్యస్య లోక–చేష్టా–అవలోకనాత్ జీవిత–ఇచ్ఛా బుభుక్షా చ బుభుత్సా ఉపశమం గతాః

నాయనా! ఒకానొక (చాలా అరుదైన) ధన్యునకే లోకము–పోకడ తెలియుటచే – జీవించు కోరిక, (విషయములను) అనుభవించు కోరిక, తెలిసికొను కోరిక – ఆరిపోవుచున్నవి.

9.3 *అనిత్యం సర్వమేవేదం తాపత్రితయదూషితమ్*
అసారం నిందితం హేయమితి నిశ్చిత్య శామ్యతి

ఇదం సర్వం అనిత్యం తాప–త్రితయ–దూషితమ్ అసారం నిందితం హేయం ఏవ ఇతి నిశ్చిత్య (జ్ఞానీ) శామ్యతి

ఈ సర్వము నిలిచిఉండనిది, మూడు రకముల (ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక) బాధలతో అసహ్యమైనది, సారము లేనిది, నిందించతగినది, వదలతగినది — ఇట్లు నిశ్చయించుకొని (జ్ఞాని) ఆగిపోవుచున్నాడు.

9.4 *కోఽసౌ కాలో వయః కిం వా యత్ర ద్వంద్వాని నో నృణాం*
తాన్యుపేక్ష్య యథాప్రాప్తవర్తీ సిద్ధిమవాప్నుయాత్

నృణాం ద్వంద్వాని యత్ర నో కః అసౌ కాలః, వయః కిం వా, తాని ఉపేక్ష్య యథా–ప్రాప్త–వర్తీ సిద్ధిం అవాప్నుయాత్

జనులకు జంటలు (సుఖ–దుఃఖములు మొదలగు ద్వంద్వములు) లేకుండాపోయిన సమయమేది? వయస్సేది? (ఉండవు). (కనుక) వానిని పట్టించుకొనక – తమంతట వచ్చినవానిని (పరిస్థితులకు తగినట్లు) చేయువాడు సఫలత పొందుచున్నాడు.

9.5 *నానా మతం మహర్షీణాం సాధూనాం యోగినాం తథా*
దృష్ట్వా నిర్వేదమాపన్నః కో న శామ్యతి మానవః

మహర్షీణాం తథా సాధూనాం యోగినాం నానా మతం దృష్ట్వా నిర్వేదం ఆపన్నః కః మానవః న శామ్యతి

మహర్షుల, అట్లే సాధువుల, యోగుల అభిప్రాయములు పలు రకములుగా ఉన్నవని చూచి – (ఏది చేయవలెనో తెలియక) ఏ మానవుడు విసుగుచెంది ఊరకుండడు?

9.6 *కృత్వా మూర్తిపరిజ్ఞానం చైతన్యస్య న కిం గురుః*
నిర్వేదసమతాయుక్త్యా యస్తారయతి సంసృతేః

నిర్వేద–సమతా–యుక్త్యా చైతన్యస్య మూర్తిపరిజ్ఞానం కృత్వా యః సంసృతేః తారయతి (సః) కిం గురుః న

వైరాగ్యము, సమత్వము, యుక్తి (హేతువాదము) — వీటిచే చైతన్యము (ఆత్మ) యొక్క చక్కటి జ్ఞానమును కలిగించి – (జీవులను) సంసార చక్రమునుండి తప్పించువాడు గురువే కదా? (మహర్షులు. సాధువులు, యోగుల అభిప్రాయములు కావు అని – క్రిందటి శ్లోకముతో అన్వయము).

9.7 *పశ్య భూతవికారాంస్త్వం భూతమాత్రాన్ యథార్థతః*
తత్ క్షణాద్బంధనిర్ముక్తః స్వరూపస్థో భవిష్యసి

త్వం భూతవికారాన్ యథార్థతః భూతమాత్రాన్ పశ్య, తత్ క్షణాత్ బంధ–నిర్ముక్తః స్వరూపస్థః భవిష్యసి

నీవు భూతముల వికారముల (మార్పుల) నన్నిటిని – అవి వాస్తవముగా భూతములవి మాత్రమే (ఆత్మవి కావు) – అని చూడుము. వెంటనే బంధములు పోయినవాడవై స్వరూపమునందు ఉండకలవు.

9.8 *వాసనా ఏవ సంసార ఇతి సర్వా విముంచ తాః*
తత్త్యాగో వాసనాత్యాగాత్ స్థితిరద్య యథా తథా

వాసనాః ఏవ సంసారః ఇతి తాః సర్వాః విముంచ, వాసనాత్యాగాత్ తత్ త్యాగః అద్య యథా–తథా స్థితిః

వాసనలే (కోరికలు, లోన దాగిఉన్న అభిప్రాయములు) సంసారము – అని (గుర్తించి) వానిని అన్నిటినీ పూర్తిగా విడువుము. వాసనలను త్యాగముచేసిన – దాని (సంసారముయొక్క) త్యాగము చేసినట్లగును. ఇక, ఉన్నదున్నట్లుగా (ఊరక) ఉండుటయే.

అధ్యాయము 10

అష్టావక్ర ఉవాచ

10.1 *విహాయ వైరిణం కామం అర్థం చానర్థసంకులం*
ధర్మమప్యేతయోర్హేతుం సర్వత్రానాదరం కురు

వైరిణం కామం, అనర్థ–సంకులం అర్థం చ, ఏతయోః హేతుం ధర్మం అపి విహాయ సర్వత్ర అనాదరం కురు

శత్రువైన కామమును, అనర్థములకు మూలమైన అర్థమును (సంపదను), అట్లే ఈ రెంటికినీ మూలమైన ధర్మమును వదలి — ఎల్లెడల నిర్లక్ష్యము చేయుము.

10.2 *స్వప్నేంద్రజాలవత్ పశ్య దినాని త్రీణి పంచ వా*
మిత్రక్షేత్రధనాగారదారదాయాదిసంపదః

త్రీణి పంచ వా దినాని (స్థాయిన్యః) మిత్ర–క్షేత్ర–ధనాగార–దార–దాయాది–సంపదః స్వప్న–ఇంద్రజాల–వత్ పశ్య

మూడు–నాలుగు రోజుల మిత్రులు, భూములు, డబ్బు–పెట్టెలు, భార్య, బంధువులు మొదలైన సంపదలను – కల, గారడీల వలె చూడుము.

10.3 *యత్ర యత్ర భవేత్తృష్ణా సంసారం విద్ధి తత్ర వై*
ప్రౌఢవైరాగ్యమాశ్రిత్య వీతతృష్ణః సుఖీ భవ

యత్ర యత్ర తృష్ణా భవేత్ తత్ర వై సంసారం విద్ధి. ప్రౌఢ–వైరాగ్యం ఆశ్రిత్య వీత–తృష్ణః సుఖీ భవ

ఎక్కడెక్కడ కోరిక ఉన్నదో, అక్కడ ప్రాపంచిక బంధము ఉన్నట్లే! తీవ్రవైరాగ్యమును ఆశ్రయించి, కోరికలను విడిచి సుఖముగా ఉండుము.

10.4 *తృష్ణామాత్రాత్మకో బంధః తన్నాశో మోక్ష ఉచ్యతే*
భవాసంసక్తిమాత్రేణ ప్రాప్తితుష్టిర్ముహుర్ముహుః

తృష్ణా–మాత్ర–ఆత్మకః బంధః, తత్ నాశః మోక్షః ఉచ్యతే, భవ–అసంసక్తి–మాత్రేణ ముహుః–ముహుః ప్రాప్తి–తుష్టిః

కోరికలే బంధమునకు స్వరూపము. దాని (కోరిక) నాశమే మోక్షము. ప్రపంచమునందు ఆసక్తిలేకుండినంత మాత్రముచేత — (అన్నిటినీ) 'పొందిన–తృప్తి' ఊరి ఊరి వచ్చుచున్నది.

10.5 *త్వమేకశ్చేతనః శుద్ధో జడం విశ్వమసత్తథా*
అవిద్యాపి న కించిత్సా కా బుభుత్సా తథాపి తే

త్వం ఏకః శుద్ధః చేతనః తథా విశ్వం జడం అసత్, అవిద్యా అపి కించిత్ న, తథా–అపి తే సా బుభుత్సా కా

నీవు – ఒక్కటైన శుద్ధచైతన్యము; అట్లే, విశ్వము – జడము, అసత్యము. అవిద్య అనునది – ఆసలే లేదు. అయినను, నీకు (ఏదో) తెలిసికొనవలెనను కోరిక ఏల?

10.6 *రాజ్యం సుతాః కలత్రాణి శరీరాణి సుఖాని చ*
సంసక్తస్యాపి నష్టాని తవ జన్మని జన్మని

రాజ్యం సుతాః కలత్రాణి శరీరాణి సుఖాని చ సంసక్తస్య–అపి తవ జన్మని జన్మని నష్టాని

రాజ్యము, సంతానము, భార్యలు, శరీరములు, సుఖములు – వీనియందు ఎంతో ప్రీతితో ఉన్నను, జన్మజన్మలయందు నీకు (అవి) నశించియేపోయినవి.

10.7 *అలమర్థేన కామేన సుకృతేనాపి కర్మణా*
ఏభ్యః సంసారకాంతారే న విశ్రాంతమభూన్మనః

అర్థేన, కామేన, సుకృతేన–అపి–కర్మణా అలం, ఏభ్యః సంసార–కాంతారే మనః విశ్రాంతం న అభూత్

సంపదలు, కోరికలు, అట్లే పుణ్యకర్మలు – చాలు. వీనిచే మనస్సు సంసార–అరణ్యమునందు విశ్రాంతిని పొందలేకపోయినది.

10.8 *కృతం న కతి జన్మాని కాయేన మనసా గిరా*
దుఃఖమాయాసదం కర్మ తదద్యాప్యుపరమ్యతామ్

కాయేన మనసా గిరా దుఃఖం ఆయాసదం కర్మ కతి జన్మాని న కృతం, తత్ అద్య–అపి ఉపరమ్యతామ్

శరీరము, మనస్సు, వాక్కులచే – దుఃఖమును, ఆయాసమును కలిగించెడి పనులు ఎన్ని జన్మములందు చేయలేదు? (వానినుండి) ఇప్పుడైనను వెనుతిరుగుము.

అధ్యాయము 11

అష్టావక్ర ఉవాచ

11.1 *భావాభావవికారశ్చ స్వభావాదితి నిశ్చయీ*
నిర్వికారో గతక్లేశః సుఖేనైవోపశామ్యతి

భావ–అభావ–వికారః చ స్వభావాత్ ఇతి నిశ్చయీ, నిర్వికారః గతక్లేశః సుఖేన–ఏవ ఉపశామ్యతి

ఉండుట, ఉండకపోవుట, మార్పు చెందుట — అను (భౌతిక, మానసిక) అనుభవములు స్వభావము (ప్రకృతి) వలన కలుగుచున్నవి, (ఆత్మకు అవి లేవు) — అని

నిశ్చయించుకొనినవాడు — మనో–వికారములు లేక, కష్టముల గట్టెక్కినవాడై, సుఖముగా ఉపశమించుచున్నాడు (శాంతిని పొందుచున్నాడు).

11.2 *ఈశ్వరః సర్వనిర్మాతా నేహాన్య ఇతి నిశ్చయీ*
అంతర్గలితసర్వాశః శాంతః క్వాపి న సజ్జతే
ఈశ్వరః సర్వ–నిర్మాతా న–ఇహ–అన్య ఇతి నిశ్చయీ అంతః–గలిత–సర్వాశః శాంతః క్వా–అపి న సజ్జతే

ఈశ్వరుడే సమస్తమును సృష్టించినవాడు, మరొకడు కాడు. (కనుక నేను తలచినట్లు జరగదు.) — అని నిశ్చయించుకొనినవాడు – లోన ఎల్ల కోర్కెలు పోయినవాడై, శాంతుడై దేనియందును తగులుకొనడు.

11.3 *ఆపదః సంపదః కాలే దైవాదేవేతి నిశ్చయీ*
తృప్తః స్వస్థేంద్రియో నిత్యం న వాంఛతి న శోచతి
ఆపదః సంపదః కాలే దైవాత్ ఏవ ఇతి నిశ్చయీ నిత్యం తృప్తః స్వస్థేంద్రియః న వాంఛతి న శోచతి

ఆపదలు, సంపదలు ఆయా సమయములలో దైవము (ప్రారబ్ధము, విధి, అదృష్టము) వలననే కలుగుచున్నవి – అని నిశ్చయించుకొనినవాడు నిత్యము తృప్తుడై ఉండును. ఇంద్రియములు హాయిగా ఉండును. (దేనినీ) కోరడు, (దేనికీ) శోకింపడు.

11.4 *సుఖదుఃఖే జన్మమృత్యూ దైవాదేవేతి నిశ్చయీ*
సాధ్యాదర్శీ నిరాయాసః కుర్వన్నపి న లిప్యతే
సుఖ–దుఃఖే జన్మ–మృత్యూ దైవాత్ ఏవ ఇతి నిశ్చయీ, సాధ్య–అదర్శీ కుర్వన్ అపి నిరాయాసః న లిప్యతే

సుఖదుఃఖములు, జననమరణములు దైవము (ప్రారబ్ధము, విధి, అదృష్టము) వలననే కలుగుచున్నవి – అని నిశ్చయించుకొనినవాడు – సాధింపవలసినది ఏమియు కనపడకుండుటచే – (ప్రారబ్ధమువలన) చేయుచున్నను – శ్రమలేక, దేనికిని అంటుకొనక ఉండును.

11.5 *చింతయా జాయతే దుఃఖం నాన్యథేహేతి నిశ్చయీ*
తయా హీనః సుఖీ శాంతః సర్వత్ర గలితస్పృహః
ఇహ దుఃఖం చింతయా జాయతే న–అన్యథా ఇతి నిశ్చయీ తయా–హీనః సుఖీ శాంతః సర్వత్ర గలిత–స్పృహః

దుఃఖమంతయు చింతించుట (మరల మరల అనుకొనుట) వలననే కలుగుచున్నది, మరొక విధముగా కాదు – అని నిశ్చయించుకొనినవాడు – అది (చింత) లేనివాడై, సుఖియై, శాంతుడై, దేనియందును ఆసక్తిలేక ఉండును.

11.6 *నాహం దేహో న మే దేహో బోధోఽహమితి నిశ్చయీ*

కైవల్యమివ సంప్రాప్తో న స్మరత్యకృతం కృతమ్

అహం దేహః న, దేహః మే న, అహం బోధః – ఇతి నిశ్చయీ కైవల్యం సంప్రాప్తః ఇవ (భవతి) అకృతం కృతమ్ న స్మరతి

నేను దేహము కాదు, దేహము నాదిన్నీ కాదు, నేను తెలివి రూపమునే– అని నిశ్చయించుకొనినవాడు – కైవల్యమును (రెండవదిలేని స్థితిని) పొందినవానివలె ఉండును. చేసినదానిని, చేయనిదానిని – మరల తలచడు.

11.7 *ఆబ్రహ్మస్తంబపర్యంతం అమహమేవేతి నిశ్చయీ*

నిర్వికల్పః శుచిః శాంతః ప్రాప్తాప్రాప్తవినిర్వృతః

ఆ–బ్రహ్మ–స్తంబ–పర్యంతం అహం ఏవ ఇతి నిశ్చయీ నిర్వికల్పః శుచిః శాంతః ప్రాప్త–అప్రాప్త–వినిర్వృతః

బ్రహ్మదేవుని మొదలు గడ్డిపోచవరకు నేనే (శుద్ధచైతన్యము) – అని నిశ్చయించుకొనినవాడు – తికమక లేనివాడై, నిర్మలమైన మనసు కలవాడై, శాంతుడై, 'పొందినది–పొందనిది' గురించి ఆలోచన–లేనివాడై ఉండును.

11.8 *నానాశ్చర్యమిదం విశ్వం న కించిదితి నిశ్చయీ*

నిర్వాసనః స్ఫూర్తిమాత్రో న కించిదివ శామ్యతి

నానా–ఆశ్చర్యం ఇదం విశ్వం న కించిత్ ఇతి నిశ్చయీ నిర్వాసనః స్ఫూర్తి–మాత్రః న కించిత్ ఇవ శామ్యతి

బహు ఆశ్చర్యములతో నిండిన ఈ విశ్వము కొంచెమున్నూ (వాస్తవముగా) లేదని నిశ్చయించుకొనినవాడు – వాసనలు (కోరికలు, లోన దాగిఉన్న అభిప్రాయములు) లేనివాడై, చైతన్య–అనుభవము మాత్రము కలవాడై, ఏమియు కానట్లుగా ఆగిపోవుచున్నాడు.

అధ్యాయము 12

జనక ఉవాచ

12.1 *కాయకృత్యాఽసహః పూర్వం తతో వాగ్విస్తరాఽసహః*

అథ చింతాఽసహస్తస్మాత్ ఏవమేవాహమాస్థితః

పూర్వం కాయ–కృత్య–అసహః, తతః వాక్–విస్తరా–అసహః, అథ చింతా–అసహః (భూత్వా), తస్మాత్ ఏవం ఏవ అహం ఆస్థితః

మొదట శారీరిక కర్మలయందు విసుగు, పిదప ఎక్కువగా మాట్లాడుటయందు విసుగు, తరువాత ఆలోచించుటయందును విసుగు – చెందినవాడనై నేను ఈ విధముగనే (ఊరక) ఉన్నాను.

12.2 *ప్రీత్యభావేన శబ్దాదేః అదృశ్యత్వేన చాత్మనః*
విక్షేపైకాగ్రహృదయ ఏవమేవాహమాస్థితః

శబ్దాదేః ప్రీతి–అభావేన. ఆత్మనః అదృశ్యత్వేన చ, విక్షేప–ఏకాగ్ర–హృదయః, ఏవం ఏవ అహం ఆస్థితః

శబ్దము మొదలైన బాహ్యవిషయములయందు ప్రీతి లేనందునను (విషయ–ధ్యానము అవసరము లేదు), ఆత్మ కనబడని వస్తువైనందునను (ఆత్మ–ధ్యానము కుదరదు) – విక్షేపములను (మనసు చలనములను) వదలి, (ఆత్మయందు) ఏకాగ్రత కలిగిన మనసుతో – నేను ఈ విధముగనే (ఊరక) ఉన్నాను.

12.3 సమాధ్యాసాదివిక్షిప్తౌ వ్యవహారః సమాధయే
ఏవం విలోక్య నియమం ఏవమేవాహమాస్థితః

సమ–అధ్యాస–ఆది విక్షిప్తౌ సమాధయే వ్యవహారః నియమం ఏవం విలోక్య ఏవం ఏవ అహం ఆస్థితః

అధ్యాసవలన కలుగు విక్షేపములు ఉన్నపుడు – (పొరపాటుగా గ్రహించుటవలన కలుగు మనసు చాంచల్యమును అరికట్టుటకై) సమాధికొరకు ప్రయత్నము (ఉండవచ్చును). అట్టి పద్ధతిని తెలిసి – (విక్షేపము లేని ఎడ సమాధి అభ్యాసము అవసరము లేదు కనుక) – నేను ఈ విధముగనే (ఊరక) ఉన్నాను.

12.4 *హేయోపాదేయవిరహాత్ ఏవం హర్షవిషాదయోః*
అభావాదద్య హే బ్రహ్మన్ ఏవమేవాహమాస్థితః

హే బ్రహ్మన్ హేయ–ఉపాదేయ–విరహాత్ ఏవం హర్ష–విషాదయోః అభావాత్ అద్య ఏవం ఏవ అహం ఆస్థితః

ఓ భగవంతుడా! విడుచుట–గ్రహించుట లేకపోవుటవలన, అట్లే సంతోషము–దుఃఖము అనునవి ఉండకపోవుటవలన – ఇప్పుడు నేను ఈ విధముగనే (ఊరక) ఉన్నాను.

12.5 *ఆశ్రమానాశ్రమం ధ్యానం చిత్తస్వీకృతవర్జనం*
వికల్పం మమ వీక్ష్యైతైః ఏవమేవాహమాస్థితః

ఆశ్రమ–అనాశ్రమం ధ్యానం చిత్త–స్వీకృత–వర్జనం ఏతైః మమ వికల్పం వీక్ష్య ఏవం ఏవ అహం ఆస్థితః

ఆశ్రమ–అనాశ్రమముల విషయము, ధ్యానము, మనసుతో దేనినైనా గ్రహించుట–విడుచుట – (ఇవి అన్నియు) నాకు చికాకు కలిగించునవియే అని తెలిసి – నేను ఈ విధముగనే (ఊరక) ఉన్నాను.

12.6 *కర్మానుష్ఠానమజ్ఞానాత్ యథైవోపరమస్తథా*
బుధ్వా సమ్యగిదం తత్త్వం ఏవమేవాహమాస్థితః

యథా కర్మ–అనుష్ఠానం తథా ఏవ ఉపరమః అజ్ఞానాత్ (భవతి), ఇదం తత్త్వం సమ్యక్ బుధ్వా ఏవం ఏవ అహం ఆస్థితః

కర్మానుష్టానము ఎట్లు అజ్ఞానమువలననో, (కర్మనుండి) వెనుతిరుగుటయు అట్లే (అజ్ఞానము వలననే). ఈ యథార్థమును చక్కగా ఎరిగి – నేను ఈ విధముగనే (ఊరక) ఉన్నాను.

12.7 *అచింత్యం చింత్యమానోఽపి చింతారూపం భజత్యసౌ*
త్యక్త్వా తద్భావనం తస్మాత్ ఏవమేవాహమాస్థితః

అచింత్యం చింత్యమానః–అపి అసౌ చిన్తా–రూపం భజతి త్యక్త్వా తద్భావనం తస్మాత్ ఏవం ఏవ అహం ఆస్థితః

ధ్యానించుటకు వీలులేనిదానిని (ఆత్మను) ధ్యానించువాడు – మనోరూపమునే ధ్యానించుచున్నాడు. కనుక దానిని (ఆ ధ్యానమును) విడిచి, ఈ విధముగనే నేను (ఊరక) ఉన్నాను.

12.8 *ఏవమేవ కృతం యేన స కృతార్థో భవేదసౌ*
ఏవమేవ స్వభావో యః స కృతార్థో భవేదసౌ

యేన ఏవం ఏవ కృతం సః అసౌ కృతార్థః భవేత్, యః ఏవం ఏవ స్వభావః అసౌ సః కృతార్థః భవేత్

ఈ విధముగా చేసినవాడు కృతార్థుడగున్నాడు – (సాధన). ఇదియే స్వభావముగా కలవాడు కృతార్థుడగుచున్నాడు – (సిద్ధి).

అధ్యాయము 13

జనక ఉవాచ

13.1 *అకించనభవం స్వాస్థ్యం కౌపీనత్వేఽపి దుర్లభమ్*
త్యాగాదానే విహాయాస్మాత్ అహమాసే యథాసుఖం

అకించన–భవం స్వాస్థ్యం కౌపీనత్వే అపి దుర్లభమ్, అస్మాత్ అహం త్యాగ–ఆదానే విహాయ యథా–సుఖమ్ ఆసే

'ఏ కొంచెమును లేకుండుట' (అనునది) కలిగించు హాయి – గోచి మాత్రమే (దానిపై అభిమానము) ఉన్నను – దొరకదు. కనుక, నేను – 'విడుచుట–గ్రహించుట' వదలి ఎట్లున్న సుఖమో అట్లు (హాయిగా) ఉంటున్నాను.

13.2 *కుత్రాపి ఖేదః కాయస్య జిహ్వా కుత్రాపి ఖిద్యతే*
మనః కుత్రాపి తత్త్యక్త్వా పురుషార్థే స్థితః సుఖం

కుత్ర–అపి కాయస్య ఖేదః, కుత్ర–అపి జిహ్వా ఖిద్యతే, మనః కుత్ర–అపి (ఖిద్యతే) తత్ త్యక్త్వా (అహం) పురుషార్థే సుఖం స్థితః

ఒక్కొక్కచో దేహమునకు (పనులవలన) బాధ కలుగుచున్నది. ఒక్కొక్కచో నాలుక (మాట్లాడుటవలన) బాధ పడుచున్నది. ఒక్కొక్కచో మనసు (ఆలోచించుటవలన) బాధ పడుచున్నది. (కనుక) వానిని వదలి పరమప్రయోజనము (మోక్షము) నందు సుఖముగా ఉంటున్నాను.

13.3 *కృతం కిమపి నైవ స్యాత్ ఇతి సంచింత్య తత్త్వతః*
యదా యత్కర్తుమాయాతి తత్కృత్వాఽఽ సే యథాసుఖమ్

కృతం కిం అపి నైవ స్యాత్ ఇతి తత్త్వతః సంచింత్య యదా యత్కర్తుం ఆయాతి తత్కృత్వా యథా–సుఖం ఆసే

యథార్థముగా 'చేయబడినది' యేమియును లేదు — అని చక్కగా విచారించి, ఎప్పటికేది చేయవలసివచ్చునో దానిని చేసి, నేను – ఎట్లున్న సుఖమో అట్లు (హాయిగా) ఉంటున్నాను.

13.4 *కర్మనైష్కర్మ్యనిర్బంధభావా దేహస్థయోగినః*
సంయోగాయోగవిరహాత్ అహమాసే యథాసుఖమ్

కర్మ–నైష్కర్మ్య–నిర్బంధ–భావాః దేహస్థ–యోగినః (భవంతి), సంయోగ–అయోగ–విరహాత్ అహం యథా–సుఖం ఆసే

చేయుట–చేయకపోవుట–చేయవలసివచ్చుట – అను భావములు దేహాభిమానము కల యోగికే (ఉండును). (దేహముతో, పనులతో, లోకముతో) కూడుట–విడుచుట అనునవి లేని (ఆత్మస్వరూపుడనైన) నేను – ఎట్లున్న సుఖమో అట్లు (హాయిగా) ఉంటున్నాను.

13.5 *అర్థానర్థౌ న మే స్థిత్యా గత్యా న శయనేన వా*
తిష్ఠన్ గచ్ఛన్ స్వపన్ తస్మాత్ అహమాసే యథాసుఖం

మే స్థిత్యా గత్యా అర్థ-అనర్థౌ న, శయనేన వా (అర్థ-అనర్థౌ) న, తిష్ఠన్ గచ్ఛన్ స్వపన్ తస్మాత్ అహం యథా-సుఖం ఆసే

నాకు ఉండుటవలన కాని, పోవుటవలన కాని, అట్లే పరుండుటవలన కాని – లాభనష్టములు లేవు. (కనుక) ఉండుచు, పోవుచు, పరుండుచు — నేను, ఎట్లున్న సుఖమో అట్లు (హాయిగా) ఉంటున్నాను.

13.6 *స్వపతో నాస్తి మే హానిః సిద్ధిర్యత్నవతో న వా*
నాశోల్లాసౌ విహాయాస్మాత్ అహమాసే యథాసుఖం

స్వపతః మే హానిః నాస్తి యత్నవతః సిద్ధిః న వా (అస్తి), అస్మాత్ నాశ-ఉల్లాసౌ విహాయ అహం యథా-సుఖం ఆసే

నిద్రించుటచే నాకు హాని లేదు. ప్రయత్నించి (పనులు) చేయుటచే ప్రయోజనమున్నూ లేదు. కనుక, నేను – ఎట్లున్న సుఖమో అట్లు (హాయిగా) ఉంటున్నాను.

13.7 *సుఖాదిరూపానియమం భావేష్వాలోక్య భూరిశః*
శుభాశుభే విహాయాస్మాత్ అహమాసే యథాసుఖం

భావేషు సుఖ-ఆది-రూప-అనియమం భూరిశః ఆలోక్య, అస్మాత్ శుభ-అశుభే విహాయ అహం యథా-సుఖమ్ ఆసే

లోకవ్యవహారమునందు సుఖము-మొదలైన-ఫలములు – ఒక నియమమునకు లోబడుటలేదని (పనికి తగిన ఫలము కలుగును అను నమ్మకము లేదని) బాగుగా గ్రహించినందువలన — శుభ-అశుభములను (ఆ భావములను) విడిచి, నేను – ఎట్లున్న సుఖమో అట్లు (హాయిగా) ఉంటున్నాను.

అధ్యాయము 14

జనక ఉవాచ

14.1 *ప్రకృత్యా శూన్యచిత్తో యః ప్రమాదాద్భావభావనః*
నిద్రితో బోధిత ఇవ క్షీణసంస్మరణో హి సః

యః ప్రకృత్యా శూన్య-చిత్తః సః ప్రమాదాత్ భావ-భావనః (అపి) నిద్రితః బోధితః ఇవ క్షీణ-సంస్మరణః హి

(జీవన్ముక్తుడు) స్వభావముగనే శూన్యచిత్తము కలవాడు – పొరపాటున ప్రాపంచిక భావనలను పొందినను, మంచి నిద్ర నుండి-మేల్కొపబడినవానివలె – వానిని (ఆ భావనలను) పట్టించుకొనకయే ఉండును.

14.2 *క్వ ధనాని క్వ మిత్రాణి క్వ మే విషయదస్యవః*
క్వ శాస్త్రం క్వ చ విజ్ఞానం యదా మే గలితా స్పృహా

యదా మే స్పృహా గలితా, (తదా) మే ధనాని క్వ, మిత్రాణి క్వ, విషయ–దస్యవః క్వ, శాస్త్రం క్వ, చ విజ్ఞానం క్వ

నాకు (ప్రపంచమునందు) ఆసక్తి పోయినప్పుడు ధనములెక్కడ? మిత్రులెక్కడ? విషయములు అను దొంగలెక్కడ? శాస్త్రమెక్కడ? విజ్ఞానమెక్కడ?

14.3 *విజ్ఞాతే సాక్షిపురుషే పరమాత్మని చేశ్వరే*
నైరాశ్యే బంధమోక్షే చ న చింతా ముక్తయే మమ

సాక్షి–పురుషే పరమాత్మని చ ఈశ్వరే విజ్ఞాతే (సతి) బంధ–మోక్షే చ నైరాశ్యే (సతి) మమ ముక్తయే చింతా న

సాక్షి పురుషుడు, పరమాత్మ, ఈశ్వరుడు (అని చెప్పబడునది) – తెలియబడగా, 'బంధమునుండి మోక్షము' అను ఇచ్ఛ నశించగా — నాకు, ముక్తికొరకై దిగులు లేదు.

14.4 *అంతర్వికల్పశూన్యస్య బహిః స్వచ్ఛందచారిణః*
భ్రాంతస్యేవ దశాస్తాస్తాః తాదృశా ఏవ జానతే

అంతః–వికల్ప–శూన్యస్య బహిః స్వచ్ఛందచారిణః భ్రాంతస్య–ఇవ దశాః తాః తాః తాదృశాః ఏవ జానతే

లోన వికల్పములు (ఘర్షణ కలిగించు చలనములు) శూన్యము కాగా, బాహ్యమున స్వేచ్ఛగా, పిచ్చివానివలె – వ్యవహరించువాని స్థితులను – అట్టివారే గ్రహించకలుగుదురు.

అధ్యాయము 15

అష్టావక్ర ఉవాచ

15.1 *యథాతథోపదేశేన కృతార్థః సత్త్వబుద్ధిమాన్*
ఆజీవమపి జిజ్ఞాసుః పరస్తత్ర విముహ్యతి

సత్త్వబుద్ధిమాన్ యథా–తథా–ఉపదేశేన కృతార్థః (భవతి), ఆజీవం అపి జిజ్ఞాసుః పరః–తత్ర విముహ్యతి

సత్వబుద్ధికలవాడు ఏదో విధముగా యథార్థపు–ఉపదేశమును పొంది ఫలితమును అనుభవించుచున్నాడు. ఇతరుడు (సత్వబుద్ధి లేనివాడు) జీవితమంతయు తెలియు–ప్రయత్నములోనే ఉన్నను పొరపాటుపడును.

15.2 *మోక్షో విషయవైరస్యం బంధో వైషయికో రసః*
ఏతావదేవ విజ్ఞానం యథేచ్ఛసి తథా కురు

మోక్షః విషయ–వైరస్యం, బంధః వైషయికః రసః, విజ్ఞానం ఏతావత్ ఏవ, యథా–ఇచ్ఛసి తథా కురు

మోక్షమనగా విషయములయందు రుచి పోవుట. బంధమనగా విషయములయందు రుచి కలిగిఉండుట. విజ్ఞానము ఇంతే. (ఇక నీ) ఇచ్ఛ–వచ్చినట్లు చేయుము.

15.3 *వాగ్మిప్రాజ్ఞమహోద్యోగం జనం మూకజడాలసం*
కరోతి తత్త్వబోధోఽయం అతస్త్యక్తో బుభుక్షుభిః

తత్త్వబోధః వాగ్మి–ప్రాజ్ఞ–మహా–ఉద్యోగం జనం మూక–జడ–అలసం కరోతి, అతః అయం బుభుక్షుభిః త్యక్తః

యథార్థబోధ – ఎక్కువగా మాట్లాడువానిని మూగవానిగను, తెలివికలవానిని మూఢునిగను, గొప్ప వ్యవహారముల చేయకలవానిని సోమరిగను — మార్చివేయును! కనుక, (ప్రపంచమును) అనుభవించు–కోరిక–కలవారు – దానిని (తత్త్వబోధను) వదలవలెను!

15.4 *న త్వం దేహో న తే దేహో భోక్తా కర్తా న వా భవాన్*
చిద్రూపోఽసి సదా సాక్షీ నిరపేక్షః సుఖం చర

త్వం దేహః న, దేహః తే న, భవాన్ భోక్తా కర్తా వా న, చిద్రూపః సదా సాక్షీ నిరపేక్షః అసి సుఖం చర

నీవు దేహము కాదు. దేహము నీదిన్నీ కాదు. (నీవు) భోక్తవు, కర్తవు కావు; చైతన్య రూపము, ఎల్లపుడూ సాక్షి, కోరికలు లేనివాడవు. సుఖముగా వ్యవహరించుము.

15.5 *రాగద్వేషౌ మనోధర్మౌ న మనస్తే కదాచన*
నిర్వికల్పోఽసి బోధాత్మా నిర్వికారః సుఖం చర

రాగ–ద్వేషౌ మనో–ధర్మౌ, తే మనః కదాచన న, (త్వం) నిర్వికల్పః బోధ–ఆత్మా నిర్వికారః అసి సుఖం చర

రాగద్వేషములు మనోధర్మములు. మనస్సెన్నడును నీది కాదు. (నీవు) నిర్వికల్పుడవు, చైతన్య రూపుడవు, మార్పులు లేనివాడవు. సుఖముగా వ్యవహరించుము.

15.6 *సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని*
విజ్ఞాయ నిరహంకారో నిర్మమస్త్వం సుఖీ భవ

సర్వభూతేషు చ ఆత్మానం సర్వభూతాని చ ఆత్మని విజ్ఞాయ, నిరహంకారః నిర్మమః త్వం సుఖీ భవ

అన్ని భూతములయందు ఆత్మను, ఆత్మయందు అన్ని భూతములను చూచి, 'నేను' (అహంకారము) లేనివాడవు, 'నాది' పోయినవాడవు – అయి సుఖముగా ఉండుము.

15.7 *విశ్వం స్ఫురతి యత్రేదం తరంగా ఇవ సాగరే*
తత్త్వమేవ న సందేహః చిన్మూర్తే విజ్వరో భవ

సాగరే తరంగాః ఇవ యత్ర ఇదం విశ్వం స్ఫురతి, తత్ త్వం ఏవ, న సందేహః, చిన్మూర్తే, విజ్వరః భవ

సముద్రమునందు అలలవలె ఈ విశ్వమంతయు ఎక్కడ తోచుచున్నదో – అది (ఆ చైతన్యము) నీవే. సందేహము లేదు. తెలివియే–రూపముగా కలవాడా! తాపము–లేకుండా ఉండుము.

15.8 *శ్రద్ధత్స్వ తాత శ్రద్ధత్స్వ నాత్ర మోహం కురుష్వ భోః*
జ్ఞానస్వరూపో భగవాన్ ఆత్మా త్వం ప్రకృతేః పరః

శ్రద్ధత్స్వ తాత శ్రద్ధత్స్వ, భోః అత్ర మోహం న కురుష్వ, త్వం జ్ఞానస్వరూపః భగవాన్ ఆత్మా ప్రకృతేః పరః

నమ్ము, నాయనా! నమ్ము. అయ్యా! ఈ విషయమున పొరపాటు పడకుము. నీవు జ్ఞానస్వరూపుడవు, భగవంతుడవు, ఆత్మవు, ప్రకృతికంటె వేరైనవాడవు.

15.9 *గుణైః సంవేష్టితో దేహః తిష్ఠత్యాయాతి యాతి చ*
ఆత్మా న గంతా నాగంతా కిమేనమనుశోచసి

గుణైః సంవేష్టితః దేహః తిష్ఠతి ఆయాతి చ యాతి, ఆత్మా న గంతా న ఆగంతా, (త్వం) ఏనం కిం అనుశోచసి

గుణములచే ఆవరింపబడినట్టి దేహము ఉండును, పోవును, వచ్చును. ఆత్మ పోవునది కాదు, వచ్చునది కాదు. ఇందు శోకించుటకు ఏమున్నది?

15.10 *దేహస్తిష్ఠతు కల్పాంతం గచ్ఛత్వద్యైవ వా పునః*
క్వ వృద్ధిః క్వ చ వా హానిః తవ చిన్మాత్రరూపిణః

దేహః కల్ప–అంతం తిష్ఠతు, పునః అద్యైవ వా గచ్ఛతు, చిన్మాత్రరూపిణః తవ క్వ వృద్ధిః, క్వ చ వా హానిః,

దేహము సృష్టి అంతమువరకు ఉండును కాక! లేదా, ఈ రోజే పోవును కాక! తెలివి–మాత్రమే–రూపమైన నీకు లాభమేమి? నష్టమేమి?

15.11 *త్వయ్యనంతమహాంభోధౌ విశ్వవీచిః స్వభావతః*
ఉదేతు వాస్తమాయాతు న తే వృద్ధిర్న వా క్షతిః

అనంత–మహా–అంభోధౌ త్వయి విశ్వ–వీచిః స్వభావతః ఉదేతు వా అస్తమాయాతు, తే వృద్ధిః న క్షతిః వా న

అంతులేని మహాసముద్రమువంటి (చైతన్యమైన) నీయందు విశ్వము అను ఒక అల లేచును కాక, పడిపోవును కాక! నీకు పెంపు ఏమి? నశింపు ఏమి?

15.12 *తాత చిన్మాత్రరూపోఽసి న తే భిన్నమిదం జగత్*
అతః కస్య కథం కుత్ర హేయోపాదేయకల్పనా

తాత, చిన్మాత్ర-రూపః అసి, ఇదం జగత్ తే భిన్నం న, అతః హేయ-ఉపాదేయ-కల్పనా కస్య కథం కుత్ర (భవేత్)

తండ్రీ! నీవు చైతన్యము-మాత్రమే-రూపముగా కలవాడవు. ఈ జగత్తు నీకంటె వేరు కాదు. కనుక, 'వదలవలసినది-తీసికొనవలసినది' అను కల్పన ఎవనికి, ఎట్లు, ఎక్కడ ఉండును?

15.13 *ఏకస్మిన్నవ్యయే శాంతే చిదాకాశేఽమలే త్వయి*
కుతో జన్మ కుతో కర్మ కుతోఽహంకార ఏవ చ

ఏకస్మిన్ అవ్యయే శాంతే అమలే చిదాకాశే త్వయి కుతః జన్మ కుతః కర్మ చ కుతః అహంకారః ఏవ

ఒక్కటైన, తరగని, శాంతమైన, మలినములేని – చిదాకాశము అయిన నీకు జన్మ ఎక్కడిది? కర్మ ఎక్కడిది? అహంకారము ఎక్కడిది?

15.14 *యత్త్వం పశ్యసి తత్ర ఏకస్త్వమేవ ప్రతిభాససే*
కిం పృథక్ భాసతే స్వర్ణాత్ కటకాంగదనూపురం

త్వం యత్ పశ్యసి తత్ర త్వం ఏకః ఏవ ప్రతిభాససే, కటక-అంగద-నూపురం స్వర్ణాత్ పృథక్ భాసతే కిం

నీవు దేనిని చూచుచున్నను అక్కడంతయు ఒక్కటైన నీవు మాత్రమే తోచుచున్నావు. గాజులు, భుజకీర్తులు, కాలి అందెలు బంగారముకంటె వేరుగా ఉన్నవా ఏమి?

15.15 *అయం సోఽహమయం నాహం విభాగమితి సంత్యజ*
సర్వమాత్మేతి నిశ్చిత్య నిఃసంకల్పః సుఖీ భవ

అయం సః అహం అయం న అహం ఇతి విభాగం సంత్యజ, సర్వమ్ ఆత్మా ఇతి నిశ్చిత్య (త్వం) నిఃసంకల్పః సుఖీ భవ

ఇది నేను, ఇది నేను కాదు – అను వేర్పాటును విడువుము. అంతయు ఆత్మయే — అని నిశ్చయించుకొని, ఏ ఆలోచనలను చేయక సుఖముగా ఉండుము.

15.16 *తవైవాజ్ఞానతో విశ్వం త్వమేకః పరమార్థతః*
త్వత్తోఽన్యో నాస్తి సంసారీ నాసంసారీ చ కశ్చన

తవ అజ్ఞానతః ఏవ విశ్వం (అవభాసతే), పరమార్థతః త్వం ఏకః (అస్తి), త్వత్తః అన్యః కశ్చన సంసారీ న అస్తి, అసంసారీ చ న (అస్తి)

నీ అజ్ఞానమువలననే విశ్వము (తోచుచున్నది). వాస్తవముగా నీవు ఒక్కడవే ఉన్నావు. నీకంటె వేరుగా మరొకడు సంసారి లేడు, (ఈశ్వరుడు వంటి) అసంసారియును లేడు.

15.17 *భ్రాంతిమాత్రమిదం విశ్వం న కించిదితి నిశ్చయీ*

నిర్వాసనః స్ఫూర్తిమాత్రో న కించిదివ శామ్యతి

భ్రాంతి-మాత్రం ఇదం విశ్వం న కించిత్ ఇతి నిశ్చయీ, నిర్వాసనః స్ఫూర్తి-మాత్రః న కించిత్ ఇవ శామ్యతి

భ్రాంతియే అయిన ఈ విశ్వము ఏమిన్నీ లేదని నిశ్చయించినవాడు - వాసనలు లేనివాడై, శుద్ధ-చేతన-రూపుడై ఏమిన్నీ కానట్లుగా ఆగిపోవుచున్నాడు.

15.18 *ఏక ఏవ భవాంభోధౌ ఆసీదస్తి భవిష్యతి*
న తే బంధోఽస్తి మోక్షో వా కృత్యకృత్యః సుఖం చర

భవ-అంభోధౌ ఏక ఏవ ఆసీత్ అస్తి భవిష్యతి, తే బంధః మోక్షః వా న అస్తి, కృత్యకృత్యః సుఖం చర

ప్రపంచమను సముద్రమునందు ఒక్కటి మాత్రమే ఉండెను, ఉన్నది, ఉండబోవును. (అది నీవే కనుక) నీకు బంధము కాని, మోక్షము కాని లేదు. కృత్యకృత్యుడవై (చేయవలసినదానిని చేసినవాడవై) సుఖముగా వ్యవహరింపుము.

15.19 *మా సంకల్పవికల్పాభ్యాం చిత్తం క్షోభయ చిన్మయ*
ఉపశమ్య సుఖం తిష్ఠ స్వాత్మన్యానందవిగ్రహే

చిన్మయ, సంకల్ప-వికల్పాభ్యాం చిత్తం మా క్షోభయ, ఆనంద-విగ్రహే స్వ-ఆత్మని ఉపశమ్య సుఖం తిష్ఠ.

ఓ చైతన్యరూపీ! సంకల్ప-వికల్పములచే (ఇట్లని-అట్లని, ఔనని-కాదని) మనసును గగ్గోలు పరచకుము; ఆనంద-ఆకారమైన ఆత్మయందు ఆగిపోయి సుఖముగా ఉండుము.

15.20 *త్యజైవ ధ్యానం సర్వత్ర మా కించిత్ హృది ధారయ*
ఆత్మా త్వం ముక్త ఏవాసి కిం విమృశ్య కరిష్యసి

సర్వత్ర ధ్యానం త్యజ-ఏవ, కించిత్ హృది మా ధారయ, త్వం ఆత్మా ముక్తః ఏవ-అసి, విమృశ్య కిం కరిష్యసి

అన్ని విధముల ధ్యానమును వదలుము. హృదయమునందేమియు నిలుపకుము. నీవు ఆత్మవు, ముక్తుడవేను. విచారణతో (అట్లే ధ్యానముతోను) ఏమి సాధింతువు?

అధ్యాయము 16

అష్టావక్ర ఉవాచ

16.1 *ఆచక్ష్వ శృణు వా తాత నానాశాస్త్రాణ్యనేకశః*
తథాపి న తవ స్వాస్థ్యం సర్వవిస్మరణాదృతే

తాత, నానాశాస్త్రాణి అనేకశః ఆచక్ష్వ వా శృణు, తథా-అపి సర్వ-విస్మరణాత్ ఋతే తవ స్వాస్థ్యం న

నాయనా! వివిధ శాస్త్రములను చాలా మార్లు చెప్పుదువో, విందువో! అయినను, అన్నిటిని మరచిన కాని నీకు హాయి కలుగదు.

16.2 *భోగం కర్మ సమాధిం వా కురు విజ్ఞ తథాపి తే*
చిత్తం నిరస్తసర్వాశం అత్యర్థం రోచయిష్యతి

విజ్ఞ! భోగం కర్మ సమాధిం వా కురు, తథా-అపి తే చిత్తం నిరస్త-సర్వ-ఆశం అత్యర్థం రోచయిష్యతి

జ్ఞానవంతుడా! భోగము, కర్మ లేదా సమాధి - లను ఆచరింతువు కాక! అయినను అన్ని-ఆశలను-వదలిన-చిత్తమునందు ఉండు స్థితియే నీకు మిక్కిలి రుచించును.

16.3 *ఆయాసాత్సకలో దుఃఖీ నైనం జానాతి కశ్చన*
అనేనైవోపదేశేన ధన్యః ప్రాప్నోతి నిర్వృతిమ్

సకలః ఆయాసాత్ దుఃఖీ (భవతి), కశ్చన ఏనం న జానాతి, అనేన ఉపదేశేన ఏవ ధన్యః నిర్వృతిం ప్రాప్నోతి

ప్రతివాడును (పనులు, ఆలోచనల) శ్రమవలన దుఃఖము పొందుచున్నాడు. కాని, ఎవడును దీనిని గుర్తించుట లేదు. ఇంతమాత్రము ఉపదేశమువలన - అదృష్టవంతుడు (కర్మవలని ఆయాసము, దుఃఖముల నుండి) విడుదల పొందుచున్నాడు.

16.4 *వ్యాపారే ఖిద్యతే యస్తు నిమేషోన్మేషయోరపి*
తస్యాలస్య ధురీణస్య సుఖం నాన్యస్య కస్యచిత్

యః తు వ్యాపారే నిమేష-ఉన్మేషయోః అపి ఖిద్యతే తస్య ఆలస్య-ధురీణస్య సుఖం, కస్యచిత్ అన్యస్య న

ఎవడు పనులుచేయుటకును, చివరకు కనులు మూయుట-తెరచుటకును - కలత చెందుచున్నాడో అట్టి మహా-బద్ధకస్తునికే సుఖము; మరొకనికి కాదు.

16.5 *ఇదం కృతమిదం నేతి ద్వంద్వైర్ముక్తం యదా మనః*
ధర్మార్థకామమోక్షేషు నిరపేక్షం తదా భవేత్

యదా మనః ఇదం కృతం-ఇదం న-ఇతి ద్వంద్వైః ముక్తం (భవతి) తదా ధర్మ-అర్థ-కామ-మోక్షేషు నిరపేక్షం భవేత్

'ఇది అయినది-ఇది కాలేదు' (మొదలైన) జంటలనుండి మనసు విడుదల పొందినపుడు ధర్మ-అర్థ-కామ-మోక్షముల (పురుషార్థముల) ఎడ ఆసక్తిని కోల్పోవును.

16.6 *విరక్తో విషయద్వేష్టా రాగీ విషయలోలుపః*
గ్రహమోక్షవిహీనస్తు న విరక్తో న రాగవాన్

విరక్తః విషయ–ద్వేష్టా (భవతి) రాగీ విషయ–లోలుపః (భవతి) గ్రహ–మోక్ష–విహీనః–తు న విరక్తః న రాగవాన్

విషయములను ద్వేషించువాడు విరక్తుడు అగును. విషయములయందు తగులుకొని ఉండువాడు ఆసక్తుడు అగును. 'పూనుట–విడుచుట' లేనివాడైతే – విరక్తుడును కాడు, ఆసక్తుడును కాడు.

16.7 *హేయోపాదేయతా తావత్ సంసారవిటపాంకురః*
స్పృహా జీవతి యావద్వై నిర్విచారదశాస్పదమ్

యావత్ వై నిర్విచార–దశా–ఆస్పదమ్ స్పృహా జీవతి తావత్ సంసార–విటప–అంకురః హేయ–ఉపాదేయతా

విచారణ–లేనందుచే–కలుగు–ఆసక్తి ఉన్నంతవరకు – సంసారము అను చెట్టుకు కొమ్మలు, వ్రేళ్లు (వంటివి) అయిన 'విడువ తగిన–పూన తగిన' భావములు ఉండును.

16.8 *ప్రవృత్తౌ జాయతే రాగో నివృత్తౌ ద్వేష ఏవ హి*
నిర్ద్వంద్వో బాలవద్ధీమాన్ ఏవమేవ వ్యవస్థితః

ప్రవృత్తౌ రాగః జాయతే, నివృత్తౌ ద్వేషః ఏవ (జాయతే) హి, ధీమాన్ నిర్ద్వంద్వః బాలవత్ ఏవం ఏవ వ్యవస్థితః

(విషయములయందు) ప్రవర్తించుటవలన ఇష్టము పుట్టుచున్నది. (వానిని) వదలుటయందు ద్వేషము కలుగుచున్నది. ద్వంద్వాతీతుడై (రాగము, ద్వేషము — రెండునూ లేక) పిల్లవానివంటి జ్ఞాని – అట్లే ఉండును.

16.9 *హాతుమిచ్ఛతి సంసారం రాగీ దుఃఖజిహాసయా*
వీతరాగో హి నిర్దుఃఖస్తస్మిన్నపి న ఖిద్యతి

రాగీ దుఃఖ–జిహాసయా సంసారం హాతుమ్ ఇచ్ఛతి, వీతరాగః హి నిర్దుఃఖః తస్మిన్ అపి న ఖిద్యతి

ప్రపంచమందు ఆసక్తికలవాడు – (దానియందలి) దుఃఖమును తప్పించుకొనుటకై సంసారమును విడువ తలచును. అట్టి ఆసక్తి లేనివాడు దుఃఖమును పొందడు కనుక దానియందును (ప్రపంచమందును) బాధపడడు.

16.10 *యస్యాభిమానో మోక్షేఽపి దేహేఽపి మమతా తథా*
న చ జ్ఞానీ న వా యోగీ కేవలం దుఃఖభాగసౌ

యస్య మోక్షే అపి అభిమానః తథా దేహే అపి మమతా (భవతి) అసౌ జ్ఞానీ న చ, వా యోగీ న, కేవలం దుఃఖభాక్ (భవతి).

మోక్షమునందైనను అభిమానము, దేహమునందైనను 'నాది' – అను భావము ఉన్నవాడు జ్ఞానియును కాడు, యోగియును కాడు. దుఃఖమును అనుభవించువాడు మాత్రమే.

16.11 *హరో యద్యుపదేష్టా తే హరిః కమలజోఽపి వా*
తథాపి న తవ స్వాస్థ్యం సర్వవిస్మరణాదృతే

యది హరః వా హరిః కమలజః అపి తే ఉపదేష్టా, తథా అపి సర్వ–విస్మరణాత్ ఋతే తవ స్వాస్థ్యం న

హరుడు, లేదా హరి, లేదా బ్రహ్మదేవుడే నీకు ఉపదేశము చేసినను, సర్వమును మరచిన కాని నీకు హాయి ఉండదు.

అధ్యాయము 17

అష్టావక్ర ఉవాచ

17.1 *తేన జ్ఞానఫలం ప్రాప్తం యోగాభ్యాసఫలం తథా*
తృప్తః స్వచ్ఛేంద్రియో నిత్యం ఏకాకీ రమతే తు యః

యః తృప్తః స్వచ్ఛేన్ద్రియః నిత్యం ఏకాకీ రమతే, తేన తు జ్ఞానఫలం తథా యోగాభ్యాసఫలం ప్రాప్తం

ఎవడు తృప్తుడై, నిర్మలమైన (విషయములతో కలవని) ఇంద్రియములతో, ఎల్లపుడు ఒంటరిగా (మరొకదానిపై ఆధారపడక) ఆనందించుచున్నాడో – అతడే జ్ఞానఫలమును, యోగాభ్యాసఫలమును పొందినవాడు.

17.2 *న కదాచిజ్జగత్యస్మిన్ తత్త్వజ్ఞో హంత ఖిద్యతి*
యత ఏకేన తేనేదం పూర్ణం బ్రహ్మాండమండలం

హంత తత్త్వజ్ఞః అస్మిన్ జగతి కదాచిత్ న ఖిద్యతి యతః తేన ఏకేన ఇదం బ్రహ్మాండమండలం పూర్ణం

ఆ! తత్వమును ఎరిగినవాడు ఈ జగత్తునందు ఎన్నడును బాధ పొందడు. ఏలననగా, అతడు ఒక్కడే (చైతన్యరూపమున) ఈ బ్రహ్మాండమంతయు నిండిఉన్నాడు.

17.3 *న జాతు విషయాః కేఽపి స్వారామం హర్షయంత్యమీ*
సల్లకీపల్లవప్రీతం ఇవేభం నింబపల్లవాః

సల్లకీ–పల్లవ–ప్రీతం ఇభం నింబ–పల్లవాః ఇవ అమీ విషయాః కే అపి జాతు స్వారామం న హర్షయంతి

అందుగు (చెట్టు)–చిగుళ్లను ఇష్టపడు ఏనుగుకు వేపచిగుళ్లు రుచించనట్లు, తనయందే వినోదించువానిని (ఆత్మజ్ఞానిని) – ఆ, ఈ విషయములు ఏవియును ఎన్నడును సంతోషపెట్టవు.

17.4 *యస్తు భోగేషు భుక్తేషు న భవత్యధివాసితః*

అభుక్తేషు నిరాకాంక్షీ తాదృశో భవదుర్లభః

యః తు భుక్తేషు భోగేషు అధివాసితః న భవతి అభుక్తేషు నిరాకాంక్షీ (భవతి) తాదృశః భవ-దుర్లభః

అనుభవించిన భోగములయందు కూరుకొనిపోక (మరల మననము చేయక), అనుభవించనివానిని ఆశించక – ఉండునట్టివాడు జగత్తున చాలా అరుదు.

17.5 *బుభుక్షురిహ సంసారే ముముక్షురపి దృశ్యతే*
భోగమోక్షనిరాకాంక్షీ విరలో హి మహాశయః

ఇహ సంసారే బుభుక్షుః ముముక్షుః అపి దృశ్యతే, భోగ-మోక్ష-నిరాకాంక్షీ మహాశయః విరలః హి

ఈ జగత్తునందు భోగేచ్ఛ కలవారు, మోక్షేచ్ఛ కలవారు – కనబడుదురు. భోగ-మోక్షములు రెంటియందును ఇచ్ఛలేని మహాత్ముడు అరుదే.

17.6 *ధర్మార్థకామమోక్షేషు జీవితే మరణే తథా*
కస్యాప్యుదారచిత్తస్య హేయోపాదేయతా న హి

కస్య అపి ఉదార-చిత్తస్య ధర్మ-అర్థ-కామ-మోక్షేషు తథా జీవితే మరణే హేయ-ఉపాదేయతా అపి న హి

ఒకానొక విశాలహృదయునకు ధర్మ-అర్థ-కామ-మోక్షములయందు, అట్లే బ్రతుకుట-చచ్చుట యందు — 'విడువతగిన-పూనతగిన' భావము ఉండదు.

17.7 *వాంఛా న విశ్వవిలయే న ద్వేషస్తస్య చ స్థితౌ*
యథా జీవికయా తస్మాత్ ధన్య ఆస్తే యథాసుఖం

విశ్వ-విలయే వాంఛా న, చ తస్య స్థితౌ ద్వేషః న (భవతి), తస్మాత్ ధన్యః యథా జీవికయా యథా-సుఖం ఆస్తే

(జ్ఞానికి) జగత్తు నశించవలెనను కోరిక ఉండదు. అది (జగత్తు) ఉన్నచో ద్వేషమును ఉండదు. కనుక, జీవితము ఏదో విధముగా జరుగుచుండగా (అట్టి) అదృష్టవంతుడు సుఖముగా ఉండును.

17.8 *కృతార్థోఽనేన జ్ఞానేన ఇత్యేవం గలితధీః కృతీ*
పశ్యన్ శృణ్వాన్ స్పృశన్ జిఘ్రన్ అశ్నన్నాస్తే యథా సుఖమ్

అనేన జ్ఞానేన (అహం) కృతార్థః, ఇతి ఏవం గలిత-ధీః కృతీ, పశ్యన్ శృణ్వాన్ స్పృశన్ జిఘ్రన్న్ అశ్నన్ యథా సుఖమ్ ఆస్తే

ఈ జ్ఞానముచే లక్ష్యము నెరవేరగా, అందుచే (మరియొక పని లేకపోవుటచే) మనసు జారిపోగా – అదృష్టవంతుడు చూచుచు, వినుచు, తాకుచు, వాసన చూచుచు, తినుచు – ఎట్లున్న సుఖమో అట్లుండును.

17.9 *శూన్యా దృష్టిర్వృథా చేష్టా వికలానీంద్రియాణి చ*
న స్పృహా న విరక్తిర్వా క్షీణసంసారసాగరే

క్షీణ–సంసార–సాగరే దృష్టిః శూన్యా, చేష్టా వృథా, ఇన్ద్రియాణి చ వికలాని, స్పృహా న విరక్తిః వా న

సంసారము అను సముద్రము ఎండిపోయినపుడు (జ్ఞానము స్థిరమైనపుడు), చూపు ఖాళీగను, పని దండుగగను, ఇంద్రియములు కుంటుపడియు, (మనసు) ఆసక్తి కాని, విరక్తి కాని లేకుండను – ఉండును.

17.10 *న జాగర్తి న నిద్రాతి నోన్మీలతి న మీలతి*
అహో పరదశా క్వాపి వర్తతే ముక్తచేతసః

(జ్ఞానీ) న జాగర్తి, న నిద్రాతి, న ఉన్మీలతి, న మీలతి, అహో, ముక్తచేతసః క్వ అపి పరదశా వర్తతే

(జ్ఞాని) మేల్కొనడు, నిద్రించడు; కన్ను తెరవడు, మూయడు. ఆహా! ముక్తిని పొందిన మనసు ఎక్కడైనను అతీతస్థితిలో ఉండును.

17.11 *సర్వత్ర దృశ్యతే స్వస్థః సర్వత్ర విమలాశయః*
సమస్తవాసనాముక్తో ముక్తస్సర్వత్ర రాజతే

ముక్తః సర్వత్ర స్వస్థః సర్వత్ర విమలాశయః దృశ్యతే, సమస్త–వాసనా–ముక్తః సర్వత్ర రాజతే

ముక్తుడైనవాడు (జ్ఞాని) ఎల్లెడల హాయిగాను, ఎల్లెడల నిర్మలహృదయముతోను చూపట్టును. అన్ని వాసనలనుండి విడివడి ఎల్లెడల ప్రకాశించును.

17.12 *పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్ అశ్నన్ గృహ్ణన్ వదన్ వ్రజన్*
ఈహితానీహితైర్ముక్తో ముక్త ఏవ మహాశయః

పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్ అశ్నన్ గృహ్ణన్ వదన్ వ్రజన్ ఈహిత–అనీహితైః–ముక్తః మహాశయః ముక్తః ఏవ

చూచుచు, వినుచు, తాకుచు, వాసనచూచుచు, తినుచు, తీసికొనుచు, పలుకుచు, పోవుచు (అన్ని స్థితులలో) – ఇష్ట–అయిష్టములనుండి–విడివడిన మహాత్ముడు ముక్తుడే.

17.13 *న నిందతి న చ స్తౌతి న హృష్యతి న కుప్యతి*
న దదాతి న గృహ్ణాతి ముక్తః సర్వత్ర నీరసః

ముక్తః సర్వత్ర నీరసః న నిందతి న చ స్తౌతి న హృష్యతి న కుప్యతి న దదాతి న గృహ్ణాతి

విడుదలపొందినవాడు (జ్ఞాని) దేనియందును రుచి–లేనివాడై నిందించడు, పొగడడు; సంతోషించడు, కోపగించడు; ఈయడు, పుచ్చుకొనడు.

17.14 *సానురాగాం స్త్రియం దృష్ట్వా మృత్యుం వా సముపస్థితమ్*
అవిహ్వాలమనాః స్వస్థో ముక్త ఏవ మహాశయః

మహాశయః స-అనురాగాం స్త్రియం మృత్యుం వా సముపస్థితమ్ దృష్ట్వా అ-విహ్వాల-మనాః స్వస్థః ముక్తః ఏవ

మహాత్ముడు (జ్ఞాని) అనురాగముచూపు స్త్రీని కాని, సమీపించిన మరణమును కాని – చూచునపుడు కలతలేని చిత్తముతో, హాయిగా ఉండును. అతడు ముక్తుడే.

17.15 *సుఖే దుఃఖే నరే నార్యాం సంపత్సు చ విపత్సు చ*
విశేషో నైవ ధీరస్య సర్వత్ర సమదర్శినః

సర్వత్ర సమదర్శినః ధీరస్య సుఖే దుఃఖే నరే నార్యాం సంపత్సు చ విపత్సు చ విశేషః న ఏవ

ఎల్లెడల-సమదృష్టి-కల జ్ఞానికి సుఖ-దుఃఖములయందు, పురుష-స్త్రీలయందు, సంపద-ఆపదలయందు – విశేషమేమీ ఉండదు.

17.16 *న హింసా నైవ కారుణ్యం నౌద్ధత్యం న చ దీనతా*
నాశ్చర్యం నైవ చ క్షోభః క్షీణసంసరణే నరే

క్షీణ-సంసరణే నరే హింసా న, కారుణ్యం న ఏవ ఔద్ధత్యం న చ దీనతా న ఆశ్చర్యం న ఏవ చ క్షోభః న

ప్రపంచ-బంధము-క్షీణించిన నరునకు (జ్ఞానికి) హింసించు లక్షణము ఉండదు, కరుణభావమును ఉండదు; గర్వము ఉండదు, తక్కువతనమును ఉండదు; ఆశ్చర్యము ఉండదు, ఆందోళనయు ఉండదు.

17.17 *న ముక్తో విషయద్వేష్టా న వా విషయలోలుపః*
అసంసక్తమనా నిత్యం ప్రాప్తాప్రాప్తముపాశ్నుతే

ముక్తః విషయ-ద్వేష్టా న, విషయ-లోలుపః వా న, అసంసక్తమనాః నిత్యం ప్రాప్త-అప్రాప్తం ఉపాశ్నుతే

ముక్తస్థితిలో ఉన్నవాడు విషయములను ద్వేషించడు. అట్లని, విషయములందు తగులుకొని ఉండడు. ఎల్లపుడూ ఆసక్తిలేని చిత్తముతో – వచ్చినవానిని, రానివానిని వినోదముగా చూచుచున్నాడు.

17.18 *సమాధానాసమాధాన హితాహితవికల్పనాః*
శూన్యచిత్తో న జానాతి కైవల్యమివ సంస్థితః

శూన్య-చిత్తః సమాధాన-అసమాధాన హిత-అహిత వికల్పనాః న జానాతి, (సః) కైవల్యం-ఇవ సంస్థితః

కైవల్యము (కేవలముగా — ఒక్కటిగా ఉండుట) పొందినట్లుగా ఉండు – ఖాళీ-మనస్సు కలవానికి (జ్ఞానికి) – నిశ్చలత-చంచలత, మంచి-చెడు అను భావములు తెలియవు.

17.19 *నిర్మమో నిరహంకారో న కించిదితి నిశ్చితః*
అంతర్గలితసర్వాశః కుర్వన్నపి కరోతి న

నిర్మమః నిరహంకారః (కర్మ-ఫలం) న కించిత్ ఇతి నిశ్చితః అంతః-గలిత-సర్వాశః కుర్వన్ అపి కరోతి న

నాది (అను అభిమానము), నేను (అను అహంకారము) లేనివాడు, (చేయుట-పొందుట) ఏమియు లేదని నిశ్చయించినవాడు, అంతరంగము నుండి సమస్త ఆశలు జారిపోయినవాడు - చేయుచున్నను చేయుటలేదు.

17.20 *మనఃప్రకాశసంమోహస్వప్నజాడ్యవివర్జితః*
దశాం కామపి సంప్రాప్తో భవేద్గలితమానసః

గలిత-మానసః మనః-ప్రకాశ-సంమోహ-స్వప్న-జాడ్య-వివర్జితః దశాం కామపి సంప్రాప్తః భవేత్

మనసు జారిపోయినవాడు, మనసునందలి చురుకుతనము, తికమక, కల, మందకొడితనము — అను స్థితులను విడిచినవాడు (అవి నావి అనుకొననివాడు) — (అగు జ్ఞాని) - ఏదో (చెప్పచాలని) దశను పొందుచున్నాడు.

అధ్యాయము 18

అష్టావక్ర ఉవాచ

18.1 *యస్య బోధోదయే తావత్ స్వప్నవద్భవతి భ్రమః*
తస్మై సుఖైకరూపాయ నమః శాంతాయ తేజసే

యస్య బోధ-ఉదయే తావత్ భ్రమః స్వప్నవత్ భవతి తస్మై సుఖ-ఏక-రూపాయ శాంతాయ తేజసే నమః

దేని జ్ఞానము కలిగినంతనే అప్పటివరకు-ఉండిన భ్రమ - కలవంటిది అయిపోవునో, అట్టి - సుఖమే స్వరూపముగా కలిగిన, శాంతమైన - ప్రకాశమునకు నమస్కారము.

18.2 *ఆర్జయిత్వాఖిలానర్థాన్ భోగానాప్నోతి పుష్కలాన్*
న హి సర్వపరిత్యాగమంతరేణ సుఖీ భవేత్

అఖిలాన్ అర్థాన్ ఆర్జయిత్వా పుష్కలాన్ భోగాన్ ఆప్నోతి (కింతు) సర్వ-పరిత్యాగం-అంతరేణ హి సుఖీ న భవేత్

అన్ని విధములైన వస్తువులను సంపాదించుకొని, ఎన్నెన్నో భోగములను అనుభవించవచ్చును. అయితే, అన్నిటినీ వదలుకొన్నకాని సుఖము కలుగదు.

18.3 *కర్తవ్యదుఃఖమార్తాండజ్వాలాదగ్ధాంతరాత్మనః*

కుతః ప్రశమపీయూషధారాసారమృతే సుఖమ్

కర్తవ్య-దుఃఖ-మార్తాండ-జ్వాలా-దగ్ధ-అంతరాత్మనః ప్రశమ-పీయూష-ధారా-సారం-ఋతే కుతః సుఖం

'చేయవలెను' (బాధ్యత) అనుటలో కల దుఃఖము మధ్యాహ్నసూర్యుని కిరణములవలె అంతరంగమును మండించుచుండగా - 'ఆగిపోవుట' (అకర్త-భావము) అను అమృత-రస-వర్షమువలన కాక సుఖమెట్లు?

18.4 *భవోఽయం భావనామాత్రో న కించిత్ పరమార్థతః*
నాస్త్యభావః స్వభావానాం భావాభావవిభావినామ్

అయం భవః భావనా-మాత్రః పరమార్థతః న కించిత్, భావ-అభావ-విభావినామ్ స్వభావానాం అభావః నాస్తి

ఈ ప్రపంచము మనఃకల్పితమే. యథార్థముగా కొంచెమున్నూ లేనిదే. (ప్రకృతిలోని) ఉనికి-లేముల ఎరుగువారికి (సాక్షి రూపులైన జీవులకు) - లేమి ఉండదు.

18.5 *న దూరం న చ సంకోచాత్ లబ్ధమేవాత్మనః పదం*
నిర్వికల్పం నిరాయాసం నిర్వికారం నిరంజనమ్

నిర్వికల్పం నిరాయాసం నిర్వికారం నిరంజనమ్ ఆత్మనః పదం న దూరం న చ సంకోచాత్ లబ్ధం ఏవ

నిశ్చలము, శ్రమలేనిది, మార్పులు లేనిది, మలినము లేనిది అయిన ఆత్మస్థానము దూరము కాదు; కుంచించుకొని (మనసును సూక్ష్మము చేసి - ధ్యానించి) పొందవలసినది కాదు. (ఎప్పుడూ దొరకిఉన్నదియే.)

18.6 *వ్యామోహమాత్రవిరతౌ స్వరూపాదానమాత్రతః*
వీతశోకా విరాజంతే నిరావరణదృష్టయః

వ్యామోహ-మాత్ర-విరతౌ స్వరూప-ఆదాన-మాత్రతః వీత-శోకాః నిరావరణ-దృష్టయః విరాజంతే

భ్రమ పోయినంత మాత్రముచేత, స్వరూపము చిక్కినంత మాత్రముచేత (వేరొకటి పొందకయే) - దృష్టికి-అడ్డము-తొలగినవారు (యథార్థజ్ఞానము కలవారు) - దుఃఖమును వదలి ప్రకాశించుచున్నారు.

18.7 *సమస్తం కల్పనామాత్రం ఆత్మా ముక్తః సనాతనః*
ఇతి విజ్ఞాయ ధీరో హి కిమభ్యస్యతి బాలవత్

సమస్తం కల్పనా-మాత్రం ఆత్మా ముక్తః సనాతనః ఇతి విజ్ఞాయ ధీరః హి బాలవత్ కిం అభ్యస్యతి

అంతయు (మనసు) కల్పనయే. ఆత్మ బంధము లేనిది, (కాలముకంటెను) మొదటిది. — ఇది తెలిసిన ధీరుడు — పిల్లవానివలె - ఏమి నేర్చుకొనును?

18.8 *ఆత్మా బ్రహ్మేతి నిశ్చిత్య భావాభావౌ చ కల్పితౌ*
నిష్కామః కిం విజానాతి కిం బ్రూతే చ కరోతి కిం

ఆత్మా బ్రహ్మ, భావ-అభావౌ చ కల్పితౌ, ఇతి నిశ్చిత్య నిష్కామః కిం విజానాతి కిం బ్రూతే చ కిం కరోతి

ఆత్మ పరమాత్మయే. ఉనికి-లేములు కల్పితములే — అని నిశ్చయించుకొనుటచే కోరికలు పోయినవాడు - ఏమి తెలిసికొనును? ఏమి చెప్పును? ఏమి చేయును?

18.9 *అయం సోఽహమయం నాహం ఇతి క్షీణా వికల్పనాః*
సర్వమాత్మేతి నిశ్చిత్య తూష్ణీంభూతస్య యోగినః

సర్వం ఆత్మా ఇతి నిశ్చిత్య తూష్ణీం-భూతస్య యోగినః అయం సః అహం అయం అహం న ఇతి వికల్పనాః క్షీణాః

'అంతయు ఆత్మ' అని నమ్మి - ఊరక ఉండు జ్ఞానికి - "ఇది నేను-ఇది నేను కాదు" అను తలపులు నశించును.

18.10 *న విక్షేపో న చైకాగ్ర్యం నాతిబోధో న మూఢతా*
న సుఖం న చ వా దుఃఖం ఉపశాంతస్య యోగినః

ఉపశాంతస్య యోగినః విక్షేపః న చ ఏకాగ్ర్యం న అతి-బోధః న మూఢతా న సుఖం న చ వా దుఃఖం న (భవతి).

ప్రశాంతస్థితిని పొందిన యోగికి చంచలత-ఏకాగ్రత, అతిజ్ఞానము (శాస్త్ర-పాండిత్యము)-తెలియనితనము, సుఖము-దుఃఖము — ఉండవు.

18.11 *స్వారాజ్యే భైక్షవృత్తౌ చ లాభాలాభే జనే వనే*
నిర్వికల్పస్వభావస్య న విశేషోఽస్తి యోగినః

నిర్వికల్ప-స్వభావస్య యోగినః స్వారాజ్యే భైక్ష-వృత్తౌ చ లాభ-అలాభే జనే వనే విశేషః న అస్తి

చిత్తము-నిశ్చలముగా-ఉండుట స్వభావమైపోయిన యోగికి - రాజపదవి-భిక్షాచరణ, లాభము-నష్టము, జనము-అడవి — దేనియందును విశేషము ఉండదు.

18.12 *క్వ ధర్మః క్వ చ వా కామః క్వ చార్థః క్వ వివేకితా*
ఇదం కృతమిదం నేతి ద్వంద్వైర్ముక్తస్య యోగినః

ఇదం కృతం ఇదం న ఇతి ద్వంద్వైః ముక్తస్య యోగినః ధర్మః క్వ చ వా కామః క్వ చ అర్థః క్వ వివేకితా క్వ

'ఇది చేసితిని-ఇది చేయలేదు' — ఇట్టి (వ్యతిరేక) జంటలనుండి విడివడిన యోగికి ధర్మమెక్కడ? కామమెక్కడ? అర్థమెక్కడ? (మంచి-చెడుల) విచక్షణ ఎక్కడ?

18.13 *కృత్యం కిమపి నైవాస్తి న కాపి హృది రంజనా*

యథాజీవనమేవేహ జీవన్ముక్తస్య యోగినః
జీవన్ముక్తస్య యోగినః ఇహ యథా–జీవనం ఏవ, కృత్యం కిమపి న ఏవ అస్తి కా అపి హృది రంజనా న

జీవించిఉండగనే ముక్తిని అనుభవించు జ్ఞానికి – ఇక బ్రతుకు ఎట్లో గడచుటయే కాని, 'చేయవలసినది' (బాధ్యత, ధర్మము) ఏమియు ఉండనేఉండదు. ఏదియు బుద్ధికి అంటుకొనదు.

18.14 *క్వ మోహః క్వ చ వా విశ్వం క్వ తత్ ధ్యానం క్వ ముక్తతా*
సర్వసంకల్పసీమాయాం విశ్రాంతస్య మహాత్మనః
సర్వ–సంకల్ప–సీమాయాం–విశ్రాంతస్య మహాత్మనః క్వ మోహః క్వ చ వా విశ్వం క్వ తత్ ధ్యానం క్వ ముక్తతా

సమస్త మనోవ్యాపారముల పొలిమేరయందు (మనసును దాటి) విశ్రాంతిని అనుభవించుచున్న మహాత్మునకు అజ్ఞానమెక్కడ? విశ్వమెక్కడ? ధ్యానమెక్కడ? మోక్షమెక్కడ?

18.15 *యేన విశ్వమిదం దృష్టం స నాస్తీతి కరోతు వై*
నిర్వాసనః కిం కురుతే పశ్యన్నపి న పశ్యతి
యేన విశ్వం ఇదం దృష్టం సః (తం) న అస్తి ఇతి కరోతు వై, నిర్వాసనః కిం కురుతే, సః పశ్యన్ అపి న పశ్యతి

ఎవనికి ఈ విశ్వము అగుపడుచున్నదో – వాడు (నిజమని నమ్మువాడు) 'అది లేదు' అని భావించవలెను! (జగత్తు నిజము అను) వాసన నశించినవాడు చేయునదేమి? (అతడు) (జగత్తును) చూచుచున్నను చూడనివాడే!

18.16 *యేన దృష్టం పరం బ్రహ్మ సోఽహం బ్రహ్మేతి చింతయేత్*
కిం చింతయతి నిశ్చింతో ద్వితీయం యో న పశ్యతి
యేన పరం బ్రహ్మ దృష్టం సః అహం బ్రహ్మ ఇతి చింతయేత్, యః ద్వితీయం న పశ్యతి సః నిశ్చింతః కిం చింతయతి

పరబ్రహ్మమును (వేరుగా, దృశ్యముగా) చూచువాడు – 'నేను ఆ బ్రహ్మము' అని భావించు కాక! రెండవదానిని చూడనివాడు, ఆలోచనలు ఆగిపోయినవాడు – ఏమి భావించును?

18.17 *దృష్టో యేనాత్మవిక్షేపో నిరోధం కురుతే త్వసౌ*
ఉదారస్తు న విక్షిప్తః సాధ్యాభావాత్కరోతి కిం
యేన ఆత్మ–విక్షేపః దృష్టః అసౌ తు నిరోధం కురుతే, న విక్షిప్తః ఉదారః తు సాధ్య–అభావాత్ కరోతి కిం

తనయందు విక్షేపమును (మనసు చలనములను) చూచువాడు – (అట్టి చలనములను) ఆపు కాక! చలించని (చలనములు నావి అని తలచని) మహాత్ముడు – సాధించవలసినది ఏమియు లేమిచే — ఏమి చేయును?

18.18 *ధీరో లోకవిపర్యస్తో వర్తమానోఽపి లోకవత్*
న సమాధిం న విక్షేపం న లేపం స్వస్య పశ్యతి

లోక-విపర్యస్తః ధీరః లోకవత్ వర్తమానః అపి, స్వస్య న సమాధిం న విక్షేపం న లోపం పశ్యతి

లోకులకంటె-భిన్నుడైన-జ్ఞాని లోకులవలె వ్యవహరించుచున్నను, సమాధిని కాని, చలనములను కాని, (పనులతో) సంగము కాని – తనయందు చూడడు. (నావి అనుకొనడు.)

18.19 *భావాభావవిహీనో యః తృప్తో నిర్వాసనో బుధః*
నైవ కించిత్కృతం తేన లోకదృష్ట్యా వికుర్వతా

యః భావ-అభావ-విహీనః తృప్తః నిర్వాసనః బుధః (సః) లోక-దృష్ట్యా వికుర్వతా (అపి) తేన కించిత్ కృతం న ఏవ

'మనోవ్యాపారములు ఉండుట-లేకుండుట' లేనివాడై, తృప్తుడై, వాసనలు పోయినవాడైన జ్ఞాని – లోకదృష్టికి చేయుచున్నట్లు కనిపించినను – కొంచెమున్నూ చేయుట లేదు.

18.20 *ప్రవృత్తౌ వా నివృత్తౌ వా నైవ ధీరస్య దుర్గ్రహః*
యదా యత్కర్తుమాయాతి తత్కృత్వా తిష్ఠతః సుఖమ్

యదా యత్కర్తుం ఆయాతి తత్ కృత్వా సుఖం తిష్ఠతః ధీరస్య ప్రవృత్తౌ వా నివృత్తౌ వా దుర్గ్రహః న ఏవ

ఎప్పుడేది తటస్థించిన దానిని చేసి సుఖముగా ఉండు జ్ఞానికి – (పనులయందు) ప్రవేశించుటలో కాని, వెనుతిరుగుటలో కాని పట్టుదల ఉండదు.

18.21 *నిర్వాసనో నిరాలంబః స్వచ్ఛందో ముక్తబంధనః*
క్షిప్తః సంస్కారవాతేన చేష్టతే శుష్కపర్ణవత్

నిర్వాసనః నిరాలంబః స్వచ్ఛందః ముక్తబంధనః సంస్కార-వాతేన క్షిప్తః శుష్క-పర్ణవత్ చేష్టతే

వాసనలు పోయినవాడు, ఏ ఆధారమును (అవసరము) లేనివాడు, స్వేచ్ఛగా నడచువాడు, బంధములు పోయినవాడు (అయిన జ్ఞాని) – ప్రారబ్ధముచే (పాత కర్మల ఫలముచే), (శరీరము) నెట్టబడగా ఎండుటాకువలె కదలుచుండును.

18.22 *అసంసారస్య తు క్వాపి న హర్షో న విషాదతా*

స శీతలమనా నిత్యం విదేహ ఇవ రాజతే

అసంసారస్య తు క్వ అపి న హర్షః న విషాదతా, స శీతలమనాః నిత్యం విదేహః ఇవ రాజతే

సంసారము (జీవభావము) లేనివానికి – ఎట్టి స్థితులలోను సంతోషము కాని, దుఃఖము కాని ఉండవు. అతడు ఎల్లపుడు చల్లని (ఘర్షణలేని) మనసుతో దేహమే–లేనివానివలె వెలుగొందును.

18.23 *కుత్రాపి న జిహాసాస్తి నాశో వాపి న కుత్రచిత్*
ఆత్మారామస్య ధీరస్య శీతలాచ్ఛతరాత్మనః

ఆత్మ–ఆరామస్య శీతల–అచ్ఛతర–ఆత్మనః ధీరస్య కుత్ర అపి జిహాసా న అస్తి, కుత్రచిత్ నాశః వా అపి న (అస్తి)

తనయందే–విశ్రాంతితో, చల్లని, నిర్మలమైన హృదయముతో – ఉండు జ్ఞానికి దేనినైనను 'విడుచు–తలపు' ఉండదు. ఏ విషయమునందును హాని ఉండదు.

18.24 *ప్రకృత్యా శూన్యచిత్తస్య కుర్వతోఽస్య యదృచ్ఛయా*
ప్రాకృతస్యేవ ధీరస్య న మానో నావమానతా

ప్రకృత్యా శూన్య–చిత్తస్య యదృచ్ఛయా కుర్వతః అస్య ధీరస్య ప్రాకృతస్య ఇవ మానః న అవమానతా న (సంతి)

స్వభావముగా–ఖాళీగా–ఉండు మనసుచే (కర్త–భావము లేకుండా) స్వేచ్ఛగా వ్యవహరించు జ్ఞానికి – అజ్ఞానికివలె – గౌరవ–అవమాన భావములు ఉండవు.

18.25 *కృతం దేహేన కర్మేదం న మయా శుద్ధరూపిణా*
ఇతి చింతానురోధీ యః కుర్వన్నపి కరోతి న

యః ఇదం కర్మ దేహేన కృతం, శుద్ధరూపిణా మయా న, ఇతి చింతా–అనురోధీ కుర్వన్ అపి కరోతి న

ఈ కర్మ దేహముచే చేయబడినది, 'శుద్ధరూపమైన–నేను' చేత కాదు. ఈ విధమైన గట్టి భావన కలవాడు – చేయుచున్నను చేయనివాడే.

18.26 *అతద్వాదీవ కురుతే న భవేదపి బాలిశః*
జీవన్ముక్తః సుఖీ శ్రీమాన్ సంసరన్నపి శోభతే

జీవన్ముక్తః అతత్–వాదీ ఇవ కురుతే అపి బాలిశః న భవేత్, సంసరన్ అపి సుఖీ శ్రీమాన్ శోభతే

జీవన్ముక్తుడు (బ్రతికిఉండగనే విడుదలను అనుభవించువాడు) పొంతనలేనట్లు చేయుచున్నను (ఏదో చెప్పుచు, ఏదో చేయుచున్నను) – మూర్ఖుడు కాడు. వ్యవహరించుచున్నను సుఖమును, (జ్ఞాన) ఐశ్వర్యమును పొందుచు విరాజిల్లుచున్నాడు.

18.27 *నానావిచారసుశ్రాంతో ధీరో విశ్రాంతిమాగతః*
న కల్పతే న జానాతి న శృణోతి న పశ్యతి

నానా-విచార-సుశ్రాంతః విశ్రాంతిం-ఆగతః ధీరః న కల్పతే, న జానాతి, న శృణోతి, న పశ్యతి

బహుగా విచారించి, అలసటచెంది, (పిదప) విశ్రాంతిని పొందిన జ్ఞాని – ఊహించడు, తెలిసికొనడు, వినడు, చూడడు. (నేను చేయుచున్నాను అని తలచడు).

18.28 *అసమాధేరవిక్షేపాత్ న ముముక్షుర్న చేతరః*
నిశ్చిత్య కల్పితం పశ్యన్ బ్రహ్మైవాస్తే మహాశయః

మహాశయః అసమాధేః ముముక్షుః న, అవిక్షేపాత్ ఇతరః చ న, (సర్వం) కల్పితం నిశ్చిత్య (తథా) పశ్యన్ బ్రహ్మ ఏవ ఆస్తే

మహాత్ముడు (జ్ఞాని) మనసును నిలుపుటకై (ధ్యానము, సమాధిలను) ప్రయత్నించడు. కనుక, మోక్షము కోరువాడు కాడు. చలింపకపోవుటవలన (మనసు చలనములు నావి – అని తలచనందున) బంధములో ఉన్నవాడును కాడు. 'అంతయు కల్పితమేను' (ఊహా మాత్రము) అని నిశ్చయించుకొని, అట్లే చూచుచు బ్రహ్మముగానే ఉండును.

18.29 *యస్యాంతః స్యాదహంకారో న కరోతి కరోతి సః*
నిరహంకారధీరేణ న కించిదకృతం కృతమ్

యస్య అన్తః అహంకారః స్యాత్ సః న కరోతి కరోతి, నిరహంకార-ధీరేణ కించిత్ న అకృతం కృతమ్

లోన అహంకారము (నేను కర్తను అను భావము) ఉన్నవాడు చేయవచ్చును, లేదా చేయకపోవచ్చును. అహంకారము-పోయిన-ధీరునికైతే చేసినది కాని, చేయనిది కాని కొంచెమున్నూ ఉండదు.

18.30 *నోద్విగ్నం న చ సంతుష్టం అకర్తృ స్పందవర్జితం*
నిరాశం గతసందేహం చిత్తం ముక్తస్య రాజతే

ముక్తస్య చిత్తం ఉద్విగ్నం న, సంతుష్టం చ న, అకర్తృ స్పంద-వర్జితం నిరాశం గత-సందేహం రాజతే

విడుదలపొందినవాని చిత్తము కలత చెందదు, పొంగిపోదు, 'నేను కర్త' అనుకొనదు, చలించదు. (అందు) ఆశలు, సందేహములు లేనిదై వెలుగొందును.

18.31 *నిర్ధ్యాతుం చేష్టితుం వాపి యచ్చిత్తం న ప్రవర్తతే*
నిర్నిమిత్తమిదం కింతు నిర్ధ్యాయతి విచేష్టతే

యత్ చిత్తం నిర్ధ్యాతుం చేష్టితుం వా అపి న ప్రవర్తతే కింతు ఇదం నిర్నిమిత్తం నిర్ధ్యాయతి విచేష్టతే

ధ్యానించుట కాని, వ్యవహరించుట కాని పూనని చిత్తము – కారణము లేకయే ధ్యానించును, వ్యవహరించును.

18.32 *తత్త్వం యథార్థమాకర్ణ్య మందః ప్రాప్నోతి మూఢతాం*
అథవా యాతి సంకోచం అమూఢః కోఽపి మూఢవత్

మందః యథార్థం తత్త్వం ఆకర్ణ్య మూఢతాం ప్రాప్నోతి, అథవా సంకోచం యాతి, అమూఢః కః అపి మూఢవత్ (ప్రాప్నోతి)

సరిగా గ్రహించలేనివాడు – అసలైన జ్ఞానమును విని (తెలిసికొనలేక), బుద్ధి పనిచేయని లేదా, ముడుచుకొన్న స్థితిని పొందుచున్నాడు. ఒకానొక జ్ఞానియున్నూ (తెలిసికొని) మూఢునివలె అగుచున్నాడు. (బుద్ధి–ఆగిపోయిన స్థితిని — నిశ్చలతను పొందుచున్నాడు.)

18.33 *ఏకాగ్రతా నిరోధో వా మూఢైరభ్యస్యతే భృశం*
ధీరాః కృత్యం న పశ్యంతి సుప్తవత్స్వపదే స్థితాః

మూఢైః ఏకాగ్రతా నిరోధః వా భృశం అభ్యస్యతే, ధీరాః స్వపదే స్థితాః సుప్తవత్ కృత్యం న పశ్యంతి

సరిగా గ్రహించలేనివారు ఏకాగ్రతను, సమాధిని ఎక్కువగా పూనుచున్నారు. ధీరులు – తమ స్థితిలో ఉండుచు, నిద్రించుచున్నవారివలె, 'ఇది చేయవలెను' అనుటను ఎరుగకున్నారు.

18.34 *అప్రయత్నాత్ ప్రయత్నాద్ వా మూఢో నాప్నోతి నిర్వృతిం*
తత్త్వనిశ్చయమాత్రేణ ప్రాజ్ఞో భవతి నిర్వృతః

మూఢః అప్రయత్నాత్ ప్రయత్నాత్ వా నిర్వృతిం న ఆప్నోతి, ప్రాజ్ఞః తత్త్వ–నిశ్చయ–మాత్రేణ నిర్వృతః భవతి

సరిగా గ్రహించలేనివాడు – ప్రయత్నించకున్నను, లేక ప్రయత్నించినను, శాంతిని పొందలేకున్నాడు. జ్ఞాని – యథార్థస్థితిని నిశ్చయించిన మాత్రముననే శాంతిని పొందుచున్నాడు.

18.35 *శుద్ధం బుద్ధం ప్రియం పూర్ణం నిష్ప్రపంచం నిరామయమ్*
ఆత్మానం తం న జానంతి తత్రాభ్యాసపరా జనాః

శుద్ధం బుద్ధం ప్రియం పూర్ణం నిష్ప్రపంచం నిరామయం ఆత్మానం తం తత్ర అభ్యాసపరాః జనాః న జానంతి

నిర్మలము, చైతన్యము, సుఖము, కొరతలేనిది, ప్రపంచమును అంటనిది, కష్టము లేనిది – అయిన ఆత్మను – దానికై 'ప్రయత్నించు'వారు తెలియరు.

18.36 *నాప్నోతి కర్మణా మోక్షం విమూఢోఽభ్యాసరూపిణా*

ధన్యో విజ్ఞానమాత్రేణ ముక్తస్తిష్ఠత్యవిక్రియః

విమూఢః అభ్యాసరూపిణా కర్మణా మోక్షం న ఆప్నోతి, ధన్యః విజ్ఞాన-మాత్రేణ అవిక్రియః ముక్తః తిష్ఠతి

తెలిసికొనచాలనివాడు ప్రయత్న-కర్మచే (ఎంతో చేసియు) మోక్షమును పొందకున్నాడు. అదృష్టవంతుడు తెలిసినంత మాత్రముననే, చేయుట అనునది లేకయే, ముక్తుడగుచున్నాడు.

18.37 *మూఢో నాప్నోతి తద్బ్రహ్మ యతో భవితుమిచ్ఛతి*
అనిచ్ఛన్నపి ధీరో హి పరబ్రహ్మస్వరూపభాక్

మూఢః యతః బ్రహ్మ భవితుం ఇచ్ఛతి (తతః) తత్ న ఆప్నోతి, ధీరః హి అనిచ్ఛన్ అపి పరబ్రహ్మ-స్వరూపభాక్ (భవతి)

తెలిసికొనచాలనివాడు – బ్రహ్మగా అగుటకు 'కోరు'చున్నాడు. కనుకనే దానిని పొందలేకున్నాడు. జ్ఞాని అయితే, కోరకున్నను పరబ్రహ్మ-అనుభవము కలవాడే.

18.38 *నిరాధారా గ్రహవ్యగ్రా మూఢాః సంసారపోషకాః*
ఏతస్యానర్థమూలస్య మూలచ్ఛేదః కృతో బుధైః

నిరాధారాః గ్రహవ్యగ్రాః మూఢాః సంసారపోషకాః, బుధైః ఏతస్య అనర్థ-మూలస్య మూల-చ్ఛేదః కృతః

తగిన (జ్ఞాన) ఆధారము లేనివారు, (ఏదో) పొందుటకై తపించువారు, తగిన బుద్ధి కుశలత లేనివారు – ఈ జగత్తు-చక్రమును నిలబెట్టుచున్నారు. జ్ఞానులు ఈ దుఃఖమూలమైనదాని (సంసారపు) మూలమును (అజ్ఞానమును) త్రెంచివేయుచున్నారు.

18.39 *న శాంతిం లభతే మూఢో యతః శమితుమిచ్ఛతి*
ధీరస్తత్త్వం వినిశ్చిత్య సర్వదా శాంతమానసః

మూఢః యతః శమితుం ఇచ్ఛతి (తతః) శాంతిం న లభతే, ధీరః తత్త్వం వినిశ్చిత్య సర్వదా శాంత-మానసః (అస్తి)

బుద్ధి-కుశలత లేనివాడు శాంతిని పొందుటకు 'కోరుటచే' దానిని పొందలేకున్నాడు. జ్ఞాని – యథార్థమును చక్కగా నిశ్చయించి, ఎల్లపుడును శాంతమైన మనసుతో ఉండును.

18.40 *క్వాత్మనో దర్శనం తస్య యద్దృష్టమవలంబతే*
ధీరాస్తం తం న పశ్యంతి పశ్యంత్యాత్మానమవ్యయమ్

యత్ దృష్టం అవలంబతే తస్య క్వ ఆత్మనః దర్శనం, ధీరాః తం తం న పశ్యంతి, అవ్యయమ్ ఆత్మానం పశ్యంతి

చూడబడుదానిపై (దృశ్య-పదార్థములపై, సగుణ-సాకార ధ్యానములపై) ఆధారపడువానికి – (చూడబడని) ఆత్మదర్శనము ఎక్కడ? జ్ఞానులు వానిని, వీనిని చూడరు. నాశములేని ఆత్మనే చూచెదరు.

18.41 *క్వ నిరోధో విమూఢస్య యో నిర్బంధం కరోతి వై*
స్వారామస్యైవ ధీరస్య సర్వదాసావకృత్రిమః

యః నిర్బంధం కరోతి వై (తస్య) విమూఢస్య క్వ నిరోధః, స్వారామస్య ధీరస్య ఏవ అసౌ సర్వదా అకృత్రిమః

తెలియు శక్తి–లేనివాడు (మనసును ఆపుటకై) మొండితనము చేసినచో నిశ్చలత కుదురునా? ఆత్మయందు విశ్రాంతిగా ఉండు జ్ఞానికి మాత్రమే – అది (నిశ్చలత) ఎల్లపుడు సహజముగా ఉండును.

18.42 *భావస్య భావకః కశ్చిత్ న కించిద్భావకోఽపరః*
ఉభయాభావకః కశ్చిత్ ఏవమేవ నిరాకులః

కశ్చిత్ భావస్య భావకః, అపరః న–కించిత్ భావకః, కశ్చిత్ ఏవ ఉభయ–అభావకః ఏవం నిరాకులః

ఒకడు 'ఉన్నదానిని' తలపోయును. మరొకడు 'కొంచెమునూ–లేనిదానిని' తలపోయును. ఒకానొకడు (జ్ఞాని) రెంటిని తలపోయక, అట్లే నిశ్చలుడై ఉండును.

18.43 *శుద్ధమద్వయమాత్మానం భావయంతి కుబుద్ధయః*
న తు జానంతి సంమోహాత్ యావజ్జీవమనిర్వృతాః

కు–బుద్ధయః శుద్ధం అద్వయం ఆత్మానం భావయంతి, న తు జానంతి, సంమోహాత్ యావజ్జీవం అనిర్వృతాః (సంతి)

తగిన–బుద్ధి–లేనివారు – నిర్మలమైన, రెండవదిలేని ఆత్మను 'ధ్యానించుచున్నారు'. కాని ఎరుగలేరు. అజ్ఞానమువలన – జీవితమంతయు సుఖమును పొందలేరు.

18.44 *ముముక్షోర్బుద్ధిరాలంబం అంతరేణ న విద్యతే*
నిరాలంబైవ నిష్కామా బుద్ధిర్ముక్తస్య సర్వదా

ముముక్షోః బుద్ధిః ఆలంబం అంతరేణ న విద్యతే, ముక్తస్య బుద్ధిః సర్వదా నిరాలంబా నిష్కామా ఏవ (భవతి)

మోక్షమును కోరువాని మనసు – (విచారణ, ధ్యానములకై) ఒక ఆధారము లేకుండా ఉండలేదు. మోక్షమును పొందినవాని మనసు – ఎల్లపుడు ఆధారము లేనిదై, కోరిక లేనిదై ఉండును.

18.45 *విషయద్వీపినో వీక్ష్య చకితాః శరణార్థినః*
విశంతి ఝటితి క్రోడం నిరోధైకాగ్రసిద్ధయే

విషయ–ద్వీపినః వీక్ష్య చకితాః శరణార్థినః ఝటితి నిరోధ–ఏకాగ్రసిద్ధయే క్రోడం విశంతి

విషయములు అను పులులను చూచి భయముచెంది, శరణముకోరుచు – (మనసును) ఆపుట, ఒక దానిపై నిలుపుట (అను సాధనల) కొరకు త్వరతో గుహలను చేరుచున్నారు.

18.46 *నిర్వాసనం హరిం దృష్ట్వా తూష్ణీం విషయదంతినః*
పలాయంతే న శక్తాస్తే సేవంతే కృతచాటవః

నిర్వాసనం హరిం దృష్ట్వా విషయ–దంతినః తూష్ణీం పలాయంతే, న శక్తాః తే కృతచాటవః సేవంతే

'వాసనలు–లేకుండుట' అను సింహమును (జ్ఞానిని) చూచి 'విషయములు' అను ఏనుగులు ఊరక పారిపోవును. (పారిపోవుట) కుదరనిచో పొగడ్తలతో (జ్ఞానిని) సేవించును.

18.47 *న ముక్తికారికాం ధత్తే నిశ్శంకో యుక్తమానసః*
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్ అశ్నన్నాస్తే యథాసుఖమ్

నిశ్శంకః యుక్త–మానసః ముక్తి–కారికాం న ధత్తే, పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్ అశ్నన్ యథా–సుఖమ్ ఆస్తే

సంశయములు లేనివాడు, మనసును జ్ఞానముతో నింపినవాడు – ముక్తి–సాధనములను పూనడు. చూచుచు, వినుచు, తాకుచు, వాసనచూచుచు, తినుచు — ఎట్లున్న సుఖమో అట్లుండును.

18.48 *వస్తుశ్రవణమాత్రేణ శుద్ధబుద్ధిర్నిరాకులః*
నైవాచారమనాచారం ఔదాస్యం వా ప్రపశ్యతి

శుద్ధ–బుద్ధిః వస్తు–శ్రవణ–మాత్రేణ నిరాకులః, ఆచారం అనాచారం ఔదాస్యం వా న ప్రపశ్యతి ఏవ

నిర్మలమైన మనసు కలవాడు (ఆత్మ) వస్తువును వినినంత మాత్రముచేతనే హాయిని పొందుచున్నాడు. అతని దృష్టిలో – మంచి నడత, చెడు నడత, పట్టించుకొనకపోవుట ఉండవు.

18.49 *యదా యత్కర్తుమాయాతి తదా తత్కురుతే ఋజుః*
శుభం వాప్యశుభం వాపి తస్య చేష్టా హి బాలవత్

ఋజుః యదా యత్కర్తుం ఆయాతి తదా తత్ కురుతే, శుభం వా అపి అశుభం వా అపి తస్య చేష్టా బాలవత్ హి

చక్కని జ్ఞానము కలవాడు ఎప్పటికేది వచ్చిన – దానిని చేయును. శుభమైనను, అశుభమైనను – అతని పనులు పిల్లవాని పనులవంటివే.

18.50 *స్వాతంత్ర్యాత్సుఖమాప్నోతి స్వాతంత్ర్యాల్లభతే పరం*
స్వాతంత్ర్యాన్నిర్వృతిం గచ్ఛేత్ స్వాతంత్ర్యాత్పరమం పదం

స్వాతంత్ర్యాత్ సుఖం ఆప్నోతి, స్వాతంత్ర్యాత్ పరం లభతే, స్వాతంత్ర్యాత్ నిర్వృతిం గచ్ఛేత్, స్వాతంత్ర్యాత్ పరమం పదం (గచ్ఛేత్)

(జ్ఞాని) స్వతంత్రముగా (మరొకదానిపై ఆధారపడకుండా) సుఖమును పొందును. స్వతంత్రముగా గొప్ప స్థితిని పడయును. స్వతంత్రముగా శాంతిని అనుభవించును. స్వతంత్రముగా అత్యుత్తమ–స్థితిలో ఉండును.

18.51 *అకర్తృత్వమభోక్తృత్వం స్వాత్మనో మన్యతే యదా*
తదా క్షీణా భవంత్యేవ సమస్తాశ్చిత్తవృత్తయః

యదా అకర్తృత్వం అభోక్తృత్వం స్వ–ఆత్మనః మన్యతే, తదా సమస్తాః చిత్తవృత్తయః క్షీణాః భవంతి ఏవ

'చేయునది కాదు', 'అనుభవించునది కాదు' – అని తన ఆత్మను గురించి తెలిసినపుడు అన్ని మనోకార్యములు తరగిపోవును.

18.52 *ఉచ్ఛృంఖలాప్యకృతికా స్థితిర్ధీరస్య రాజతే*
న తు సస్పృహచిత్తస్య శాంతిర్మూఢస్య కృత్రిమా

ధీరస్య స్థితిః ఉచ్ఛృంఖలా అపి అకృతికా రాజతే, తు స–స్పృహ–చిత్తస్య న, మూఢస్య శాంతిః కృత్రిమా

జ్ఞానిస్థితి అదుపు–లేనట్లుగా ఉన్నను, సహజమై వెలుగొందును. (ప్రపంచముపై) ఆసక్తి కలవాని చిత్తము అయితే అట్లుండదు. అజ్ఞానియొక్క శాంతి కల్పనయే. (సహజము కాదు.)

18.53 *విలసంతి మహాభోగైః విశంతి గిరిగహ్వరాన్*
నిరస్తకల్పనా ధీరాః అబద్ధా ముక్తబుద్ధయః

నిరస్త–కల్పనాః అబద్ధాః ముక్త–బుద్ధయః ధీరాః మహాభోగైః విలసంతి (వా) గిరి–గహ్వరాన్ విశంతి

మనోకల్పనలు లేనివారు, బంధము లేనివారు, బుద్ధిలోని వాసనలు పోయినవారు – అయిన జ్ఞానులు మహాభోగములలో తేలియాడవచ్చును. లేదా, కొండగుహలలో దూరవచ్చును. (ఎట్లైనను ఉండవచ్చును).

18.54 *శ్రోత్రియం దేవతాం తీర్థం అంగనాం భూపతిం ప్రియమ్*
దృష్ట్వా సంపూజ్య ధీరస్య న కాపి హృది వాసనా

శ్రోత్రియం దేవతాం తీర్థం అంగనాం భూపతిం ప్రియం దృష్ట్వా సంపూజ్య ధీరస్య హృది కా అపి వాసనా న (భవతి)

వేదవిదుని, దేవతను, పుణ్యస్థలమును, స్త్రీని, రాజును, ప్రియమైనదానిని – చూచినపుడు, పూజించినపుడు జ్ఞానికి మనసునందు ఏ వాసనయు ఉండదు.

18.55 *భృత్యైః పుత్రైః కలత్రైశ్చ దౌహిత్రైశ్చాపి గోత్రజైః*
విహస్య ధిక్కృతో యోగీ న యాతి వికృతిం మనాక్

భృత్యైః పుత్రైః కలత్రైః దౌహిత్రైః చ అపి గోత్రజైః విహస్య ధిక్కృతః యోగీ మనాక్ వికృతిం న యాతి

సేవకులు, కొడుకులు, భార్యలు, మనుమలు, బంధువులు నవ్వి, ఛీ-కొట్టినను - జ్ఞాని కొంచెమైనను వికారమును పొందడు.

18.56 *సంతుష్టోఽపి న సంతుష్టః ఖిన్నోఽపి న చ ఖిద్యతే*
తస్యాశ్చర్యదశాం తాం తాం తాదృశా ఏవ జానతే

న సంతుష్టః అపి సంతుష్టః, ఖిన్నః అపి న చ ఖిద్యతే, తస్య తాం తాం ఆశ్చర్య-దశాం తాదృశాః ఏవ జానతే

తృప్తిని పొందకున్నను తృప్తిని పొందును. దుఃఖించినను దుఃఖించడు. అతని (జ్ఞానియొక్క) ఆయా వింత స్థితులను అట్టివారే ఎరుగకలరు.

18.57 *కర్తవ్యతైవ సంసారో న తాం పశ్యంతి సూరయః*
శూన్యాకారా నిరాకారా నిర్వికారా నిరామయాః

కర్తవ్యతా ఏవ సంసారః, శూన్యాకారాః నిరాకారాః నిర్వికారాః నిరామయాః సూరయః తాం న పశ్యంతి

కర్తవ్యమే (బాధ్యతయే) సంసారము (బంధము). శూన్య-ఆకారులు, ఆకారములేనివారు, వికారములేనివారు, హాయిగాఉన్నవారు - (అయిన జ్ఞానులు) దానిని (కర్తవ్యమును) చూడరు.

18.58 *అకుర్వన్నపి సంక్షోభాత్ వ్యగ్రః సర్వత్ర మూఢధీః*
కుర్వన్నపి తు కృత్యాని కుశలో హి నిరాకులః

మూఢ-ధీః అకుర్వన్ అపి సంక్షోభాత్ సర్వత్ర వ్యగ్రః, కుశలః కృత్యాని కుర్వన్ అపి తు నిరాకులః హి

తెలిసికొనలేనివాడు చేయకున్నను లోన అలజడివలన ఎల్లెడల దుఃఖించును. నేర్పరి అయినవాడు (జ్ఞాని) పనుల చేయుచున్నను ప్రశాంతముగా ఉండును.

18.59 *సుఖమాస్తే సుఖం శేతే సుఖమాయాతి యాతి చ*
సుఖం వక్తి సుఖం భుంక్తే వ్యవహారేఽపి శాంతధీః

శాంతధీః వ్యవహారే అపి సుఖం ఆస్తే, సుఖం శేతే, సుఖం ఆయాతి, యాతి చ, సుఖం వక్తి, సుఖం భుంక్తే

శాంత-మనసు కలవాడు (జ్ఞాని) వ్యవహారమునందును సుఖముగా కూర్చుండును. సుఖముగా పరుండును. సుఖముగా వచ్చును, పోవును. సుఖముగా మాట్లాడును, సుఖముగా భుజించును.

18.60 *స్వభావాద్యస్య నైవార్తిః లోకవద్వ్యవహారిణః*
మహాహ్రద ఇవాక్షోభ్యో గతక్లేశః సుశోభతే

లోకవత్ వ్యవహారిణః (అపి) స్వభావాత్ యస్య ఆర్తిః ఏవ న, (సః), మహాహ్రదః ఇవ అక్షోభ్యః, గత-క్లేశః సుశోభతే

లోకులవలె వ్యవహారమునందున్నను - సహజముగనే బాధ లేనివాడు (జ్ఞాని) - గొప్ప కొలనువలె కలత లేనివాడై, దుఃఖములేనివాడై వెలుగొందును.

18.61 *నివృత్తిరపి మూఢస్య ప్రవృత్తి రుపజాయతే*
ప్రవృత్తిరపి ధీరస్య నివృత్తిఫలభాగినీ

మూఢస్య నివృత్తిః అపి ప్రవృత్తిః ఉపజాయతే, ధీరస్య ప్రవృత్తిః అపి నివృత్తి-ఫలభాగినీ

తెలియనివాని "కర్మలు-మానుట" కూడ (మానవలెనను అహంకారము వలన) - చేసిన ఫలమునే ఇచ్చును. జ్ఞాని చేతలు కూడ "విడిచిన-ఫలము"ను కలిగించును.

18.62 *పరిగ్రహేషు వైరాగ్యం ప్రాయో మూఢస్య దృశ్యతే*
దేహే విగలితాశస్య క్వ రాగః క్వ విరాగతా

మూఢస్య ప్రాయః పరిగ్రహేషు వైరాగ్యం దృశ్యతే, దేహే విగలిత-ఆశస్య రాగః క్వ విరాగతా క్వ

(ఆత్మను) తెలియనివానియందు బహుశః విషయములఎడ వైరాగ్యము కనిపించవచ్చును. దేహమునందు ఆసక్తి నశించినవానికి రాగము ఎక్కడ? విరాగము ఎక్కడ?

18.63 *భావనాభావనాసక్తా దృష్టిర్మూఢస్య సర్వదా*
భావ్యభావనయా సా తు స్వస్థస్యాదృష్టిరూపిణీ

మూఢస్య దృష్టిః సర్వదా భావనా-అభావనా-సక్తా (భవతి), స్వస్థస్య తు సా భావ్య-భావనయా అదృష్టిరూపిణీ (భవతి)

(ఆత్మను) తెలియలేనివాని దృష్టి — ఆలోచన, ఆలోచన లేకుండుట (ధ్యానము, నిశ్చలత) — అనువానిపై ఉండును. తనయందు నిలిచిఉండువానికి (జ్ఞానికి) అది (దృష్టి) - భావించవలసినదానిని (ఆత్మను) భావించునదై — దృష్టి కానట్లు (వెలుపల దేనినీ పట్టించుకొనక) ఉండును.

18.64 *సర్వారంభేషు నిష్కామో యశ్చరేద్బాలవన్మునిః*
న లేపస్తస్య శుద్ధస్య క్రియమాణేఽపి కర్మణి

యః మునిః సర్వ-ఆరంభేషు నిష్కామః బాలవత్ చరేత్ తస్య శుద్ధస్య కర్మణి క్రియమాణే అపి లేపః న

సమస్త ప్రయత్నములందు కోరికలేక, పిల్లవాని రీతి వ్యవహరించు మననశీలుడు – కర్మలను ఆచరించుచున్నను —పవిత్రుడైన అతనికి అవి (ఆ కర్మలు) అంటవు.

18.65 *స ఏవ ధన్య ఆత్మజ్ఞః సర్వభావేషు యః సమః*
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్ అశ్నన్నిస్తర్షమానసః

యః నిస్తర్షమానసః ఆత్మజ్ఞః పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్ అశ్నన్ సర్వభావేషు సమః సః ఏవ ధన్యః

చూచుచు, వినుచు, తాకుచు, వాసన చూచుచు, తినుచు — అన్నిటియందును సముడై, మనసును దాటిన ఆత్మజ్ఞుడే – అదృష్టవంతుడగుచున్నాడు.

18.66 *క్వ సంసారః క్వ చాభాసః క్వ సాధ్యం క్వ చ సాధనమ్*
ఆకాశస్యేవ ధీరస్య నిర్వికల్పస్య సర్వదా

ఆకాశస్య ఇవ సర్వదా నిర్వికల్పస్య ధీరస్య సంసారః క్వ చ ఆభాసః క్వ సాధ్యం క్వ చ సాధనమ్ క్వ

ఆకాశమువలె ఎన్నడును చలించకుండునట్టి జ్ఞానికి – సంసారము (ప్రపంచమున తిరుగులాట) ఎక్కడ? ఆభాస (ప్రపంచము తోచుట) ఎక్కడ? సాధించవలసినది ఎక్కడ? సాధనము ఎక్కడ?

18.67 *స జయత్యర్థసంన్యాసీ పూర్ణస్వరసవిగ్రహః*
అకృత్రిమోఽనవచ్ఛిన్నే సమాధిర్యస్య వర్తతే

యస్య అనవచ్ఛిన్నే అకృత్రిమః సమాధిః వర్తతే సః అర్థ–సంన్యాసీ పూర్ణ–స్వ–రస–విగ్రహః జయతి

ప్రయత్నము లేకయే ఎడతెగని–సమాధిలో ఉండువాడు, విషయములను వదలినవాడు, కొరతలేని ఆనందము స్వరూపముగా కలవాడు – వెలుగొందును.

18.68 *బహునాత్ర కిముక్తేన జ్ఞాతతత్త్వో మహాశయః*
భోగమోక్షనిరాకాంక్షీ సదా సర్వత్ర నీరసః

అత్ర బహునా ఉక్తేన కిం, జ్ఞాత–తత్త్వః మహాశయః భోగ–మోక్ష–నిరాకాంక్షీ సదా సర్వత్ర నీరసః

ఇందు మరీ చెప్పవలసినది ఏమున్నది? తత్త్వమెరిగిన మహాశయుడు, భోగము–మోక్షములను (రెంటినీ) కోరనివాడు – ఎల్లపుడు, దేనియందును – రుచిలేనివాడై ఉండును.

18.69 *మహదాది జగద్ద్వైతం నామమాత్రవిజృంభితం*
విహాయ శుద్ధబోధస్య కిం కృత్యమవశిష్యతే

నామ–మాత్ర–విజృంభితం మహత్–ఆది జగత్–ద్వైతం విహాయ శుద్ధబోధస్య కిం కృత్యం అవశిష్యతే

పేరుకు మాత్రమే విస్తరించినట్టి (యథార్థముగా లేని) మహత్తు (సృష్టిక్రమములో ఇంకను వెలువడని సూక్ష్మరూపము) మొదలుగా కల జగత్తును వదలిన శుద్ధజ్ఞాన స్వరూపునికి — 'చేయవలసినది' ఏమి ఉండును?

18.70 *భ్రమభూతమిదం సర్వం కించిన్నాస్తీతి నిశ్చయీ*
అలక్ష్యస్ఫురణః శుద్ధః స్వభావేనైవ శామ్యతి

భ్రమ–భూతం–ఇదం సర్వం కించిత్ న అస్తి ఇతి నిశ్చయీ అలక్ష్య–స్ఫురణః శుద్ధః స్వభావేన ఏవ శామ్యతి

భ్రమవలన–తోచు ఈ సమస్తము కొంచెమును లేదు — అని నిశ్చయించి, తెలియబడని–దానిని అనుభవములో చూచునట్టి శుద్ధచిత్తుడు స్వభావముగనే శాంతిని పొందుచున్నాడు.

18.71 *శుద్ధస్ఫురణరూపస్య దృశ్యభావమపశ్యతః*
క్వ విధిః క్వ చ వైరాగ్యం క్వ త్యాగః క్వ శమోఽపి వా

శుద్ధ–స్ఫురణ–రూపస్య దృశ్య–భావం అపశ్యతః విధిః క్వ చ వైరాగ్యం క్వ త్యాగః క్వ శమః అపి వా క్వ

శుద్ధ–అనుభవ రూపియు, దృశ్యమును గమనించనివాడును — అయినవానికి నియమము ఎక్కడ? వైరాగ్యము ఎక్కడ? త్యాగము ఎక్కడ? మనసు ఆగుట ఎక్కడ?

18.72 *స్ఫురతోఽనంతరూపేణ ప్రకృతిం చ న పశ్యతః*
క్వబంధః క్వ చ వా మోక్షః క్వ హర్షః క్వ విషాదితా

అనంత–రూపేణ స్ఫురతః ప్రకృతిం చ న పశ్యతః బంధః క్వ చ వా మోక్షః క్వ హర్షః క్వ విషాదితా క్వ

అనంతరూపమున వెలుగుచు, ప్రకృతిని గమనించనివానికి – బంధము ఎక్కడ? మరి మోక్షము ఎక్కడ? సంతోషము ఎక్కడ? దుఃఖము ఎక్కడ?

18.73 బుద్ధిపర్యంతసంసారే మాయామాత్రం వివర్తతే
నిర్మమో నిరహంకారో నిష్కామః శోభతే బుధః

బుద్ధి–పర్యంత–సంసారే మాయా–మాత్రం వివర్తతే, బుధః నిర్మమః నిరహంకారః నిష్కామః శోభతే

జ్ఞానము–కలుగగానే–నశించు సంసారమునందు మాయయే విస్తరించుచున్నది. జ్ఞాని – 'నాది, నేను' అనునవిలేక, కోరికలేక – వెలుగుచున్నాడు.

18.74 *అక్షయం గతసంతాపం ఆత్మానం పశ్యతో మునేః*
క్వ విద్యా చ క్వ వా విశ్వం క్వ దేహోఽహం మమేతి వా

అక్షయం గత–సంతాపం ఆత్మానం పశ్యతః మునేః విద్యా చ క్వ వా విశ్వం క్వ దేహః అహం మమేతి వా క్వ

నశించనిది, దుఃఖము లేనిది అయిన ఆత్మను చూచు మునికి – విద్య ఎక్కడ? విశ్వము ఎక్కడ? దేహము ఎక్కడ? 'నేను–నాది' ఎక్కడ?

18.75 *నిరోధాదీని కర్మాణి జహాతి జడధీర్యది*
మనోరథాన్ ప్రలాపాంశ్చ కర్తుమాప్నోత్యతత్–క్షణాత్

జడధీః నిరోధ–ఆదీని కర్మాణి యది జహాతి, అతత్ క్షణాత్ మనోరథాన్ ప్రలాపాన్ చ కర్తుం ఆప్నోతి

జ్ఞానము పొందచాలనివాడు (మనసు) నిగ్రహించుట మొదలైన అభ్యాసములను వదలెనేని, అప్పటికప్పుడే కోరికలు, మాటలు మొదలగును.

18.76 *మందః శ్రుత్వాపి తద్వస్తు న జహాతి విమూఢతాం*
నిర్వికల్పో బహిర్యత్నాత్ అంతర్విషయలాలసః

మందః తత్ వస్తు శ్రుత్వా అపి విమూఢతాం న జహాతి, బహిః యత్నాత్ నిర్వికల్పః (అపి) అంతః విషయ–లాలసః (భవతి)

జ్ఞానము పొందచాలనివాడు దానిని (ఆత్మను) గురించి విన్నను అజ్ఞానమును విడువడు. బాహ్యమున – ప్రయత్నముతో – నిశ్చలముగా ఉన్నను, లోన విషయధ్యానముతోనే ఉండును.

18.77 *జ్ఞానాద్గలితకర్మా యో లోకదృష్ట్యాపి కర్మకృత్*
నాప్నోత్యవసరం కర్తుం వక్తుమేవ న కించన

యః జ్ఞానాత్–గలిత–కర్మా లోక–దృష్ట్యా కర్మకృత్ అపి, కర్తుం అవసరం న ఆప్నోతి, కించన వక్తుం ఏవ న (అవసరం ఆప్నోతి)

జ్ఞానమువలన–జారిపోయిన–కర్మ–కలవాడు (జ్ఞాని) లోకదృష్టికి చేయుచున్నట్లున్నను, (అతనికి) చేయవలసిన అవసరము ఉండదు. చెప్పవలసిన అవసరమున్నూ ఉండదు.

18.78 *క్వ తమః క్వ ప్రకాశో వా హానం క్వ చ న కించన*
నిర్వికారస్య ధీరస్య నిరాతంకస్య సర్వదా

సర్వదా నిర్వికారస్య నిరాతంకస్య ధీరస్య తమః క్వ ప్రకాశః క్వ హానం వా క్వ చ కించన న

ఎప్పుడును వికారములు లేక, అడ్డు లేక – ఉండు జ్ఞానికి చీకటి ఎక్కడ? వెలుతురు ఎక్కడ? నశింపు ఎక్కడ? ఏదియు కొంచెమును ఉండదు.

18.79 *క్వ ధైర్యం క్వ వివేకిత్వం క్వ నిరాతంకతాపి వా*

అనిర్వాచ్యస్వభావస్య నిఃస్వభావస్య యోగినః

అనిర్వాచ్య-స్వభావస్య నిః-స్వభావస్య యోగినః క్వ ధైర్యం క్వ వివేకిత్వం క్వ నిరాతంకతా అపి వా

చెప్పచాలని స్వభావము కల – అసలు స్వభావమే లేని – యోగికి ధైర్యము ఎక్కడ? వివేకము ఎక్కడ? సాహసము ఎక్కడ?

18.80 *న స్వర్గో నైవ నరకో జీవన్ముక్తిర్న చైవ హి*
బహునాత్ర కిముక్తేన యోగదృష్ట్యా న కించన

స్వర్గః న నరకః న ఏవ, జీవన్ముక్తిః చ న ఏవ హి, బహునా అత్ర కిం ఉక్తేన యోగ-దృష్ట్యా కించన న

స్వర్గము లేదు, నరకమునూ లేదు, జీవన్ముక్తి(బ్రతికిఉండగనే-ముక్తి)యునూ లేదు. ఎక్కువగా చెప్పనేల? యోగదృష్టిలో ఏదియును లేదు.

18.81 *నైవ ప్రార్థయతే లాభం నాలాభేనానుశోచతి*
ధీరస్య శీతలం చిత్తం అమృతేనైవ పూరితం

(ధీరః) లాభం ప్రార్థయతే న ఏవ, అలాభేన న అనుశోచతి, ధీరస్య చిత్తం శీతలం అమృతేన ఏవ పూరితం

జ్ఞాని 'మరిన్ని-మరింత'ను కోరడు. లభించకపోయిన శోకించడు. జ్ఞాని-చిత్తము చల్లని అమృతముచే నిండిఉండును.

18.82 *న శాంతం స్తౌతి నిష్కామో న దుష్టమపి నిందతి*
సమదుఃఖసుఖస్తృప్తః కించిత్ కృత్యం న పశ్యతి

నిష్కామః శాంతం న స్తౌతి, దుష్టం అపి న నిందతి, సమ-దుఃఖ-సుఖః, తృప్తః, కించిత్ కృత్యం న పశ్యతి

కోరికలు-పోయినవాడు – శాంతముగా-ఉన్నవానిని పొగడడు, దుష్టుని నిందింపడు. సుఖ-దుఃఖములయందు సముడై, తృప్తుడై – ఏ కొంచెము కర్తవ్యమును భావించడు.

18.83 *ధీరో న ద్వేష్టి సంసారం ఆత్మానం న దిదృక్షతి*
హర్షామర్షవినిర్ముక్తో న మృతో న చ జీవతి

ధీరః సంసారం న ద్వేష్టి, ఆత్మానం న దిదృక్షతి, హర్ష-అమర్ష-వినిర్ముక్తః న మృతః న చ జీవతి

జ్ఞాని సంసారమును ద్వేషింపడు, ఆత్మను చూడకోరడు. సంతోషము, కోపముల నుండి విడుదల పొందినవాడై — చనిపోయినట్లు కాక, బ్రతికిఉన్నట్లును కాక ఉండును.

18.84 *నిఃస్నేహః పుత్రదారాదౌ నిష్కామో విషయేషు చ*
నిశ్చింతః స్వశరీరేఽపి నిరాశః శోభతే బుధః

బుధః పుత్ర–దారాదౌ నిఃస్పృహః, విషయేషు చ నిష్కామః, స్వశరీరే అపి నిశ్చింతః నిరాశః శోభతే

జ్ఞాని పుత్రదారాదులయందు ప్రీతిని చెందడు. విషయములయందు కోరిక చేయడు. తన దేహమును కూర్చియు యోచింపడు. ఆశలు లేనివాడై వెలుగొందును.

18.85 *తుష్టిః సర్వత్ర ధీరస్య యథాపతితవర్తినః*
స్వచ్ఛందం చరతో దేశాన్ యత్రాస్తమితశాయినః

యథా–పతిత–వర్తినః స్వచ్ఛందం దేశాన్ చరతః యత్ర–అస్తమిత–శాయినః ధీరస్య సర్వత్ర తుష్టిః

(తానుగా ఏమియు పూనక) వచ్చిపడినవానిని చేయుచు, స్వేచ్ఛగా దేశములను తిరుగుచు, (సూర్యుడు) అస్తమించిన చోట పరుండుచు (ఒక స్థిరనివాసము లేకుండా) – ధీరుడు ఎల్లెడల తృప్తితో ఉండును.

18.86 *పతతూదేతు వా దేహో నాస్య చింతా మహాత్మనః*
స్వభావభూమివిశ్రాంతి విస్మృతాశేష సంసృతేః

స్వభావ–భూమి–విశ్రాంతి–విస్మృత–అశేష–సంసృతేః మహాత్మనః దేహః పతతు ఉదేతు వా అస్య చింతా న

స్వభావ (ఆత్మ) స్థితియందు విశ్రాంతిని పొందుటవలన సంసారమునంతయు మరచిన మహాత్మునకు – దేహము పడును కాక, లేచును కాక! దాని యోచన ఉండదు.

18.87 *అకించనః కామచారో నిర్ద్వంద్వశ్ఛిన్నసంశయః*
అసక్తః సర్వభావేషు కేవలో రమతే బుధః

అకించనః కామచారః నిర్ద్వంద్వః ఛిన్న–సంశయః సర్వభావేషు అసక్తః కేవలః బుధః రమతే

కొంచెమైనను (నాది అనునది) లేనివాడు, ఇచ్ఛవచ్చినట్లు నడచువాడు, ద్వంద్వములు (సుఖదుఃఖములు, మంచిచెడులు వంటి జంటలు) లేనివాడు, సందేహములు తెగిపోయినవాడు, ఏ పదార్థములతోను అంటుకొననివాడు, ఒక్కడే అయినవాడు – అయిన జ్ఞాని వినోదించుచున్నాడు.

18.88 *నిర్మమః శోభతే ధీరః సమలోష్టాశ్మకాంచనః*
సుభిన్నహృదయగ్రంథిః వినిర్ధూతరజస్తమః

నిర్మమః సమ–లోష్ట–అశ్మ–కాంచనః సు–భిన్న–హృదయ–గ్రంథి: వినిర్ధూత–రజః–తమః ధీరః శోభతే

నాది అనునది లేనివాడు, మట్టిపెళ్ళ–రాయి–బంగారములను సమముగా చూచువాడు, మనసునందలి ముడులను (వాసనలను) చక్కగా త్రెంచిననవాడు, రజో–తమో గుణములను ఎగురకొట్టినవాడు – అయిన జ్ఞాని వెలుగొందును.

18.89 *సర్వత్రానవధానస్య న కించిద్వాసనా హృది*
ముక్తాత్మనో వితృప్తస్య తులనా కేన జాయతే
సర్వత్ర అనవధానస్య హృది న కించిత్ వాసనా వితృప్తస్య ముక్తాత్మనః తులనా కేన జాయతే
దేనినీ పట్టించుకొనక, మనసునందు ఏ కొంచెము వాసనయు లేక, కడు తృప్తితో ఉండు ముక్తపురుషునికి పోలిక దేనితో కుదురును?

18.90 *జానన్నపి న జానాతి పశ్యన్నపి న పశ్యతి*
బ్రువన్నపి న చ బ్రూతే కోఽన్యో నిర్వాసనాదృతే
జానన్ అపి న జానాతి పశ్యన్ అపి న పశ్యతి బ్రువన్ అపి న చ బ్రూతే నిర్వాసనాత్ ఋతే కః అన్యః (భవతి)
తెలియుచున్నను తెలియనివాడు, చూచుచున్నను చూడనివాడు, పలుకుచున్నను పలుకనివాడు — వాసనలు పోయినవాడుకాక వేరెవడు ఉండును?

18.91 *భిక్షుర్వా భూపతిర్వాపి యో నిష్కామః స శోభతే*
భావేషు గలితా యస్య శోభనాశోభనా మతిః
భిక్షుః వా భూపతిః వా అపి యః నిష్కామః, యస్య భావేషు శోభన-అశోభనా మతిః గలితా, స శోభతే
బిచ్చమెత్తువాడైనను, రాజైనను — కోరికల విడిచినవాడు, వస్తువులందు మంచి-చెడు భావన జారిపోయినవాడు - వెలుగొందును.

18.92 *క్వ స్వాచ్ఛంద్యం క్వ సంకోచః క్వ వా తత్త్వవినిశ్చయః*
నిర్వ్యాజార్జవభూతస్య చరితార్థస్య యోగినః
నిర్వ్యాజ-ఆర్జవ-భూతస్య చరిత-అర్థస్య యోగినః క్వ స్వాచ్ఛంద్యం క్వ సంకోచః క్వ వా తత్త్వ-వినిశ్చయః
కారణము లేకయే తిన్నగా వర్తించునట్టి, జన్మ-సాఫల్యము పొందినట్టి - యోగికి విచ్చలవిడితనము ఎక్కడ? నిగ్రహించుకొనుట ఎక్కడ? జ్ఞాన-నిశ్చయము ఎక్కడ?

18.93 *ఆత్మవిశ్రాంతితృప్తేన నిరాశేన గతార్తినా*
అంతర్యదనుభూయేత తత్ కథం కస్య కథ్యతే
ఆత్మ-విశ్రాంతి-తృప్తేన నిరాశేన గతార్తినా అంతః యత్ అనుభూయేత తత్ కథం కస్య కథ్యతే
ఆత్మయందు విశ్రాంతిని చెంది తృప్తిని పొందినట్టి, ఆశలు లేనట్టి, దుఃఖము తొలగినట్టి - వానిచే లోన అనుభవింపబడుదానిని (హాయిని) ఎవడు ఎట్లు వర్ణించకలడు?

18.94 *సుప్తోఽపి న సుషుప్తౌ చ స్వప్నేఽపి శయితో న చ*

జాగరేఽపి న జాగర్తి ధీరస్తృప్తః పదే పదే

ధీరః సుప్తః అపి సుషుప్తౌ న చ స్వప్నే అపి శయితః న చ జాగరే అపి జాగర్తి న పదే పదే తృప్తః

జ్ఞాని నిద్రించినను నిద్రించినవాడు కాడు. కల కనుచున్నను పడుకొన్నవాడు కాడు. మెలకువలో ఉన్నను మేల్కొన్నవాడు కాడు. క్షణ-క్షణము తృప్తితో ఉండును.

18.95 *జ్ఞః సచింతోఽపి నిశ్చింతః సేంద్రియోఽపి నిరింద్రియః*
సుబుద్ధిరపి నిర్బుద్ధిః సాహంకారోఽనహంకృతిః

జ్ఞః స-చిన్తః అపి నిశ్చింతః స-ఇంద్రియః అపి నిరింద్రియః సు-బుద్ధిః అపి నిర్బుద్ధిః స-అహంకారః న-అహంకృతిః

జ్ఞాని ఆలోచించినను ఆలోచించనివాడే. ఇంద్రియములతో ఉన్నను ఇంద్రియములు లేనివాడే. మంచి బుద్ధితో ఉన్నను బుద్ధి లేనివాడే. అహంకారముతో ఉన్నను అహంకారము లేనివాడే.

18.96 *న సుఖీ న చ వా దుఃఖీ న విరక్తో న సంగవాన్*
న ముముక్షుర్న వా ముక్తో న కించిన్న చ కించన

సుఖీ న దుఃఖీ న చ వా విరక్తః న సంగవాన్ న ముముక్షుః న వా ముక్తః న (తస్య) కించిత్ న చ కించన న

(జ్ఞాని) సుఖి కాడు, దుఃఖియునూ కాడు. విరక్తుడు కాడు. ఆసక్తుడును కాడు. ముముక్షువు కాడు, ముక్తుడును కాడు. ఏ కొంచెమును కాడు. (అతనికి) ఏ కొంచెమును లేదు.

18.97 *విక్షేపేఽపి న విక్షిప్తః సమాధౌ న సమాధిమాన్*
జాడ్యేఽపి న జడో ధన్యః పాండిత్యేఽపి న పండితః

ధన్యః విక్షేపే అపి విక్షిప్తః న, సమాధౌ సమాధిమాన్ న, జాడ్యే అపి జడః న, పాండిత్యే అపి పండితః న

జ్ఞాని (మనసు) చలించినపుడును చలించినట్లు కాదు. సమాధియందును సమాధిలో ఉన్నవాడు కాడు. మందముగా ఉన్నను మందుడు కాడు. పాండిత్యము ఉన్నను పండితుడు కాడు.

18.98 *ముక్తో యథాస్థితిస్వస్థః కృతకర్తవ్యనిర్వృతః*
సమః సర్వత్ర వైతృష్ణ్యాత్ న స్మరత్యకృతం కృతం

ముక్తః యథా-స్థితి-స్వస్థః కృత-కర్తవ్య-నిర్వృతః సర్వత్ర సమః వైతృష్ణ్యాత్ అకృతం కృతం న స్మరతి

ముక్తుడైనవాడు, తనస్వరూపమునందే హాయిగా ఉండువాడు, చేసిన-చేయవలసిన వానినుండి వెనుతిరిగినవాడు, అంతటా సమబుద్ధి కలవాడు — కోరిక లేనందుచే చేసినవానిని, చేయనివానిని పట్టించుకొనడు.

18.99 *న ప్రీయతే వంద్యమానో నింద్యమానో న కుప్యతి*
నైవోద్విజతి మరణే జీవనే నాభినందతి

వంద్యమానః న ప్రీయతే, నింద్యమానః న కుప్యతి, మరణే న ఏవ ఉద్విజతి, జీవనే న అభినందతి

(జ్ఞాని) నమస్కరింపబడినచో పొంగడు. తిట్టబడినచో కోపగించడు. మరణము వచ్చిన బెదరడు. బ్రతుకునకు సంతసింపడు.

18.100 *న ధావతి జనాకీర్ణం నారణ్యం ఉపశాంతధీః*
యథాతథా యత్రతత్ర సమ ఏవావతిష్ఠతే

ఉపశాంతధీః జన-ఆకీర్ణం న ధావతి, న అరణ్యం (ధావతి), యథా-తథా యత్ర-తత్ర సమ ఏవ అవతిష్ఠతే

ప్రశాంత-మనసు కలవాడు జనముల గుంపును కూర్చి పోడు. అట్లే అడవికిని పోడు. ఎట్లున్న అట్లు, ఎక్కడున్న అక్కడ - ఒకే రీతిగా ఉండును.

అధ్యాయము 19

జనక ఉవాచ

19.1 *తత్త్వవిజ్ఞానసందంశం ఆదాయ హృదయోదరాత్*
నానావిధపరామర్శశల్యోద్ధారః కృతో మయా

తత్త్వ-విజ్ఞాన-సందంశం ఆదాయ హృదయ-ఉదరాత్ నానా-విధ-పరామర్శ-శల్య-ఉద్ధారః మయా కృతః

తత్త్వవిజ్ఞానము అను పట్టుకారును పట్టుకొని, మనసు లోతులందుండెడి పలు-రకముల-సందేహములు - అను ముళ్లను పెకలించితిని.

19.2 *క్వ ధర్మః క్వ చ వా కామః క్వ చార్థః క్వ వివేకితా*
క్వ ద్వైతం క్వ చ వాఽద్వైతం స్వమహిమ్ని స్థితస్య మే

స్వ-మహిమ్ని స్థితస్య మే ధర్మః క్వ చ వా కామః క్వ చ అర్థః క్వ వివేకితా క్వ ద్వైతం క్వ చ వా అద్వైతం క్వ

నాదైన ఘనతయందు నిలిచిఉన్న నాకు - ధర్మము ఎక్కడ? కామము ఎక్కడ? అర్థము ఎక్కడ? వివేకము ఎక్కడ? ద్వైతము ఎక్కడ? అద్వైతము ఎక్కడ?

19.3 *క్వ భూతం క్వ భవిష్యద్వా వర్తమానమపి క్వ వా*
క్వ దేశః క్వ చ వా నిత్యం స్వమహిమ్ని స్థితస్య మే
స్వ-మహిమ్ని స్థితస్య మే భూతం క్వ భవిష్యత్ వా క్వ వర్తమానం అపి క్వ వా దేశః క్వ చ వా నిత్యం క్వ

నాదైన ఘనతయందు నిలిచిఉన్న నాకు – భూతకాలము ఎక్కడ? భవిష్యత్తు ఎక్కడ? వర్తమానము ఎక్కడ? దేశము ఎక్కడ? నిత్యత్వము ఎక్కడ?

19.4 *క్వ చాత్మా క్వ చ వానాత్మా క్వ శుభం క్వాశుభం తథా*
క్వ చింతా క్వ చ వాచింతా స్వమహిమ్ని స్థితస్య మే
స్వ-మహిమ్ని స్థితస్య మే ఆత్మా క్వ చ వా అనాత్మా క్వ చ శుభం క్వ అశుభం క్వ తథా చింతా క్వ చ వా అచింతా క్వ చ

నాదైన ఘనతయందు నిలిచిఉన్న నాకు – ఆత్మ ఎక్కడ? ఆత్మ-కానిది ఎక్కడ? శుభము ఎక్కడ? అశుభము ఎక్కడ? అట్లే దిగులు ఎక్కడ? నెమ్మది ఎక్కడ?

19.5 *క్వ స్వప్నః క్వ సుషుప్తిర్వా క్వ చ జాగరణం తథా*
క్వ తురీయం భయం వాపి స్వమహిమ్ని స్థితస్య మే
స్వ-మహిమ్ని స్థితస్య మే స్వప్నః క్వ సుషుప్తిః వా క్వ జాగరణం చ క్వ తథా తురీయం క్వ భయం వా అపి (క్వ)

నాదైన ఘనతయందు నిలిచిఉన్న నాకు – కల ఎక్కడ? గాఢనిద్ర ఎక్కడ? మెలకువ ఎక్కడ? తురీయము ఎక్కడ? భయము ఎక్కడ?

19.6 *క్వ దూరం క్వ సమీపం వా బాహ్యం క్వాభ్యంతరం క్వ వా*
క్వ స్థూలం క్వ చ వా సూక్ష్మం స్వమహిమ్ని స్థితస్య మే
స్వమహిమ్ని స్థితస్య మే దూరం క్వ సమీపం వా క్వ బాహ్యం క్వ అభ్యంతరం క్వ వా స్థూలం క్వ చ వా సూక్ష్మం క్వ

నాదైన ఘనతయందు నిలిచిఉన్న నాకు – దూరము ఎక్కడ? దగ్గర ఎక్కడ? వెలుపల ఎక్కడ? లోపల ఎక్కడ? స్థూలము ఎక్కడ? సూక్ష్మము ఎక్కడ?

19.7 *క్వ మృత్యుర్జీవితం వా క్వ లోకాః క్వాస్య క్వ లౌకికమ్*
క్వ లయః క్వ సమాధిర్వా స్వమహిమ్ని స్థితస్య మే
స్వమహిమ్ని స్థితస్య మే మృత్యుః క్వ జీవితం వా క్వ లోకాః క్వ అస్య లౌకికమ్ క్వ లయః క్వ సమాధిః వా క్వ

నాదైన ఘనతయందు నిలిచిఉన్న నాకు మరణము ఎక్కడ? జీవితము ఎక్కడ? లోకములు ఎక్కడ? లౌకిక వస్తువులు ఎక్కడ? (మనసు) ఆగుట ఎక్కడ? సమాధి ఎక్కడ?

19.8 *అలం త్రివర్గకథయా యోగస్య కథయాప్యలం*
అలం విజ్ఞానకథయా విశ్రాంతస్య మమాత్మని

ఆత్మని విశ్రాంతస్య మమ త్రివర్గ–కథయా అలం, యోగస్య కథయా అపి అలం, విజ్ఞాన–కథయా అలం

ఆత్మయందు విశ్రమించిఉన్న నాకు త్రివర్గముల (ధర్మ, అర్థ, కామముల) మాట చాలు. యోగపు మాట చాలు. విశేషజ్ఞానముల మాట చాలు.

అధ్యాయము 20

జనక ఉవాచ

20.1 *క్వ భూతాని క్వ దేహో వా క్వేంద్రియాణి క్వ వా మనః*
క్వ శూన్యం క్వ చ నైరాశ్యం మత్స్వరూపే నిరంజనే

నిరంజనే మత్ స్వరూపే భూతాని క్వ దేహః వా క్వ ఇంద్రియాణి క్వ వా మనః క్వ శూన్యం క్వ చ నైరాశ్యం క్వ

దోషములేని నా స్వరూపమునందు – భూతములు ఎక్కడ? దేహము ఎక్కడ? ఇంద్రియములు ఎక్కడ? మనసు ఎక్కడ? శూన్యము ఎక్కడ? విరక్తి ఎక్కడ?

20.2 *క్వ శాస్త్రం క్వాత్మవిజ్ఞానం క్వ వా నిర్విషయం మనః*
క్వ తృప్తిః క్వ వితృష్ణత్వం గతద్వంద్వస్య మే సదా

సదా గత–ద్వంద్వస్య మే శాస్త్రం క్వ ఆత్మ–విజ్ఞానం క్వ వా నిర్విషయం మనః క్వ తృప్తిః క్వ వితృష్ణత్వం క్వ

ఎల్లప్పుడును ద్వంద్వములను దాటిఉన్న నాకు – శాస్త్రము ఎక్కడ? ఆత్మవిజ్ఞానము ఎక్కడ? విషయములు–లేని మనసు ఎక్కడ? తృప్తి ఎక్కడ? కోరిక–లేని స్థితి ఎక్కడ?

20.3 *క్వ విద్యా క్వ చ వావిద్యా క్వాహం క్వేదం మమ క్వ వా*
క్వ బంధః క్వ చ వా మోక్షః స్వరూపస్య క్వ రూపితా

విద్యా క్వ చ వా అవిద్యా క్వ అహం క్వ ఇదం క్వ మమ క్వ వా బంధః క్వ చ వా మోక్షః క్వ స్వరూపస్య రూపితా క్వ

విద్య ఎక్కడ? అవిద్య ఎక్కడ? నేను ఎక్కడ? ఇది ఎక్కడ? నాది ఎక్కడ? బంధము ఎక్కడ? మోక్షము ఎక్కడ? స్వరూపముయొక్క రూపము ఎక్కడ?

20.4 *క్వ ప్రారబ్ధాని కర్మాణి జీవన్ముక్తిరపి క్వ వా*
క్వ తద్విదేహకైవల్యం నిర్విశేషస్య సర్వదా

సర్వదా నిర్విశేషస్య ప్రారబ్ధాని కర్మాణి క్వ జీవన్ముక్తిః అపి క్వ వా తత్ విదేహకైవల్యం క్వ

ఎల్లపుడూ ఏ విశేషములులేని స్వరూపమునకు – ప్రారబ్ధ–కర్మలు ఎక్కడ? జీవన్ముక్తి ఎక్కడ? విదేహముక్తి ఎక్కడ?

20.5 *క్వ కర్తా క్వ చ వా భోక్తా నిష్క్రియం స్ఫురణం క్వ వా*
క్వాపరోక్షం ఫలం వా క్వ నిఃస్వభావస్య మే సదా

సదా నిఃస్వభావస్య మే కర్తా క్వ చ వా భోక్తా క్వ నిష్క్రియం స్ఫురణం క్వ వా అపరోక్షం క్వ ఫలం వా క్వ

ఎల్లపుడును 'ఏ స్వభావమును లేని' నాకు – కర్త ఎక్కడ? భోక్త ఎక్కడ? ఊరకుండుట ఎక్కడ? తలపులు ఎక్కడ? అపరోక్షము (తన అనుభవములో తెలియుట) ఎక్కడ? ఫలితము ఎక్కడ?

20.6 *క్వ లోకః క్వ ముముక్షుర్వా క్వ యోగీ జ్ఞానవాన్ క్వ వా*
క్వ బద్ధః క్వ చ వా ముక్తః స్వస్వరూపేఽహమద్వయే

అహం స్వ–స్వరూపే అద్వయే (యదా స్యాం) లోకః క్వ ముముక్షుః వా క్వ యోగీ క్వ జ్ఞానవాన్ క్వ వా బద్ధః క్వ చ వా ముక్తః క్వ

'రెండవదిలేని–నా–స్వరూపము'నందు నేను ఉండగా – లోకము ఎక్కడ? మోక్షము కోరువాడు ఎక్కడ? యోగి ఎక్కడ? జ్ఞానవంతుడు ఎక్కడ? బద్ధుడు ఎక్కడ? ముక్తుడు ఎక్కడ?

20.7 *క్వ సృష్టిః క్వ చ సంహారః క్వ సాధ్యం క్వ చ సాధనమ్*
క్వ సాధకః క్వ సిద్ధిర్వా స్వస్వరూపేఽహమద్వయే

అహం అద్వయే స్వస్వరూపే (యదా స్యాం) సృష్టిః క్వ చ సంహారః క్వ సాధ్యం క్వ చ సాధనం క్వ సాధకః క్వ సిద్ధిః వా క్వ

'రెండవదిలేని నా స్వరూపము'నందు నేను ఉండగా సృష్టి ఎక్కడ? ప్రళయము ఎక్కడ? సాధించవలసినది ఎక్కడ? సాధనము ఎక్కడ? సాధకుడు ఎక్కడ? సిద్ధి ఎక్కడ?

20.8 *క్వ ప్రమాతా ప్రమాణం వా క్వ ప్రమేయం క్వ చ ప్రమా*
క్వ కించిత్ క్వ న కించిత్ వా సర్వదా విమలస్య మే

సర్వదా విమలస్య మే ప్రమాతా క్వ ప్రమాణం వా క్వ ప్రమేయం క్వ చ ప్రమా క్వ కించిత్ క్వ న కించిత్ వా క్వ

ఎల్లపుడును నిర్మలముగా ఉండు నాకు – తెలిసికొనువాడు ఎక్కడ? తెలియుటకు సాధనము ఎక్కడ? తెలిసికొనబడిన జ్ఞానము ఎక్కడ? కొంచెము ఎక్కడ? కొంచెము కానిది (ఎక్కువ) ఎక్కడ?

20.9 *క్వ విక్షేపః క్వ చైకాగ్ర్యం క్వ నిర్బోధః క్వ మూఢతా*
క్వ హర్షః క్వ విషాదో వా సర్వదా నిష్క్రియస్య మే

సర్వదా నిష్క్రియస్య మే విక్షేపః క్వ చ ఏకాగ్ర్యం క్వ నిర్బోధః క్వ మూఢతా క్వ హర్షః క్వ విషాదః వా క్వ

ఎల్లపుడును–పనులతో–సంబంధములేని నాకు – మనసు చలనములు ఎక్కడ? ఏకాగ్రత ఎక్కడ? పూర్ణ–జ్ఞానము ఎక్కడ? మూఢత్వము ఎక్కడ? సంతోషము ఎక్కడ? దుఃఖము ఎక్కడ?

20.10 *క్వ చైష వ్యవహారో వా క్వ చ సా పరమార్థతా*
క్వ సుఖం క్వ చ వా దుఖం నిర్విమర్శస్య మే సదా

సదా నిర్విమర్శస్య మే ఏషః వ్యవహారః చ క్వ వా సా పరమార్థతా క్వ చ సుఖం క్వ చ వా దుఖం క్వ

ఎల్లపుడూ సందేహ–సమాధానములు లేని నాకు – ఈ వ్యవహారము ఎక్కడ? ఆ పరమార్థము ఎక్కడ? సుఖము ఎక్కడ? దుఃఖము ఎక్కడ?

20.11 *క్వ మాయా క్వ చ సంసారః క్వ ప్రీతిర్విరతిః క్వ వా*
క్వ జీవః క్వ చ తద్బ్రహ్మ సర్వదా విమలస్య మే

సర్వదా విమలస్య మే మాయా క్వ చ సంసారః క్వ ప్రీతిః క్వ విరతిః క్వ వా జీవః క్వ చ తత్ బ్రహ్మ క్వ

ఎల్లపుడును నిర్మలముగా ఉండు నాకు – మాయ ఎక్కడ? సంసారము ఎక్కడ? ఇష్టము ఎక్కడ? అయిష్టము ఎక్కడ? జీవుడు ఎక్కడ? ఆ బ్రహ్మము ఎక్కడ?

20.12 *క్వ ప్రవృత్తిర్నివృత్తిర్వా క్వ ముక్తిః క్వ చ బంధనం*
కూటస్థనిర్విభాగస్య స్వస్థస్య మమ సర్వదా

సర్వదా కూటస్థ–నిర్విభాగస్య స్వస్థస్య మమ ప్రవృత్తిః క్వ నివృత్తిః వా క్వ ముక్తిః క్వ చ బంధనం క్వ

ఎల్లపుడును మార్పులేక, విభాగములులేక, శాంతముగా ఉండు నాకు – (పనులను) పూనుట ఎక్కడ? మానుకొనుట ఎక్కడ? ముక్తి ఎక్కడ? బంధము ఎక్కడ?

20.13 *క్వోపదేశః క్వ వా శాస్త్రం క్వ శిష్యః క్వ చ వా గురుః*
క్వ చాస్తి పురుషార్థో వా నిరుపాధేః శివస్య మే

నిరుపాధేః శివస్య మే ఉపదేశః క్వ వా శాస్త్రం క్వ శిష్యః క్వ చ వా గురుః క్వ చ పురుషార్థ: క్వ అస్తి వా

హద్దులులేని సుఖరూపియైన నాకు – ఉపదేశము ఎక్కడ? శాస్త్రము ఎక్కడ? శిష్యుడు ఎక్కడ? గురువు ఎక్కడ? పురుషార్థము (అయిన మోక్షము) ఎక్కడ ఉన్నది?

20.14 *క్వ చాస్తి క్వ చ వా నాస్తి క్వాస్తి చైకం క్వ చ ద్వయం*
బహునాత్ర కిముక్తేన కించిన్నోత్తిష్ఠతే మమ

అస్తి చ క్వ చ వా న అస్తి క్వ చ ఏకం చ క్వ అస్తి ద్వయమ్ క్వ బహునా అత్ర కిం ఉక్తేన మమ కించిత్ న ఉత్తిష్ఠతే

ఉన్నది ఎక్కడ? లేనిది ఎక్కడ? ఒకటి ఎక్కడ ఉన్నది? రెండు ఎక్కడ? – ఎక్కువగా చెప్పనేల! నాకు ఏ కొంచెమున్ను లేదు.

|| ఓం తత్సత్ ||